


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 315 పేజీలు: 10+4 వెల: 6.50







కర్ణాటకలోని చిక్‌మగళూరులో బుధవారం 'సంకీర్తనయాత్ర'లో పాల్గొన్న భక్తజనసందోహం

# నేరాలపై పూర్తి నియంత్రణ

>> డ్రగ్స్‌కి బానిస కాకుండా సంకల్పం పేరుతో బీ స్మార్ట్ - డోంట్ స్టార్ట్ నినాదంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 321 కాలేజీల్లో 37 వేల మంది విద్యార్థుల్తో, 900 కార్యక్రమాల ద్వారా 75 వేల మందిలో చైతన్యం నింపడం జరిగిందన్నారు.

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ లపై నేరాలు 7.96 శాతం తగ్గాయి.ఇన్ విజిబుల్ పోలీస్ - విజిబుల్ పోలీసింగ్‌డ్రోన్ల సాయంతో ఈవ్ టీజర్ల గుర్తింపు, ఇసుక రీచ్ ల పర్యవేక్షణ, రహదారులపై ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరణ, బహి రంగ సమావేశాల్లో ప్రమాదాలు తలెత్తకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంద న్నారు. రహదారుల భద్రత - ప్రాణం విలువ తెలి సేలా విస్తృతంగా ప్రచారం, దీంతో రహదారులపై ప్రమాదాలు 4.5 శాతం తగ్గాయన్నారు. 11.4 లక్షల మంది ఫింగర్ ప్రింట్లు సేకరించడం ద్వారా నేరాల నియంత్రణ జరుగుతుందన్నారు. రూ.7.2 కోట్ల విలువైన ఆస్తుల రికవరీ. ఏఐ టూల్‌ని విస్తృతంగా వినియోగించడం ద్వారా రాష్ట్రంలో స్మార్ట్ పోలీసింగ్.దేశంలో తొలిసారి పోలీస్ విభాగం కోసం ప్రత్యేకంగా ఎఐ యాప్లీస్ టీవీ నెట్‌వర్క్ మరింత బలోపేతం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అభివృద్ధి. సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో విశృత పోకడల నియంత్రణకు ఆధునిక టూల్స్ వినియోగిస్తామన్నారు.

**తిరుపతి జిల్లాలో భారీ వర్షం...ప్రజలు అప్రమత్తంగా ఉండాలి హోం మంత్రి అనిత**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధికార యంత్రాంగానికి అప్రమత్తం చేశారు. తిరుపతి జిల్లాలోని తిరుమల, సూళ్లూరుపేట ప్రాంతాల్లో భారీ వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఘాట్ రోడ్లలో ప్రయాణించే శ్రీవారి భక్తులు సహా వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని కోరారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తున్న లక్ష్మీపురం కూడలి, గొల్లవాని గుంట లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టా లన్నారు. తిరుపతిలో మాల్వా డిగుండం జలపాతం ఉధృతంగా ప్రవహించడం సహా తిరుపతి జిల్లాలోని కాళంగి, ఇతర ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత నేపథ్యంలో పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండా లని హోం మంత్రి పేర్కొన్నారు.

**KAKINADA MUNICIPAL CORPORATION**
**'e' PROCUREMENT NOTIFICATION**

ROC. NO. 38231/2024/E4 Dated : 12-12-2024

Tenders invited through ap e procurement Platform for 09 works with an estimated contract value of Rs. 2,26,23, 401/- from the eligible contractors in the following manner.

**Seven works for an amount fo Rs. 44,99,655/-**

Last date and time for downloading bid documents : Dt: 19.12.2024 upto 02-00PM
Last date and time for submission of bids : Dt : 19-12-2024 upto 02.30 PM

**Two works for an amount of Rs. 1,79,23,746/-**

Last date and time for downloading bid documents : Dt : 27.12.2024 upto 02.00 PM
Last Date and time for sumbission of bids : Dt : 27.12.2024 upto 02.30 PM

Tender inviting Authority : **Commissioner, Municipal Corporation, kakinada,** Mail : **kkd_mplcorp.yahoo.com.** call **Center Phone : 0884 2357722.**

Further details can be seen at 'e' procurement market place @ www. apeprocurment.gov.in

**Sd/- Smt. Bhawna, IAS**
**Commissioner, Municipal Corporation,Kakinada**

# 50 వేల కోట్లతో రాజధాని

>> తెలిపారు. డమ్ అండ్ డఫ్ విషయంలో వారి విషయంలో ఎవ్వరూ గుర్తించలేరన్నారు. పెన్షన్ రాని విషయం గురించి కాదని.. అర్హత లేనివారికి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి అనుష్ఠాంగా పూర్వ ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత అమరావతి సహా పోలవరంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది ప్రభుత్వం. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం.సమీక్ష నిర్వహిస్తున్నారు. నిధులు సమకూర్చడంపై దృష్టిపెట్టింది. నిర్మాణాలకు సంబంధించిటెండర్లను ముందడుగు పడింది. బ్యాంకు అంగీకరించిన 20 సివిల్ పనులకు ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరు కొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం 1585 కోట్ల రూపాయలు వెచ్చించనుంది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో 15 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

ఆధార్ సంబంధిత సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేలా మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలు కోసం రూ.20 కోట్ల నిధులను సీఎం మంజూరు చేశారు. అలాగే రాష్ట్రంలో 100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒకే పోర్టల్ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. రాష్ట్రంలో జనన -మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇచ్చిన ఫిర్యాదుల అన్నిటినీ ఒక్కచోట నమోదు చేస్తున్నామన్నారు. గడిచిన ఆరు నెలలుగా ప్రజల నుంచి 1,29,963 ఫిర్యాదులు ప్రజల నుంచి వచ్చాయన్నారు. 78,700 ఫిర్యాదులు రెవెన్యూ విభాగం నుంచే వచ్చాయని, 14 వేల 119 ఫిర్యాదులు పోలీసు విభాగానికి చెందినవని, 13,146 మున్సిపల్ శాఖలో ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. అన్ని విభాగాల్లో 70 శాతం మేర ఫిర్యాదులు పరిష్కరించినట్టు చూపుతున్నాయన్నారు.

ఈ సాగుద్వారా 85.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది.అందులో ఇప్పటికే రూ.3,193 కోట్ల విలువైన 13.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2.03 లక్షల రైతుల నుండి సేకరించడం జరిగింది.48 గంటల్లోనే వంద శాతం చెల్లింపులు చేయడం జరిగింది. గతేడాది ఇదే సమయానికి 7.21 లక్షల మెట్రిక్ టన్నులను సేకరిస్తే ఈ ఏడాది 13.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది.మిల్లర్ ఆర్వాలెడ్జ్ కు ముందే రైతులకు ధాన్యం కొనుగోలు సొమ్ము చెల్లించే విధానాన్ని ఏలూరు జిల్లాలో పైలెట్ ప్రాజక్టుగా అమలు చేయడం జరిగింది ఈ విధానం వల్ల కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ఆ సమస్యలను ఏ విధంగా అధిగమించాలనే విషయాన్ని పరిశీలిస్తున్నాం. 9 జిల్లా కలెక్టర్ల ఫీడ్ బ్యాక్ తో ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు పర్చేందుకు చర్యలు తీసుకుంటాం. వాట్స్ ఆప్ ద్వారా రైతుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానం మంచి ఫలితాలను ఇస్తున్నది, పెద్ద ఎత్తున రైతులు ఈ విధా నాన్ని వినియోగించుకుంటున్నారు.పిడిఎస్ డిస్ట్రిబ్యూషన్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ విధానాన్ని పటిష్టంగా అమలు పరుస్తున్నాం జూన్ నుండి ఇప్పటి వరకు 1,259 కేసులను పెట్టి రూ.129 కోట్ల విలువైన 28,000 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేయడంజరిగింది. 403 క్రిమినల్ కేసులను బుక్ చేసి 729 మంది అరెస్టుతో పాటు 102 వాహనాలను సీజ్‌చేయడం జరిగింది. బహిరంగ మార్కెట్‌లో ప్రైస్ మానిట రింగ్ చేసేందుకు రైతు బజార్లద్వారా రాయితీపైబియ్యం, దాల్, ఆయిల్‌ను సరఫరా చేయడం జరుగుతుంది. రేషన్ కార్డ హోల్డర్లకు వీలుగా రేషన్ పంపిణీ చేసేందుకు అవసరమైన రేషన్ డిపోలను కూడా పెద్ద ఎత్తున పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీపం పథకం2 ను మరింత పటిష్టంగా అమలు పర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తెలిపారు. ఈసారి వరుణుడు కరుణించాడని, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్‌లు జరగడం వల్ల జిల్లాలో అసాధారణంగా వర్షాలు కురిశాయన్నారు. బుడమేరు ఎగువ ప్రాంతంలో కూడా అనూహ్యంగా ఇలా జరగడం వల్లే వరదలు సంభవించాయన్నారు. భవిష్యత్‌లో ఈ క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని, వాటిని ఎలా ఎదుర్కోవాలనేదానిపైన పనిచేస్తున్నామన్నారు. జిల్లాల్లో కలెక్టర్లంతా నరేగా పనుల్లో చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లాల్లో అధనంగా నీరు నిల్వ చేయడానికి అవకాశమున్న కొత్త ప్రాంతాలను అన్వేషించాలన్నారు. పులిచింతల డ్యామ్ నిండుగా ఉందని, ఈ డ్యామ్ నుంచి వచ్చే జూన్ ఖరీఫ్ సీజన్ కు నీళ్లు విడుదల చేస్తామన్నారు. వర్షాలు బాగా కురవడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జల మట్టం కూడా పెరిగిందన్నారు. జిల్లాల్లో జల వనరుల సంరక్షణ పద్ధతులకు అధిక ప్రాధాన్యమివ్వాలని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో జలవనరుల విభాగం ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ జలవనరులను సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్ల డ్యామ్ లు, కాలువ నిర్వహణ, గేట్ల మరమ్మత్తులు పూర్తిగా వదిలేశారని, ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే తిరిగి అమర్చేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకురాని దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ఈసారి మనం సమర్థవంతంగా జలవనరులను ఉపయోగించుకున్నామన్నారు. నీరు వృధా కాకుండా దాదాపుగా అన్ని రిజర్వాయర్లను నీళ్లతో నింపుకోగలిగామన్నారు.



మహారాష్ట్ర కొత్త సిఎం ఫడ్నవిస్ బుధవారం ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

# 'జమిలి' బిల్లుకు కేబినెట్ ఓకే

>> లుగా ఉన్నారు. కమిటీలో అందరూ కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తంచేసారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంవల్ల ఎన్నికల పారదర్శకత పెరుగుతుందని, సుపరిపాలన, వనరుల కొరతను తగ్గించుకోవచ్చని నిపుణులు చెపుతున్నారు. 32 రాజకీయ పార్టీలు, ప్రముఖ న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు మాజీ సిజె, హైకోర్టు న్యాయమూర్తులు కూడా ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌ను సమర్థించారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియ సులభం అవుతుందని విధానలోపాలను సవరిస్తుందని అనిశ్చితిపరిస్థితి మరోసారి రాకుండా చూస్తుందని, తరచూ ఎన్నికల వల్ల ప్రభుత్వ పనితీరు కూడా మందగిస్తుందని పలువురుఅభిప్రాయాలు వ్యక్తంచేసారు. అయితే ఏకకాలం ఎన్నికల నిర్వహణకోసం ప్రనతి 15 ఏళ్లకోసారి కేంద్రం పదివేల కోట్లరూపాయలు ఈవీఎంలపై వ్యయం చేయాల్సి ఉంటుంది. భారీ మొత్తం ప్రతి 15 ఏళ్లకోసారి సిద్ధంచేయాల్సి ఉంటుంది. ఈవీఎంల కొనుగోళ్లకు కూడా డిమాండ్ ఏర్పడుతుంది. మొత్తం 21 వేలకుపైగా సూచనలు, సలహాలు వంటివిప్రజలనుంచి అందాయి. వాటిలో 81శాతం సానుకూలంగా ఉన్నాయని కోవింద్ కమిటీజనవరిలోనే ప్రకటించింది.

# చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటివరకు 217మందిమావోయిస్టులు మృతిచెందారని డీఐజీ సుదర్‌రాజ్ తెలిపారు.

**సుక్మా జిల్లాలో 11 మంది మావోయిస్టులు లొంగుబాటు**

ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన,పునరావాస విధానం, మియాద్ మిలనర్ పథకంతో పాటు మావోయిస్టులు ఉద్యమం పట్ల ఆదివాసీలు ఆకర్షితులు కాకుండా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుంది. ఈ క్రమంలో పోలీసులు చేపట్టే కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన 11 మంది మావోయిస్టులు గురువారం సుక్మా జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరు గత కొంతకాలంగా మావోయిస్టుల ఉద్యమంలో పాల్గొన్నారని సుక్మా జిల్లా సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ అమిత్‌ప్రకాష్, తెలిపారు.లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని తెలిపారు.

# తప్పులను సరిదిద్దుతున్నాం

>> ఫారెస్ట్/ప్రభుత్వ/ప్రైవేట్ భూమిని ఎంపిక చేయాల్సి ఉంది. అటవీ భూమి అందుబాటులో లేని చోట అనువైన భూమిని గుర్తించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లను కోరుతున్నాం. నగర్ వాన్ యోజన పరిధిలోకి పశ్చిమ గోదావరి, కృష్ణా, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ మరియు కాకినాడ జిల్లాలను తీసుకురావాలి. సీఏఎంపీఏ కింద 2,600 హెక్టార్లు, ఎంఐఎస్‌హెచ్‌టీఐ కింద 700 హెక్టార్ల మడ తోటలు పురోగతిలో ఉన్నాయి, సీఎస్ఆర్ కింద 300 హెక్టార్ల తోటలకు ఆమోదం లభించింది. 2024 25 సంవత్సరానికి సంబంధించి ఎస్ఎంసీ కింద ఆర్ఎఫ్‌డీస్, సీసీటీస్, చెక్ డ్యామ్స్, ఎంపీటీ/పీటీ, అఫారెస్టేషన్ వంటి మొత్తం 2,940 పనులు చేపట్టగా ఇప్పటికే 2,530 పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

**THE GOVERNMENT OF BODOLAND**
**Results of 12/12/2024**
**M.R.P. ₹.2/-**

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 824728
2nd Prize Rs.7000/- 41121
3rd Prize Rs.3500/-
08352 14806 30946 34849 53378
72728 75268 89530 89617 91885
4th Prize Rs.200/-
1554 1670 1690 3664 4141
6460 7162 7799 9104 9443
5th Prize Rs.100/-
0748 1662 1751 4003 4138
5286 6562 7019 9175 9980
6th Prize Rs.50/-
0063 2003 4217 6493 7656 8618
0155 2064 4238 6571 7757 8627
0219 2084 4373 6599 7841 8701
0290 2091 4463 6608 7873 8705
0480 2461 4482 6653 7931 8861
0733 2869 4506 6706 7935 9016
0765 2906 4730 6723 7997 9024
0814 2912 4836 6815 8098 9025
0894 2951 5483 6937 8114 9243
1266 3128 5550 6981 8162 9284
1449 3149 5785 7017 8166 9373
1492 3389 5923 7042 8187 9557
1530 3537 5965 7082 8196 9881
1734 3686 6068 7270 8223 9898
1779 3905 6258 7341 8449 9905
1799 3920 6408 7368 8548
1873 4160 6438 7430 8606

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 389167
2nd Prize Rs.7000/- 91375
3rd Prize Rs.3500/-
12958 25460 37858 53606 65660
82872 85096 86211 90713 96837
4th Prize Rs.200/-
0061 1189 3558 4806 5261
5865 7752 7958 9402 9936
5th Prize Rs.100/-
0172 1660 2183 3608 4415
5897 5935 6471 9024 9958
6th Prize Rs.50/-
0355 2580 4486 6487 7715 9027
0399 2762 4494 6499 7778 9031
0488 2820 4758 6544 7863 9147
0578 3076 4805 6799 7865 9282
0957 3098 4831 6858 7923 9375
1049 3237 4843 6918 7939 9394
1100 3334 4931 7062 8014 9433
1205 3411 4973 7115 8080 9467
1392 3421 5415 7196 8088 9506
1467 3490 5484 7351 8148 9516
1496 3565 5798 7355 8493 9524
1515 3575 5961 7439 8534 9544
1792 3701 6095 7502 8539 9777
1945 3801 6101 7596 8572 9797
2142 4002 6178 7601 8638 9859
2326 4317 6185 7609 8752
2555 4391 6459 7668 8933

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 457285
2nd Prize Rs.7000/- 74687
3rd Prize Rs.3500/-
04390 12474 17193 18559 22641
23564 52856 68260 82449 99094
4th Prize Rs.200/-
0124 0642 0893 2673 4214
5145 5406 5425 5453 8574
5th Prize Rs.100/-
0131 1265 1533 2185 3577
4776 4791 9150 9682 9905
6th Prize Rs.50/-
0000 1927 3752 5472 7303 9157
0121 2029 3876 5521 7631 9177
0167 2035 4047 5540 7706 9227
0303 2177 4087 5744 7834 9228
0314 2233 4166 5908 7941 9303
0805 2286 4295 6123 8006 9324
0830 2366 4377 6256 8016 9346
0846 2660 4414 6495 8159 9382
0948 2663 4490 6680 8432 9446
0951 2818 4520 6694 8514 9473
0959 2904 4660 6813 8583 9673
1093 2924 4704 6928 8675 9783
1122 3052 4728 6934 8710 9840
1501 3058 4959 6938 8747 9940
1543 3166 5064 7102 8838 9993
1623 3339 5254 7103 9064
1705 3688 5392 7213 9148

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 177433
2nd Prize Rs.7000/- 78630
3rd Prize Rs.3500/-
19668 22584 34253 34626 39870
41391 46683 52352 64948 66846
4th Prize Rs.200/-
0759 1134 3074 3612 4864
6288 6398 6638 7767 9672
5th Prize Rs.100/-
0661 1627 2485 4234 4333
4786 5445 6806 8731 9625
6th Prize Rs.50/-
0214 2388 3884 5458 6961 8817
0330 2423 3892 5474 6970 8847
0571 2434 3950 5501 7029 8890
0578 2450 3992 5605 7079 8913
0657 2452 4004 5639 7162 9133
0692 2856 4090 5645 7363 9136
0941 3021 4142 5867 7367 9160
1120 3159 4161 6005 7368 9241
1291 3255 4472 6009 7406 9265
1346 3305 4478 6246 7514 9268
1468 3467 4520 6451 7781 9355
1748 3693 5013 6465 8011 9431
1804 3704 5060 6545 8107 9546
1946 3717 5181 6622 8349 9636
2303 3747 5217 6848 8495 9826
2316 3772 5267 6921 8551
2368 3811 5342 6928 8642

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 649311
2nd Prize Rs.7000/- 37066
3rd Prize Rs.3500/-
00983 14582 18965 44444 48757
51827 54366 57298 62083 66419
4th Prize Rs.200/-
0840 1540 3605 4714 5751
7901 8576 8615 8922 9079
5th Prize Rs.100/-
0594 1349 1393 1569 2382
2576 2759 4070 4844 5925
6th Prize Rs.50/-
0217 1937 3545 5070 6521 7620
0246 1980 3971 5091 6532 7718
0389 2101 4023 5142 6563 7829
0719 2123 4059 5266 6614 7974
0731 2189 4098 5375 6709 8036
0740 2465 4256 5436 6726 8054
0778 2580 4360 5453 6809 8866
0884 2816 4558 5540 6811 9011
1052 2947 4624 5636 6859 9067
1072 3014 4698 5775 6963 9169
1101 3147 4704 5994 6997 9569
1181 3183 4789 6029 7000 9648
1210 3184 4833 6170 7206 9698
1274 3249 4865 6365 7285 9850
1320 3442 4879 6470 7376 9990
1551 3457 4890 6508 7503
1727 3476 4932 6513 7526

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 856372
2nd Prize Rs.7000/- 37232
3rd Prize Rs.3500/-
22451 45199 45360 53398 57068
71259 74991 77798 77876 81826
4th Prize Rs.200/-
1225 2048 2751 3626 3848
4595 5034 7772 8466 9978
5th Prize Rs.100/-
1890 3490 3711 4829 5026
7217 7356 8587 8849 9987
6th Prize Rs.50/-
0093 1741 3441 5446 7703 9144
0096 1809 3810 5452 7753 9188
0294 1873 4105 5605 7764 9189
0345 2013 4109 5634 7970 9213
0452 2149 4221 6001 8034 9227
0495 2190 4238 6594 8057 9296
0766 2221 4308 6629 8100 9313
0883 2301 4614 6652 8131 9320
1013 2310 4762 6906 8194 9373
1269 2420 4808 6944 8252 9453
1286 2470 4984 7325 8279 9696
1375 2948 5169 7435 8307 9725
1387 2981 5228 7440 8769 9733
1462 3003 5254 7519 8922 9919
1602 3120 5255 7526 8927 9979
1614 3148 5383 7604 9033
1715 3322 5405 7639 9121

**THE GOVERNMENT OF BODOLAND**
**Results of 12/12/2024**
**M.R.P. ₹.2/-**

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 328870
2nd Prize Rs.7000/- 36703
3rd Prize Rs.3500/-
16124 17678 24415 25092 27704
33486 52049 64159 76365 96429
4th Prize Rs.200/-
1963 2788 4179 6696 7433
8372 8983 9931 9983 9987
5th Prize Rs.100/-
0578 0853 1737 2574 2794
3665 5571 6675 8255 9021
6th Prize Rs.50/-
0075 1012 4107 5699 7789 9192
0082 1372 4142 6026 7797 9225
0230 1587 4194 6577 8232 9353
0260 1862 4395 6622 8316 9388
0308 2059 4432 6724 8385 9451
0370 2178 4552 6837 8403 9487
0467 2455 4652 7005 8405 9496
0487 2634 4721 7019 8447 9501
0571 3210 4915 7086 8544 9615
0607 3220 5001 7205 8628 9702
0651 3247 5232 7431 8736 9725
0727 3322 5253 7639 8863 9737
0761 3372 5260 7662 8914 9798
0829 3553 5354 7706 9002 9882
0830 3667 5553 7707 9115 9918
0987 3753 5575 7731 9144
1008 3974 5697 7735 9149

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 274249
2nd Prize Rs.7000/- 02933
3rd Prize Rs.3500/-
09578 17745 19373 23924 26363
27919 53025 64122 73469 90562
4th Prize Rs.200/-
1528 4013 4204 7081 7264
7900 7971 8385 8671 8806
5th Prize Rs.100/-
0239 0817 3265 3934 4492
5539 8873 9396 9822 9881
6th Prize Rs.50/-
0027 1728 3609 5086 6670 8171
0251 1892 3621 5225 6729 8182
0252 2069 3723 5236 6829 8197
0319 2334 3782 5418 6980 8358
0412 2533 3904 5456 7046 8655
0545 2743 4006 5573 7249 9045
0566 2793 4127 5659 7354 9288
0789 2877 4173 5826 7379 9304
0861 2910 4236 5989 7471 9355
0950 3278 4240 6211 7476 9461
0955 3319 4319 6227 7611 9518
1036 3338 4375 6244 7660 9549
1046 3351 4537 6345 7668 9818
1064 3371 4601 6426 7717 9875
1308 3385 4623 6517 8071 9969
1315 3482 4768 6531 8116
1469 3503 4848 6582 8140

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 923426
2nd Prize Rs.7000/- 66620
3rd Prize Rs.3500/-
02855 04981 12736 14514 24575
31211 55950 59928 78438 90634
4th Prize Rs.200/-
0130 0694 1488 3321 3864
4764 4983 7622 7987 8902
5th Prize Rs.100/-
0044 0067 0286 1374 1398
2146 3992 4093 4225 7740
6th Prize Rs.50/-
0129 1831 3714 5590 6754 8537
0133 2169 3719 5591 6778 8592
0237 2283 3776 5657 6927 8667
0277 2294 3808 5698 7159 8673
0480 2385 4054 5922 7160 8682
0524 2421 4308 5936 7401 8729
0536 2466 4358 6184 7407 8771
0881 2490 4445 6415 7515 9053
0889 2505 4634 6417 7849 9396
1032 2560 4641 6424 7870 9451
1154 2582 4750 6441 7893 9501
1194 3013 4868 6505 8106 9518
1201 3219 4925 6526 8150 9597
1274 3232 5015 6534 8228 9682
1378 3502 5067 6664 8235 9945
1491 3593 5160 6719 8266
1821 3639 5463 6736 8431

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 437675
2nd Prize Rs.7000/- 58113
3rd Prize Rs.3500/-
04901 29104 31397 32655 55339
64819 67515 68226 84646 97709
4th Prize Rs.200/-
0777 1204 1778 3496 4825
5487 5857 8047 8275 8708
5th Prize Rs.100/-
0182 0232 0409 0694 1307
1731 1745 5088 5801 8954
6th Prize Rs.50/-
0015 1573 3098 4749 6801 8651
0031 1802 3157 4992 6850 8758
0077 1855 3250 5037 6901 8800
0084 1893 3519 5113 7021 8872
0249 2071 3575 5176 7204 8962
0280 2144 3735 5242 7331 8967
0391 2352 3916 5322 7398 9006
0492 2381 4023 5417 7405 9145
0559 2434 4057 5483 7522 9177
0614 2512 4112 5745 7530 9206
0739 2556 4200 5812 7565 9237
0800 2617 4221 6074 7943 9269
0839 2629 4283 6136 8089 9689
0862 2666 4384 6316 8262 9795
0893 2688 4608 6404 8341 9920
1202 2727 4631 6522 8519
1256 2917 4639 6726 8588

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 139860
2nd Prize Rs.7000/- 74303
3rd Prize Rs.3500/-
17831 28448 28767 41889 63222
63678 74594 85196 85519 96345
4th Prize Rs.200/-
2250 4192 4340 4608 5151
5940 6107 6283 8716 9420
5th Prize Rs.100/-
0441 2440 2777 3790 4671
6293 6492 7934 8838 9276
6th Prize Rs.50/-
0105 1987 3203 5139 6951 8815
0278 2089 3272 5141 6966 8848
0654 2099 3320 5181 7108 8874
0722 2113 3443 5371 7194 8936
0821 2134 3727 5409 7232 9063
0910 2143 3879 5450 7462 9075
0931 2404 3890 5492 7475 9143
0973 2406 3950 5518 7886 9412
1055 2554 4057 5597 7926 9610
1247 2555 4142 5630 7944 9798
1356 2617 4202 5821 7967 9826
1484 2673 4309 5869 8133 9887
1579 2721 4330 5870 8243 9896
1639 2728 4363 6225 8351 9927
1734 2822 4410 6333 8375 9934
1777 2845 4596 6538 8695
1967 3060 4856 6642 8756

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 527110
2nd Prize Rs.7000/- 95977
3rd Prize Rs.3500/-
16755 27387 38470 49807 51441
62237 62999 73546 84457 95164
4th Prize Rs.200/-
1728 2187 3000 3354 5466
5588 7476 8530 9225 9728
5th Prize Rs.100/-
0098 1407 5075 5939 6729
7665 8491 8545 9244 9940
6th Prize Rs.50/-
0226 1950 4107 5400 6554 8368
0573 2156 4131 5464 6737 8736
0607 2163 4197 5515 6748 8749
0713 2309 4207 5604 6832 8821
0737 2659 4230 5653 6952 8915
0816 3010 4237 5729 7199 8941
0891 3155 4327 5841 7317 9008
1131 3175 4336 5919 7322 9192
1151 3211 4419 5928 7397 9242
1226 3225 4520 5931 7433 9310
1255 3525 4552 6127 7544 9328
1377 3541 4569 6213 7586 9654
1421 3619 4746 6230 7594 9717
1475 3629 4806 6260 7597 9809
1529 3656 4826 6290 7611 9915
1601 3692 5260 6303 7646
1628 3921 5340 6532 8045

# మసీదుల సర్వేకు 'సుప్రీం' బ్రేక్

>> లని కోరాయి. 1947 ఆగస్టుకు ముందు ఉన్న ఆకృతుల్లో మార్పులు, లేదా ప్రార్థనాస్థలం స్థానంలో మరొక ప్రార్థనా స్థలం ఏర్పాటు వంటివాటిని నిషేధించేందుకు ఈచట్టం అమలవుతున్నది. హిందూ దేవాలయాలను కూల్చివేసి మసీదులు నిర్మించారన్న వాదనలతో కోర్టుల్లో పిటిషన్ల వేసి కోర్టు ఆదేశాలతో మసీదులు సర్వేలుచేస్తుండటంతో ఇపుడు ప్రతిచోటా కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా సుప్రీంకోర్టు దిగువ కోర్టులకు స్పష్టమైన మార్గదర్శకాలుజారీచేస్తూ ఇటువంటి పిటిషన్లపై ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని, కొత్తకేసులు విచారించవద్దనికూడా ఆదేశాలిచ్చింది. గ్యాన్‌వాపి మసీదు, సంభాల్‌మసీదు లపై దాఖలయిన కేసులుకూడా ఎలాంటిఉత్తర్వులు జారీచేయడానికి వీలులేదు. తదుపరి ఉత్తర్వులు వెలువ డేంతవరకూ కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయవద్దని సుప్రీం కోర్టు దిగువ కోర్టులకు ఆదేశాలిచ్చింది. కేంద్ర ప్రభుత్వం తన స్పందనను తెలియజేసేంతవరకూ ఈ పిటిషన్లపై నిర్ణయం ప్రకటించబోమని సుప్రీం బెంచ్ స్పష్టంచేసింది. ప్రస్తుతం పెండింగ్‌లోఉన్న కేసుల్లోకూడా కోర్టులు ఎలాంటి ఉత్తర్వులు జారీచేయకూడదని తదుపరి విచారణ తేదీవరకూ తాము జారీచేసిన ఉత్తర్వులు అమలులో ఉంటాయని వెల్లడించింది.

# ఒకే గ్రామీణ బ్యాంకు

>> గ్రామీణ వికాస్ బ్యాంకులు ఉన్నాయి. మొదటి మూడు బ్యాంకులు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే ఉండగా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇటు ఆంధ్రప్రదేశ్‌తో పాటు అటు తెలంగాణ రాష్ట్ర ంలో కూడా ఉంది. కేంద్రం తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మొత్తం 771 బ్రాంచిలతో నడుస్తుండగా రెండు రాష్ట్రాలకు రెండు భాగాలుగా విడిపోనున్నది. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 273 బ్రాంచిలు ఉండిపోగా, మిగిలిన 498 బ్రాంచిలు తెలంగాణలో విలీనం కానున్నాయి. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గ్రామీణ బ్యాంకుల్లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కడప ప్రధాన కేంద్రంగా 551 బ్రాంచిలతో నడుస్తున్నది. ఈ బ్యాంకుకు కెనరా బ్యాంకు స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది. అలాగే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు విభజన అనంతరం 273 బ్రాంచిలతో ఉండనుంది. ఈ బ్యాంకు ఇంతవరకు తెలంగాణలోని వరంగల్ ప్రధాన కేంద్రంగా నడుస్తున్నది. దీనికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది.అలాగే చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకు 273 బ్రాంచిలతో గుంటూరు ప్రధాన కేంద్రంగా నడుస్తున్నది. ఈ బ్యాంకుకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది. తర్వాతి స్థానంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు 245 బ్రాంచిలతో చిత్తూరు ప్రధాన కేంద్రంగా నడుస్తున్నది. దీనికి ఇండియన్ బ్యాంకు స్పాన్సర్ బ్యాంకుగా వ్యవహరిస్తున్నది.ఇంత వరకు బాగానే ఉన్నా అసలు సమస్య నూతనంగా రాష్ట్రంలో ఏర్పాటయ్యే ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంటుందన్న అంశంపై బ్యాంకుల అధికారుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఆయా రాష్ట్రాల్లో ప్రస్తుతం అధిక బ్రాంచిలు కలిగి, అధికంగా బ్యాంకు లావాదేవీలు జరుగుతున్న గ్రామీణ బ్యాంకు ప్రధాన కేంద్రాన్ని గాని, రాష్ట్ర రాజధానిని గాని ప్రధాన కేంద్రంగా చేసుకోవచ్చని ప్రకటించింది. ఈ ఉత్తర్వులను బట్టి రాష్ట్రంలో అధిక బ్రాంచిలు ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు ప్రస్తుతం ప్రధాన కేంద్రంగా ఉన్న 'కడప' నే నూతన ఏకైక గ్రామీణ బ్యాంకుకు ప్రధాన కేంద్రంగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. కడపనే కేంద్రంగా కొనసాగిస్తే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల గ్రామీణ బ్యాంకు ఉద్యోగులకు, బ్యాంకు అధికారులకు ఉద్యోగ రీత్యా ఇక్కట్లు తప్పవని పలువురు బ్యాంకు అధికారులు పెదవి విరుస్తున్నారు.నూతనంగా ఏర్పడబోయే 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ బ్యాంకు'కు ప్రధాన కేంద్రంగా రాష్ట్ర రాజధాని అమరావతిని ఖరారు చేస్తే రాష్ట్రంలో కోస్తా, రాయలసీమ, తెలంగాణ ,ఉత్తరాంధ్ర జిల్లాల వారికి అందరికీ సమాన దూరంలో ఉంటుందని ప్రధాన కార్యాలయానికి విధుల్లో బాగంగా రాకపోకలు సాగించేందుకు గాని, శిక్షణా కార్యక్రమాలకు హాజరు కావడానికిగాని అనువుగా ఉంటుందని పలువురు బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. అలాగే ప్రధాన కేంద్రంతో పాటు నూతన బ్యాంకుకు స్పాన్సర్ బ్యాంకుగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాను ఖరారు చేయాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో ప్రస్తుతం అధిక బ్రాంచిలతో నడుస్తున్న ఆ ంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుకు స్పాన్సర్ బ్యాంకుగా ఉన్న కెనరా బ్యాంకునే నూతన ఏకైక గ్రామీణ బ్యాంకుకు స్పాన్సర్ బ్యాంకుగా అవకాశం ఇవ్వాల్సి ఉంది. అయితే బ్రాంచిల సంఖ్యలో గాని వ్యాపార లావాదేవీల్లో గాని, మిగిలిన వ్యవహారాల్లో గాని అన్ని రకాలుగా ముందంజలో ఉన్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు స్పాన్సర్ బ్యాంకుగా అవకాశం ఇవ్వాలని పలు సంఘాల ప్రతినిధులు ఇప్పటికే తమ డిమాండ్‌ను బహిర్గతం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఎపి గ్రామీణ వికాస్ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేన్ ప్రధాన కార్యదర్శి గంటా అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నూతన గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలో ఏర్పాటుచేస్తే అన్ని ప్రాంతాల వారికి ఇబ్బందులు ఉంటాయని, ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు ముందే ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి అన్ని ప్రాంతాల వారికి ఆమోదయోగ్యమైన రాష్ట్ర రాజధాని 'అమరావతి'ని ఖరారు చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలోని అధికబ్రాంచిలుకలిగి, రాష్ట్రమంతటికీ లీడ్‌బ్యాంకుగాఉన్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాను నూతనంగాఏర్పడనున్న గ్రామీణబ్యాంకుకు స్పాన్సర్‌బ్యాంకుగా నిర్ణయించాలని అప్పల నాయుడు డిమాండ్‌చేశారు.ఈ మేరకు తమ డిమాండ్లను రాష్ట్రప్రభుత్వానికి లేఖలద్వారా తెలిపామని ఆయన వివరిం చారు. మిగిలిన గ్రామీణ బ్యాంకుల సంఘాల ప్రతినిధులు కూడా

# డెల్టాలో గట్టి దెబ్బ

>> ఆరు నెలల్లో జిల్లాలో వైసిపీని వీడే ప్రముఖులలో గ్రంధి కూడా ఉన్నారు. గత రెండు మూడు నెలలగా ఈ ప్రచారం మరింత జోరందుకుంది. ఈ నేపద్యంలోఆయన వ్యాపారాలపై ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ ముమ్మరమైన తనిఖీ కూడా చేపట్టింది. గ్రంధి రాజీనామాకు ప్రధాన కారణం పార్టీలో ఆయనకు సముచిత స్థానం కల్పించకపోవడం జిల్లాలో వైసిపీ నాయకుల్లో కొంతమంది గోతులుతవ్వడం ఆయన మనస్థాపానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.

# రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయని చెప్పడానికి సిగ్గుపడుతున్నా! కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశంలో రోజురోజుకూ ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రమాదాల నివారణపై లోక్‌సభలో సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. విదేశాల్లో జరిగే సమావేశాలకు వెళ్లిన సమయంలో రోడ్డుప్రమాదాలపై చర్చ జరుగుతున్నపుడు తన ముఖాన్ని దాచుకునేందుకు ప్రయత్నిస్తానని మంత్రి వెల్లడించారు. తొలిసారి కేంద్ర రోడ్డు రవాణా హైవేశాఖ మంత్రిగాప్రమాణ స్వీకారం చేసినసమయంలోప్రమాదాలను 50శాతం వరకూ తగ్గించేందుకు టార్గెట్‌పెట్టుకున్నానని కానీ ప్రమాదాలను తగ్గించడం కాదుక దా వాటి సంఖ్య పెరుగుతోందని చెప్పడానికి సిగ్గుపడటం లేదని మంత్రి అన్నారు. అంతర్జాతీయ సమావేశాల్లో ఈ రోడ్డుప్రమాదాలపై చర్చల సమయంలో తన ముఖం దాచుకోవాల్సి వస్తోందన్నారు. ప్రశ్నోత్తరాలసమయంలో ఒక సప్లిమెంటరీప్రశ్నకు బదులిస్తూ భారత్‌లో మనుషుల ప్రవర్తన మారాల్సిన అవసరం ఉందని అన్నారు.

సమాజం చాలా మారాలని రోడ్డురూల్‌ను అందరూ గౌరవించాలన్నారు. కొన్నేళ్లక్రితం ఫ్యామిలీతోప్రయాణిస్తున్న సమ యంలో తన వాహనానికి ప్రమాదం జరిగిందని అప్పుడు చాలారోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నట్లు గుర్తుచేసారు. ప్రమాదాలపై తనకు వ్యక్తిగత అనుభవం కూడా ఉందన్నారు. రోడ్డు పక్కన ట్రక్కుల పార్కింగ్‌వల్లకూడా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చాలావరకూ ట్రక్కులు లేన్ డిసిప్లేన్ పాటించడంలేదన్నారు. బస్సు బాడీని తయారుచేసేక్రమంలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలన్నారు. బస్సు విండో దగ్గర సుత్తి ఉండాలని, ఎందుకంటే ప్రమాదంజరిగిన సమయంలో తప్పించుకోవచ్చని అన్నారు. దేశంలోప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలవల్ల సుమారు 1.78 లక్షలమంది మరణిస్తున్నట్లు చెప్పారు.

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 315 పేజీలు: 10+4 వెల: 6.50


# 50వేల కోట్లతో రాజధాని

## కేంద్రం, ఇతర ఆర్థిక సంస్థల నుంచి రూ.31 వేల కోట్ల నిధుల సమీకరణ

## పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి తప్పక పూర్తి చేస్తాం

## జనన, మరణ ధ్రువపత్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం: సిఎం చంద్రబాబు

## 40 శాఖల అధిపతులతో రెండో రోజు కలెక్టర్ల సమావేశం



**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి గాని,ఇతర ఆర్ధికసంస్థల ద్వారా రూ.31వేలకోట్లు నిధుల సమీకరణ అవసరమైన చర్యలు తీసుకున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. నగర పునర్ నిర్మాణానికి రూ.50వేల కోట్లు అవుతుందన్నారు. అందుబాటులోకి వస్తున్న నిధులతో అమరావతి నిర్మాణం పనులను ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.పోలవరం ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో 2027నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేసారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం రూ.12.157కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సదస్సు కొనసాగింది. ఇందులో భాగంగా భవిష్యత్ లక్ష్యాలను కలెక్టర్లకు పలు విభాగాల వారికిగా సిఎం దిశా నిర్దేశం చేస్తున్నారు. కలెక్టర్ల సదస్సులో హోం, పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్ పోర్ట్, రోడ్లు భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సిఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగాక దాన్ని పునరుద్ధరించేందుకు చాలా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఇప్పుడు.26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో రెండో రోజుసమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ముఖ్యంగా ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకువచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సిఎం చంద్రబాబు మరో పర్యాయం దిశానిర్ధేశం చేశారు.

కొందరు అధికారుల తీరుపై సిఎం చంద్రబాబు సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌస్‌సైట్, హౌస్, పవర్, గ్యాస్, ట్యాప్ వాటర్ ఇవి కనీస అవసరాలు నగరాల్లో, గ్రామాల్లో వీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆర్ఫన్‌లకు, సెమి ఆర్ఫన్‌లకు పెన్షన్ పెంచాలని కలెక్టర్‌లను ఆదేశించారు. తల్లిదండ్రులు చనిపోయిన ఫ్యామిలీలకు పెన్షన్ ఇవ్వాలని సూచించారు. అలాగే రానున్న నాలుగున్నరేళ్లు ఏ విధమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చంద్రబాబు చర్చించారు. సమావేశంలో పీఆర్ అండ్ ఆర్డీ, నరేగా, ఆర్‌డబ్ల్యూఎస్, సెర్ప్‌పై ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పెన్షన్‌లు అర్హత లేనివారికి వస్తున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిర్వహించిన సర్వేలో 10,958 మందిలో 563 మంది నాన్ ఎలిజిబిల్ అని తేలిందని చెప్పారు. రూ.15000 అడుగుతున్నారని.. వారికి వచ్చే రూ.6000తో సంతృప్తి చెందడం లేదన్నారు. డిజేబుల్డ్ అంటే పనిచేయలేని స్థితిలో ఉండి అటెండెంట్ ఉంటారు అంటేనే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ కాని వారు ఫెన్షన్ తీసుకుంటున్నారని >>2

## ఒంటరి చిన్నారులకూ పింఛన్లు

### - సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఒంటరి చిన్నారులకూ పింఛన్లు ఇవ్వాలని అధికారులను చంద్ర బాబు ఆదేశించారు. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జారీచేసిన నకిలీ ఫింఛన్లు తొలగించి, అక్రమార్కులపై కేసులు పెట్టాలని స్పష్టం చేశారు. కలెక్టర్ల పనితీరును వారు కల్పించిన ఉద్యోగ, ఉపాధి అవకాశాల ఆధారంగానే పరిగణనలోకి తీసుకుంటామన్న సిఎం. ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికలహామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కలెక్టర్లు,అధికారులు పనిచేయాలని దిశా నిర్ధేశం చేశారు. కలెక్టర్లతో సచివాలయంలో రెండు రోజు సమావేశమైన సిఎం వీలైనంత ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటుచేసే దిశగా ప్రచారం కల్పించాలనిసూచించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమలకు భూములుఇచ్చిన రైతులకు ప్రతిఫలం దక్కాలన్నారు. మహిళలుచిన్నా రులకు రక్షణ, యువత డ్రగ్స్ గంజాయికి బానిస వ్వకుండా నిఘా, సైబర్ సేఫ్టీ, మిస్సింగ్‌కేసులు, రహదారి భద్రత, ఆస్తుల పరిరక్షణ వంటిఅంశాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు



## మసీదుల సర్వేకు 'సుప్రీం' బ్రేక్

### దిగువ కోర్టులు కొత్త కేసులు తీసుకోరాదు..

### చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని బెంచ్ ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** దేశంలోని వివిధ మసీదులు, ఇతర ప్రార్థనా మందిరాల్లో జరుగుతున్న సర్వేలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది. సుప్రీంలో దాఖలయిన వివిధ ప్రార్థనా మందిరాల్లో ఆరాధనకు సంబంధించిన చట్టాన్ని సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను గురువారం నుంచి విచారణప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం జరుగుతున్న సర్వేలను నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. మొత్తం ఆరు పిటిషన్లు కోర్టుముందుకు వచ్చాయి. బిజెపికి చెందిన సుబ్రహ్మణియన్‌స్వామి పిటిషన్ కూడా వీటిలో ఉంది. నాలుగేళ్లక్రితమే ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రభుత్వం స్పందించాలనికోరితే ఇప్పటివరకూ ఈ పిటిషన్లపై ప్రభుత్వం స్పందించలేదని సుప్రీం అభిప్రాయపడింది. ఇక మరోవైపు ఈ పిటిషన్లు ప్రార్థనామందిరాల చట్టాన్ని వెంటనే అమలుచేయా >>2



## 'జమిలి' బిల్లుకు కేబినెట్ ఓకే

### ఈ సమావేశాల్లోనే పార్లమెంటులోకి..

### రామ్‌నాథ్ కోవింద్ నివేదికను గత సెప్టెంబరులోనే ఆమోదించిన కేబినెట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వన్‌నేషన్ వన్ ఎలక్షన్ ముసాయిదా బిల్లుకు కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈ బిల్లు దోహదం చేస్తుంది. ఆ తర్వాత మలిదశలో మున్సిపల్ ఎన్నికలుంటాయి. ఈబిల్లులు అమలుకోసం రాజ్యాంగంలోని కనీసం ఐదు అధికరణాలకు సవరణలు తీసుకురావాల్సి వచ్చింది. వీటన్నింటినీ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెడుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలోనే ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును ఆమోదించారు. జాతీయ స్థాయిలో జనాభాగణనల అనంతరం రాష్ట్రాలవారీగా లోక్‌సభ సీట్లు ఖరారు అవుతాయి. రాష్ట్రాల విభజన కూడా ప్రాదేశిక నియోజకవర్గాలుగా మారతాయి. ఇక రెండో సవరణ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల కాపరిమితిని నిర్ణయిస్తారు. మూడు చట్టాల్లోను సవరణలు కూడా తెస్తారు. పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్ముకాశ్మీర్‌లతో పాటుగానే అసెంబ్లీలకు సైతం ఏకకాలంలో ఎన్నికలు జరిగేటట్లు క్రోడీకరిస్తారు. అయితే వీటిని 50శాతానికి పైగా రాష్ట్రాలు ఆమోదించాల్సి ఉన్నందున ఈ బిల్లు ఆమోదం పొందడం కష్టమేనని నిపుణులు చెపుతున్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించికూడా 50శాతం రాష్ట్రాల ఆమోదం లభించాల్సి ఉంటుంది. అసెంబ్లీలు,మున్సిపల్, పంచాయతీలు రాష్ట్రాలకు సంబంధించిన అంశం కావడంతో విధిగా రాష్ట్రాలు ఆమోదించాల్సి ఉంది. ఈ వ్యవస్థ అమలుకు వస్తే జిడిపికి 1 నుంచి 1.5శాతం వృద్ధి కనిపిస్తుందని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. గత సెప్టెంబరులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిన కమిటీ నివేదికను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్యానెల్‌లో హోంమంత్రి అమిత్‌షా, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌లు సభ్య >>2

## గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతున్నాం

### గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సింది అధికార యంత్రాంగమే: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ డిసెంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే బాధ్యత అధికార యంత్రాంగానిదేనని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. గత ప్రభుత్వం ఎక్కడా నిబంధనలు పాటించలేదు. వీటిని సరిదిద్దేందుకు ప్రయత్ని స్తున్నాం. ప్రజాస్వామ్య పరిరక్షకులుగా వ్యవహరిస్తున్నాం. ప్రజలు మానుంచి చాలా ఆశిస్తున్నారు. మేం ప్రజల కష్టాల గురించి మాట్లాడగలం, పాలసీలు రూపొందించగలమే గానీ క్షేత్రస్థాయిలో దాన్ని ప్రజలకు చేరువ చేయాల్సింది కలెక్టర్లే అని అన్నారు. సినిమా టికెట్ల విక్రయం దగ్గర నుంచి ఇసుక దోపిడీవరకు అన్నింటిలోనూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. ఇంతమంది సీనియర్ అధికారులు, బ్యూరోక్రాట్లు ఉన్నా ఒక్కరైనా అలాంటివారికి ఎందుకు అడ్డు చెప్పలేదని చాలా ఆశ్చర్యం కలిగింది. గత ఐదేళ్లు అధికారులు కేవలం వినడానికే పరిమితమయ్యారు. వారు రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలకు నో చెప్పకపోవడం వల్లే రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం పడింది. వ్యవస్థలను బలోపేతం చేయాల్సింది పోయి బ్యూరోక్రాట్లు కూడా నిస్సహాయంగా ఉంటే సగటు మనిషి ఎక్కడికి వెళ్లాలి? పరిపాలన అంటే ఆంధ్రప్రదేశ్‌లాగా ఉండాలనే స్థాయి నుంచి పరిపాలన ఎలా ఉండకూడదో మీ రాష్ట్రం చేసి చూపించిందని కేంద్ర అధికారులు మాట్లాడే స్థాయికి వచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ మచ్చను చెరిపేసుకోవాలి.

ప్రజలకు మేలు చేసేందుకే ఉన్నాం. రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాం. దానికి కలెక్టర్ల అవసరం అని దిశానిర్దేశంచేశారు. రాష్ట్రానికి గూగుల్‌సంస్థను తీసుకురావడం గొప్పవిజయం. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావించాలి. దానికి అనుగుణంగా మనం ముందుకెళితే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి చెందుతుంది. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి కాకినాడ పోర్టులో 3 చెక్‌పోస్టులు పట్టిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే ఎవరిని నిందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. దీనికి అడ్డుకట్ట వేయడం కలెక్టర్ ఎస్పీల బాధ్యత కాదా అని నిలదీశారు. ఆ అధికారులు దీన్ని ఎలా విస్మరిస్తారన్నారు. విజిలెన్స్ శాఖ తన పని తాను సక్రమంగా నిర్వర్తిస్తే మంత్రి అక్కడి వెళ్లి అడ్డుకోవాల్సిన పరిస్థితి ఎందుకొస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నగర్ వాన్/నగర్ వాటిక కింద ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలనేది గౌరవ ముఖ్యమంత్రి కోరిక. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, మునిసిపల్ కమిషనర్లు అనుకూలమైన >>2



లొంగిపోయిన మావోయిస్టులు

## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ఇద్దరు మహిళలు సహా 10 మంది మావోయిస్టుల మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్, దంతెవాడజిల్లాలో సరిహద్దులో గల సౌత్‌అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు పదిమంది మావోయిస్టులు మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయారన్న పక్కా సమాచారంతో నారాయణపూర్, దంతెవాడ, సుక్మా, బీజాపూర్ జిల్లాల డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా.. అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు.మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు,ఇతర వస్తువులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మరింత మంది మావోయిస్టులు చనిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ఏడాది బస్తార్ డివిజన్‌లో జరిగిన వివిధ >>2



## నేరాలపై పూర్తి నియంత్రణ

### చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నాం

### డ్రగ్స్ మాఫియా నిరోధానికి కేబినెట్ సబ్ కమిటీ

### రహదారుల భద్రతకు ప్రాధాన్యం: హోంమంత్రి అనిత

**విజయవాడ, డిసెంబరు 12 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.కలెక్టర్లు సమావేశంలో సిఎం చంద్రబాబు పర్యవేక్షణలో రాష్ట్రంలో లాండ్ ఆర్డర్‌పై డిజిపి ద్వారకా తిరుమలరావును తీసుకున్నారు,శాంతి భద్రతలపై డిజిపి ద్వారకాతిరుమలరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో రాష్ట్రంలో క్రైమ్ హాట్ స్పాట్స్, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో ఇప్పటివరకు 15,587 కెమేరాలు ఏర్పాటు చేశామన్నారు. వీటి ఆధారంగా 1,330 కేసుల గుర్తించామన్నారు. రాష్ట్రంలో ఆరు నెలల్లో 7.78 శాతం హత్యలు, 8.47 శాతం దాడులు తగ్గాయన్నారు. ఏలూరు జిల్లా పోలీసులు 25 మంది నిందితులు దొంగిలించిన 251 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రాలు, మతపరమైన ప్రదేశాల్లో నేరాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలో 38 ఆలాయాలను కొల్లగొట్టిన దొంగల నుంచి రూ. 1.72 కోట్లు రికవరీ చేశామన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నవారిపై ఇప్పటివరకు 572 కేసులు నమోదు చేశామన్నారు. రాష్ట్రంలో మహిళలపై ఆరునెలలుగా 10.76 శాతం తగ్గిన నేరాలు4,988 మంది మిస్సింగ్ కేసులును ఛేధించామన్నారు. 1,350 మంది యువతులను కాపాడటం జరిగిందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మాఫియాకు చెక్ పెట్టేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు 14, 787 కిలోల గంజాయి సీజ్ చేశామన్నారు. 627 మంది రాష్ట్ర, అంతరాష్ట్రగంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశామన్నారు. రాష్ట్రంలో యువత >>2

## సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై కొరడా

### మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై సిఎం చంద్రబాబు క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌యాదవ్, హోంమంత్రి అనితతో క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తూ సిఎం ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెరిగిపోయాయని, ఇంట్లో ఉన్న ఆడవారిని సైతం వదలకుండా పోస్టులు పెడుతున్నారని జిల్లా కలెక్టర్ల సమావేశంలో సిఎం దృష్టికి మంత్రి నాదెండ్ల తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, మనం తీసుకునే చర్యలు దేశానికే ఆదర్శం కావాలని చంద్రబాబుని కోరారు. ఈ మేరకు సిఎం చంద్రబాబు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయ నాయకుల ముసుగులో బెదిరింపులకు దిగుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న పరిస్థితి ఎపిలో ఉంది. సామాజిక మాధ్యమాల నియంత్రణకు క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నా. సైబర్ సెక్యూరిటీ విభాగం చాలా పటిష్టంగా ఉండాలి. సైబర్ మోసాలు, టెక్నాలజీపై అవగాహన ఉన్న వారికి దీన్ని అప్పగించాలి. సైబర్ క్రిమినల్స్‌కు అడ్డుకట్ట వేయాలంటే పోలీసులూ కొత్త పరిజ్ఞానం ఉపయోగించాలి. కొత్త తరహా నేరాలను ప్రత్యేకంగానే డీల్ చేయాల్సిన అవసరం ఉంది. పోలీసుల్లోనే సాంకేతిక నిపుణులు ఉండాలి లేదంటే బయట నుంచి తీసుకువచ్చి కేసులు పరిష్కరించాలి. ప్రస్తుతం ఉన్నవాటి కంటే అధునాతన సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. సిసి కెమెరాల ద్వారా వచ్చే డేటాను రియల్ టైమ్‌లో వినియోగించుకోవాలి. ముఖ్యమైన ప్రాంతాల్లో ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలను పెట్టి నేరస్థుల్ని గుర్తించాలని ఆదేశించారు.



## వైఎస్సార్సీకి డెల్టాలో గట్టి దెబ్బ

### - గ్రంధి శ్రీనివాస్ రాజీనామా

**భీమవరం, డిసెంబరు 2,ప్రభాతవార్త.** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో వైసిపీకి గట్టిదెబ్బ తగిలింది. భీమవరం మాజీ ఎమ్మెల్యే ఆ నియోజకవర్గం వైసిపీ ఇన్‌చార్జ్ గ్రంధి శ్రీనివాస్ పదవికి,పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి గురువారం రాజీనామా చేసారు.గత 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కల్యాణ్‌పై దాదాపు 8 వేల మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో రాజకీయ కురువృద్ధులను భీమవరం వైపుచూసేలా గ్రంధి కృషిచేసారు.2024 తాజా ఎన్నికల్లో కూటమి గాలిలో భారీ మెజారిటీ తేడాతో ఓటమి చవిచూసారు. ఈ >>2

## రాష్ట్రమంతటికి ఇక ఒకే గ్రామీణ బ్యాంకు

### ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

### స్పాన్సర్ బ్యాంకుల మార్పిడికి చర్యలు

### ఏప్రిల్ 1 నుంచి అమలులోకి కొత్త వ్యవస్థ

**నెల్లిమర్ల, (విజయనగరం జిల్లా), డిసెంబరు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకులు ఇకపై విలీనం కానున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు పేర్లతో ఉన్న గ్రామీణ బ్యాంకులన్నీ కలిపి ఒకే గ్రామీణ బ్యాంకుగా మార్పుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని అన్ని గ్రామీణ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు, అలాగే వాటికి ఆర్థిక సహకారం చేస్తూ స్పాన్సర్ బ్యాంకులుగా కొనసాగుతున్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వ 'మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ విభాగం' లిఖితపూర్వకంగా ఉత్తర్వులు పంపింది. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న 43 గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి రాష్ట్రానికి ఒకటి వంతున 28 రాష్ట్రాలకు 28 గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఉండేలా మార్గదర్శకాలు, ఆదేశాలు జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న నాలుగు గ్రామీణ బ్యాంకులు విలీనం అయి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ బ్యాంకు" పేరుతో ఒకే గొడుగు కింద కొనసాగుతాయి.ఈ నూతన వ్యవస్థ వచ్చే ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యేలా చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ >>2

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# పటిష్టమైన చట్టమే పరిష్కారం


బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవలకాలంలో సహనం, ఓర్పు, సన్నగిల్లి ఆందోళనబాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లి కుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని మోసానికి గురవుతున్నా తమకు కర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే నాయకులను నిలదీస్తున్నారు. ఇది ఆహ్వానించదగ్గపరిణామమే. కానీ దౌర్జన్యాలకు హింసకు దారితీయకూడదు. దేశవ్యాప్తంగా చూసినా అధిక శాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా. ఒకటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉంటున్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంత కాలం మోసం చేసేవారు ఉంటారన్నట్లే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు బాధలు తప్పవు. దళారీ వ్యవస్థను రూపుమాపుతామని రైతులకు, వినియోగదారులకు మధ్యదళారులు ఉండకూడదని పాలకులు ఎంతగా చెప్తున్నా, ఎన్నిహామీలు ఇస్తున్నా ఆచరణకు వచ్చేసరికి అవన్నీ ఉత్తరకుమారుల ప్రగల్భాలుగానే మిగిలిపోతున్నాయి. అంతెందుకు కూరగాయల రైతులకు న్యాయం చేస్తామని నేరుగా వినియోగదారులకే రైతులు అమ్ముకునే విధంగా ఏనాడో రైతుబజార్ల వ్యవస్థను పాలకులు ప్రవేశపెట్టారు. కొంతకాలం రైతులకు ఉపయోగకరంగా ఉన్నా రాజకీయాలు చోటుచేసుకొని క్రమేణ ఆరైతుబజార్లు దళారులపాలయ్యాయి. విత్తేదగ్గర నుంచి విక్రయించే వరకు అన్నిస్థాయిల్లోనూ రైతులు దగాకు గురవుతున్నారు. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు. ఇప్పుడు తెలంగాణలో రబీ సీజన్ ఆరంభం కాబోతున్నది. పంటలకు మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నాసిరకమో, నకిలీవోఅయితే రైతుల పరిస్థితిదారుణంగా ఉంటుంది. ప్రతియేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క నకిలీ నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని వదిలిపట్టే ప్రసక్తి లేదని పీడీచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈనకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాది యేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో కూడా తక్కువేమీ కాదు. అలాగని ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. ప్రతియేడాది వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన నకిలీవిత్తనానలు పట్టుకుంటున్నారు. కొందరు వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నారు. కేసులు నమోదు చేసి, దర్యాప్తులు కూడా చేస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు ఉండడంలేదు. పట్టుబడిన వారు చట్టంలోని లొసుగులనో, కొందరు అధికారుల చేతివాటం ద్వారా కేసులనుంచి సులభంగా బయటపడ గలుగుతున్నారు. కూరగాయలకు సంబంధించి నకిలీవ్యాపారానికి అదుపులేకుండా పోతున్నది. రసీదులు, బిల్లులు లాంటివి ఏ ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు, ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించుకొని విక్రయిస్తున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా, ఆధారాల్లేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున బాహాటంగా జరుగుతున్నది. అధికారులకు స్పష్టంగా తెలిసినా మౌనంగానే ఉంటున్నారు. వారి కారణాలు వారికి ఉన్నాయి. తెలంగాణలో రబీ సీజన్‌కు సంబంధించి సాగుప్రారంభమై దాదాపుసగానికి పైగా పూర్తయింది. విత్తనాల కొరత స్పష్టంగా కనపడుతున్నది. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఈ నకిలీ వ్యాపారులపై రైతులకు ఆధారపడని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ వ్యాపా రాన్ని అడ్డుకునేందుకు మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడంలేదు. ఇందుకు ప్రధానకారణం కొందరు అధికారుల అవినీతితో పాటు చట్టంలోఉన్న లొసుగులే. విత్తనచట్టం రైతులకంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందని, దాన్ని మార్చి ఆ స్థానంలో పటిష్టమైన కొత్త విత్తన చట్టంతేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడంలేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసినదళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనాలాంటి దేశాల్లో అసలు నకిలీ విత్తనాలకు చోటు లేకుండా చేశారు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారి సంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.

> మాట ఇవ్వటానికి తొందరపడొద్దు, ఇచ్చిన మాట నెరవేర్చడానికి వెనుకాడవద్దు.



లియో టాల్‌స్టాయ్

> మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ప్రతి విషయాన్ని వివరిస్తారు. వాళ్లు దేన్నీ చూసీ ఆశ్చర్యపోరు.



సెయింట్ బెర్నార్డ్

# ప్రజావాక్కు



### సినీ నిర్మాతకో న్యాయం, రైతన్నకో న్యాయమా?

సినీ నిర్మాత నేను 500కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి సినిమా తీసాను. టికెట్స్ ధర పెంచుకుంటే నష్టపోతాను అని చెప్పగానే టికెట్స్ ధరలు పెంచుకునే విధంగా వెంటనే అనుమతి ఇస్తున్న ఈప్రభుత్వాలు సంవత్సరమంతా కష్టపడే ఒక రైతన్న ఎకరాకు యాభైవేల రూపాయలు నుండి లక్ష రూపాయలు వరకూ పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికొచ్చే టైంకు ప్రకృతివైపరీత్యాలకు అంటే వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టం వచ్చేలా ఉంది. క్వింటాలుకు కనీసం 100రూపాయలైనా పెంచమంటే ఈ ప్రభుత్వాలు ఎందుకుపెంచరు? సంవత్సరమంతా కష్టపడే కర్షక రైతుగురించి ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. నిర్మాత కోన్యాయం, రైతన్న కో న్యాయమా? ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈవిషయం గురించి ఆలోచించి రైతన్నలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్లపాలెం, ప.గోదావరి జిల్లా

### దుమ్ము కొట్టుకుంటున్న అర్జీలు!

రాష్ట్రపాలక కూటమి నేతలు ప్రజా వేదిక, ప్రజా దర్బార్, ప్రజావాణి అంటూ తమసమస్యల పరిష్కారంకోసం ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను స్వీకరిస్తున్నారు. ఆ పైన హల్లో లోకేష్ అని ఒక ఈ మెయిల్ ఐడి ఇచ్చి విన్నపాలు పంపమన్నారు. ఇలాంటి విన్నపాలు వేలసంఖ్యను దాటి లక్షలకు చేరుకుంటున్నాయి. అయినా పరిష్కారంఅయిన విన్నపాలు మాత్రం బహు స్వల్పం. మరి రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న ప్రజా విజ్ఞప్తులకు మోక్షం ఎప్పుడు? ఈ సమస్యలు పరిష్కరించడానికి స్థానిక అధికార యంత్రాంగం, పాలక పార్టీల నేతలు చేష్టలుడిగి, గోళ్లు గిల్లుకుంటున్నారా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### ప్లాస్టిక్ బ్యాగులు వద్దు

పర్యావరణ పరిరక్షణ కొరకుప్లాస్టిక్ బ్యాగులు వద్దు బట్టల బ్యాగులు ముద్దు అని అంటే బాగుంటుంది. కానీ ఏ రాజకీయ నాయకులూకూడా ప్లాస్టిక్ బ్యాగులను అరికడదామని చట్టం తీసుకరావాలి. ప్లాస్టిక్ బ్యాగులు అమ్మే దుకాణాల పైన వాడే వారి పైన మాత్రమే జులుం ప్రతాపం చూపిస్తున్నారు. ఒకవేళ రాజకీయ లంచగొండి తనం లేకపోతే ఈ రోజు నా దేశం అమెరికాను మించి ఉండేది ఎప్పుడో అభివృద్ధిలో అమెరికాను దాటిపోయేది.

-సింగు లక్ష్మీనారాయణచింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

### ప్రశ్నపత్రాలు నేరుగా పాఠశాలలకు చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో తేది 11.12.2024 నుండి ఒకటవ సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. అయితే ఈ పరీక్షల ప్రశ్నాపత్రాలను ఏ రోజుకు ఆ రోజు ప్రధానోపాధ్యాయులు మండల రిసోర్స్ సెంటరుకి వచ్చి తీసుకువెళ్లాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఏకోపాధ్యాయపాఠశాలలుఅధికంగా ఉన్నవి. అంతేగాక ఉపాధ్యాయులుఎఫ్.ఎల్.ఎన్ శిక్షణా కార్యక్రమాలలో ఉన్నందున స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత ఉంది. రోజూ ప్రశ్నాపత్రాలు తీసుకోవడానికి మండల్ రిసోర్స్ సెంటర్లకు, స్కూల్ కాంప్లెక్స్‌లకు పోయి రావటం ప్రధానోపాధ్యాయులకు ముఖ్యంగా సింగిల్‌టీచర్లకువీలుపడదు. కాబట్టి ఉపాధ్యాయుల విజ్ఞప్తి పరిశీలించి పరీక్షల ప్రశ్నాపత్రాలను స్కూల్ కాంప్లెక్స్ స్థాయికి చేర్చి అక్కడనుండి పాఠశాలలకు నేరుగా పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### అతి వద్దు

ఇటీవల కాలంలో సినీమా వాళ్ల విషయంలో అటు ప్రజలు ఇటు మీడియా అతి చేస్తున్నారు. చిన్న విషయాలను కూడా పెద్దగా చేసి పదే పదే టీవీలో వైరల్‌గా చూపుతున్నారు. వాళ్ల వ్యక్తిగత జీవితాల్లో ఏచిన్నసంఘటన జరిగినాదాన్ని బహిర్గతం చేస్తున్నారు. లేనిపోని గాసిప్స్ సృష్టిస్తున్నారు. ఇక సోషల్ మీడియా మరింత దిగజారుడుగా మారింది. ఉన్నవి లేనట్టు లేనివి ఉన్నట్టు చూపించడం దాని ప్రత్యేకత. మోహన్ బాబు మంచు విష్ణుల మధ్య జరుగుతున్న వివాదాన్ని ఎందుకు అంత రచ్చ చేస్తున్నదిమీడియా. అదివారి కుటుంబ సభ్యులకు మధ్య జరిగేసమస్య. దానికి అంత ప్రాముఖ్యం రాద్ధాంతం ఎందుకు? దానివల్ల ప్రజలకు ఏమైనా ఉపయోగమా? అని ఆలోచించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### అసలు సమస్య రెవెన్యూ రికార్డులతోనే!

రాష్ట్ర రెవెన్యూ మంత్రిగారు రెవెన్యూ శాఖలో అవకతవకలపై వచ్చిన ఫిర్యాదులన్నిటినీపరిష్కరిస్తామని చెబుతున్నారు. అసలు సమస్య రెవెన్యూరికార్డుల్లో మార్పులు, చేర్పులు ఎప్పటికప్పుడు నమోదు కావడం, ఆ మార్పులను ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరగాలి, కానీ అవేమీ, ఎక్కడా జరగడం లేదు? రెవెన్యూ రికార్డుల నిర్వహణలో పాలకులకు సరైన అవగాహన లేకపోవడంతో రెవెన్యూసిబ్బంది ఆడిందిఆట, పాడింది పాటగా తయారయింది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మనవి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ఎలక్ట్రానిక్ చిప్స్‌కొరతను అధిగమించేదెలా?

ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వ శాఖ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) లో 1000 కోట్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. దేశంలో సెమీకండక్టర్ పరిశోధన అభివృద్ధికి మద్దతు ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రదర్శిస్తుంది. 2014లో ప్రారంభించిన మేక్ ఇన్ ఇండియా చొరవ దేశంలో తయారీని ప్రోత్సహించడం, దేశాన్ని ప్రపంచ తయారీ హబ్‌గా స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. సెమీకండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకంతోసహా అనేక కార్యక్రమాలు ప్రారంభించారు. మెమరీ చిప్‌లలో గ్లోబల్ లీడర్ అయిన "మైక్రోన్ టెక్నాలజీ" సంస్థ భారీ నిర్దిష్ట ప్రణాళికతో గుజరాత్‌లో కొత్త సెమీకండక్టర్ అసెంబ్లీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇది దేశ సెమీకండక్టర్ స్థితిగతులను గణనీయంగా పునర్నిర్మిస్తుందని భావిస్తున్నారు.

**డి జయరాం**

ఈ రోజు దాదాపు ప్రతి డిజిటల్ ఎలక్ట్రానిక్ పరికరం సెమీకండక్టర్లతో నడుస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు (ఐసి) తయారీకి ఇవి కీలకం. వీటిని మైక్రోచిప్స్ అని కూడా పిలుస్తారు. ఈ చిన్న భాగాలు మన రోజువారీ జీవితాలను సుఖమయం చేస్తున్నాయి. ఫోన్‌లు, కంప్యూటర్‌లు, కార్లు వంటి పరికరాలను పని చేయడానికి ఇవి వీలు కల్పిస్తాయి. ఒక్క స్మార్ట్‌ఫోన్‌లో 100కి పైగా సెమీకండక్టర్ చిప్‌లు ఉంటాయి. స్మార్ట్‌ఫోన్‌లలో సెల్యులార్ నెట్వర్కు కనెక్ట్ చేయడానికి, టచ్‌స్క్రీన్, డేటాను నిల్వకోసం, కంప్యూటర్లలో సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి, రిఫ్రిజిరేటర్లు, డిష్వాషర్లు, వాషింగ్ మెషీన్లు, మైక్రోవేవ్లు వంటి ఉపకరణాలలో విద్యుత్ ప్రవాహాన్ని నియంత్రించడానికి, మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సెమీకండక్టర్ల చిప్స్ అవసరం. ఇంకా కృత్రిమమేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐ)లో కంప్యూటింగ్ శక్తికి డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ఏఐ మోడల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి, ఏఐ, జిపియులకు ప్రత్యేక రకం చిప్ అవసరం. కృత్రిమ మేధ అనువర్తనాలు, క్లౌడ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్లో ఉపయోగించే చిప్లకు డిమాండు ఉంది. వాహన తయారీదారులకు అధిక కంప్యూటింగ్ శక్తితో చిప్లు ఎక్కువగా అవసరం. ముఖ్యంగాపరిశ్రమ ఎలక్ట్రిక్ నుండి స్వయంప్రతిపత్తి వాహనాలకు మారుతున్నప్పుడు స్మార్ట్ఫోన్లలో ఉపయోగించే వాటి కంటే భిన్నమైన చిప్స్ అవసరం అవుతాయి. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, 5జీ, 6జీలు భవిష్యత్తులో చిప్ డిమాండ్‌ను పెంచుతాయి. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లకు ఎక్కువ డిమాండ్ ఫలితంగా చిప్ కొరత ఏర్పడింది. ప్రపంచ సెమీకండక్టర్ మార్కెట్ 2019 తో పోలిస్తే 2020లో 6.8 శాతం పెరిగింది. ఫార్చ్యూన్ బిజినెస్ ఇన్సైట్స్ ప్రకారం ఇది 2022 లో 573.44 బిలియన్ డాలర్ల నుండి 2029 నాటికి 1,380.79 బిలియన్ డాలర్లకు 12.2 సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో పెరుగుతుందని అంచనా వేసింది. ప్రపంచంలో ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ మధ్య, ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య జరుగుతున్న యుద్ధాలు, అనేక దేశాలలో సంభవిస్తున్న సంక్షోభాలు ప్రపంచ చిప్ సరఫరా గొలుసును ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఇక యుయస్‌లో కొత్త ప్రభుత్వం కొలువుతీరాక చైనా చిప్స్ అమ్మకాలపై నియంత్రణలను ప్రేరేపించవచ్చు. ఈ విషయాన్ని యుఎస్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ నివేదికలో ప్రపంచంలోనే అతిపెద్ద సెమీకండక్టర్ మార్కెట్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ (ఎస్ఐఎ) తెలిపింది. ఈ కారణంగా మరో చిప్ కొరత ఏర్పడుతుందని కొన్ని అంచనాలు ఉన్నాయి. డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని చిప్ తయారీదారులు కూడా అంత త్వరగా పూడ్చలేరు. ఇంక ఇక్కడ మరో సమస్య ఉంది. కొత్త సెమీకండక్టర్ ఫ్యాబ్‌లను తెరవడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ నైపుణ్యం కలిగిన ఇంజనీర్ల కొరత మరోపక్క ఉంది. ఎస్ఐఏ నుండి వచ్చిన కొత్త డేటా ప్రకారం 2030 నాటికి ఈ పరిశ్రమలు 1,15,000 కంటే ఎక్కువ ఉద్యోగాల కల్పనకు కారణమవుతాయని అంచనా వేయబడింది. మన దేశంలో దేశంలో జనాభా, ప్రజల ఆదాయం, సాంకేతిక పరిజ్ఞానాల పెరుగుదల కారణంగా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అతిపెద్ద వాటాను కలిగి ఉంది. స్మార్ట్ ఫోన్లు, టేబ్లు, ల్యాప్టాప్లు,



ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు డిమాండ్ పెరగడంతో సెమీకండక్టర్ వినియోగం పెరుగుతోంది. నిరంతరం విస్తరిస్తున్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, అధునాతన గాడ్జెట్ల పట్ల పెరుగుతున్న అభిరుచి, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ను ప్రాథమిక చోదక శక్తిగా నిలబెట్టాయి. ఇది దేశంలో సెమీకండక్టర్ మార్కెట్ పెరుగుదల గతిని ప్రభావితం చేసే కీలకరంగంగా మారింది. ప్రస్తుతం భారత్ ప్రధానంగా తైవాన్, చైనా, కొరియా, వియత్నాం దేశాల నుంచి సెమీకండక్టర్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతోంది. దేశంలోసెమీ కండక్టర్ మార్కెట్ విలువ 2023లో 3430కోట్ల డాలర్లు. 2023 నుండి 2032 కాలంలో కాలంలో 20.1సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్)తో 10,020కోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశం సెమీకండక్టర్ పరిశ్రమలో గణనీయమైన పురోగతిని సాధించింది. సెమీకండక్టర్ డిజైన్ ఇంజనీర్ల అత్యంత నైపుణ్యం కలిగియున్న ప్రముఖ దేశాలలో ఒకటిగామారింది. ప్రపంచంలోని సెమీకండక్టర్ డిజైన్ ఉద్యోగులలో 20శాతం మనవారే ఉన్నారు. లక్ష మందికి పైగా విఎల్ఎస్ఐ డిజైన్ ఇంజనీర్లు ప్రపంచ సెమీకండక్టర్ కంపెనీలు, దేశీయ డిజైన్ సేవా సంస్థలలో పనిచేస్తున్నారు. అధునాతన ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీస్ (ఫ్యాబ్స్) స్థాపన నిర్వహణకు సంబంధించిన అధిక ముందస్తు ఖర్చుల మూలధన వ్యయం కారణంగా సెమీకండక్టర్ పరిశ్రమ గణనీయమైన నియంత్రణను ఎదుర్కొంటుంది. భారీ ప్రారంభ పెట్టుబడుల అవసరం చిన్న సంస్థలకు బలమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. అదనంగా ఎగుమతి నియంత్రణలు, వాణిజ్య సుంకాలు, పర్యావరణ నిబంధనలు వంటి నిబంధనలలో మార్పులు సెమీకండక్టర్ మార్కెట్ను ప్రభావితం చేస్తాయి. కఠినమైన నియంత్రణ అవసరాలు భారత సెమీకండక్టర్ మార్కెట్‌కు అవరోధంగా ఉన్నాయి. ఎందుకంటే అవి కొత్త ఉత్పత్తులు సాంకేతికతల అభివృద్ధి ప్రవేశాన్ని నిరోధిస్తున్నాయి. కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు, ఇతర పర్యావరణ ప్రమాణాలకు సంబంధించిన కఠినమైన నిబంధనలు, మేధో సంపత్తి, పేటెంట్లపై న్యాయ పోరాటాలు మార్కెట్ పురోగతిని ప్రభావితం చేస్తాయి. వివాదాలు సంబంధిత కంపెనీలకు చట్టపరమైన ఆర్థిక ఇబ్బందులకు గురిచేయవచ్చు. పోటీతత్వంతో ఉండటానికి ఉత్పత్తి క్షీణతను నివారించడానికి కంపెనీలు పరిశోధన అభివృద్ధిలో నిరంతరం పెట్టుబడి పెట్టాలి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, శక్తి వినియోగానికి సంబంధించిన సమస్యలతో సహా కంపెనీలు తమ ఉత్పత్తులను ఈ అవసరాలకు అనుగుణంగా మార్చాల్సి ఉంటుంది. సెమీకండక్టర్ తయారీ, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్పష్టమైన సహాయక నిబంధనలు, విధానాలు అవసరం. అనుమతుల ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, ప్రోత్సాహకాలను అందించడం పరిశ్రమ వృద్ధికి దోహదపడుతుంది. ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వ శాఖ ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) లో 1000 కోట్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించింది. దేశంలో సెమీకండక్టర్ పరిశోధన అభివృద్ధికి మద్దతు ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రదర్శిస్తుంది. 2014లో ప్రారంభించిన ఖిమేక్ ఇన్ ఇండియాఖి చొరవ దేశంలో తయారీని ప్రోత్సహించడం, దేశాన్ని ప్రపంచ తయారీ హబ్‌గా స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది. సెమీకండక్టర్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకంతోసహా అనేక కార్యక్రమాలు ప్రారంభించారు. మెమరీ చిప్‌లలో గ్లోబల్ లీడర్ అయిన "మైక్రోన్ టెక్నాలజీ" సంస్థ భారీ నిర్దిష్ట ప్రణాళికతో గుజరాత్‌లో కొత్త సెమీకండక్టర్ అసెంబ్లీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఇది దేశ సెమీకండక్టర్ స్థితిగతులను గణనీయంగా పునర్నిర్మిస్తుందని భావిస్తున్నారు. ●

# జన్మించిన ప్రదేశాన్ని బట్టే పౌరసత్వం

**కనుమ ఎల్లారెడ్డి**

జనవరి ఇరవై, 2025న అమెరికా నూతన అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ అధికార పగ్గాలు చేపడుతున్నారు. అమెరికా చరిత్రలో ఓ నూతన అధ్యాయం ప్రారంభిస్తామని ఆయన ఆలోచనగా ఉంది. ట్రంప్ ముందు చేయాల్సిన పని విశ్వశాంతికి శ్రీకారం చుట్టాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ముగిస్తానని చెప్పడం, పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొల్పడం చేయాలి. అమెరికా ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయాలి. ప్రపంచలో నెంబర్ వన్ కంట్రీగా అమెరికాను నిలబెట్టాలి. ఇవన్నీ ట్రంప్‌కే సాధ్యం. అయితే దేశాల మధ్య మైత్రి, సహకారం సాగాలి. అమెరికాలో ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న భారతీయుల పట్ల సానుకూల ప్రదర్శన కొనసాగించాలి. చదువుకొనడానికి వస్తున్న భారతీయులకు ఓ మంచి సందేశం ఇవ్వాలి. వారికి భరోసా కల్పించాలి. భారత్, అమెరికా దేశాలు ఎప్పటికి సహకార ధోరణినే పాటించాలి. అంతేకాని అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లల విషయం పై పునరాలోచన చేస్తానని, వారికి అమెరికా పౌరసత్వం కల్పించడం వల్ల ఇక్కడి పౌరులుగా గుర్తించబడుతున్నారని ఇది సమూలంగా మార్చాలానే తలంపుతో ఉన్నారు. ట్రంప్‌కు పౌరసత్వ విషయం ప్రధానం కాకూడదు. ఇది అనసరంగా మాట్లాడితే న్యాయ పరమైన చిక్కులు వస్తాయి. అప్పుడు మళ్ళీ వ్యవహారం ముందుకు వస్తుంది. అమెరికా రాజ్యాంగాన్ని మార్చడం చాలా కష్ట సాధ్యం. అధ్యక్షునికి విశేషమైన అధికారాలు వున్నప్పటికి ఫెడరల్‌కోర్ట్‌సమీక్షిస్తూ ఉంటుంది.





ఇంకా కొన్ని అనాలోచిత చర్యలు విడనాడాలి. రెండోసారి పగ్గాలు చేపడుతున్నారు కనుక అమెరికా పౌరులు అయితేనేం, విదేశీ పౌరులు అయితేనేం వారికి భద్రత కల్పించాలి. అక్రమ వలసలు ఏ మాత్రం ఉండరాదు. అమెరికా రావాలంటే గుర్తింపు పాస్‌పోర్ట్ చాలా అవసరం. అమెరికా విదేశీ పర్యాటకుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూరుతోంది. అంతేందుకు ఎక్కువగా టాక్స్ కట్టేది విదేశీయులే. అందులో భారత్ వాటా హెచ్చు. ఇవన్నీ మాములే. అయితే అమెరికా పౌరసత్వ విషయం తీసుకుంటే అమెరికా గడ్డపై జన్మించిన ఎవరికైనా విదేశీయులు, స్వదేశీయులు కావొచ్చు. వారికి అమెరికా పౌరసత్వం వస్తుంది. విదేశీయులకు అటువంటి పౌరసత్వం ఇవ్వం అనడంసబబు కాదు. ఇది పునః పరిశీలించుకోవాలి. అమెరికాలో జన్మించిన వారికే చట్ట సభలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నపుడు, పౌరసత్వ విషయం ఆలోచించ వలసిన అవసరం లేదు. ప్రస్తుతం భారత మూలాలువున్న వారు వివిధ పదవులలో రాణిస్తున్నారు. పౌరసత్వం అంశం పరిగణలోకి తీసుకున్నప్పుడు విదేశీయులకు ఏ పదవీ ఇవ్వరాదు, అసలు ఎన్నికలలో పోటీ చేయరాదు కూడా. కనుక ట్రంప్ ఈ విషయం ఆలోచించాలి. స్వచ్ఛమైన అమెరికా పౌరులకే పోటీ చేసే అవకాశం, పదవులు అని ప్రకటిస్తే అది అమెరికా మనుగడకే ప్రమాదం. కనుక అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించాలి. ట్రంప్ చేయాల్సిన పనిఇది కాదు. పరిపాలనలో సంస్కరణ లు, విదేశాలతో చక్కని దౌత్యం, ఎగుమతులు, దిగు మతులు విషయంలో సరళీకరణ, చిన్నదేశాలను ఆదుకోవడం చేయాలి. ●

# వలసల జిల్లా నుంచి వడివడిగా రేవంత్ అడుగులు

**మన్నారం నాగరాజు**

ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు కెసిఆర్‌ను ఎంపీగా గెలిపించి ఆశీర్వదించారు. తెలంగాణ ఉద్యమానికి ఆర్థిక, రాజకీయ, మానసిక బలాన్ని ఇచ్చిన ప్రధాన ఘట్టాలలో మహబూబ్‌నగర్ ప్రజలు ఉన్నారు. ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా 9సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏమీ ఒరగలేదన్నది నగ్నసత్యం. ఏడాది క్రితం నవంబర్ 30, 2023 లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో వరుసగా రెండుసార్లు విజయం సాధించి హ్యాట్రిక్ పై కన్నేసిన బిఆర్ఎస్ సర్కార్‌ను ఓడించి మొదటిసారి కాంగ్రెస్ విజయం సాధించింది. ఇంకా చెప్పాలంటే రాజకీయ అపర చాణక్యుడిగా, తెలంగాణ గాంధీగా పేరున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సామాన్య నాయకుడు రేవంత్ రెడ్డి ఓడించారని చెప్పాలి. రేవంత్ రెడ్డి ఒక యువ, డైనమిక్ నాయకుడిగా తెలంగాణ ప్రజల కోసం కొత్త ఆశలునింపారు. రాజకీయ ప్రబల నాయకుడిగా ఆయనకు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజల అవసరాల గురించి మంచి అవగాహన ఉన్న నాయకుడు కేసీఆర్‌తో ఢీ అంటే ఢీ అని కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కింది. కనీసం మంత్రిగా కూడా పనిచేయని ఆయన సీఎం పీఠమెక్కారు. డిసెంబర్ 7 హైదరాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో రేవంత్ రెడ్డి అనే నేను అంటూ ప్రమాణస్వీకారం చేసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇలా కాంగ్రెస్ పాలనాపగ్గాలు చేపట్టి, రేవంత్ సీఎంగా బాధ్యతలు చేపట్టి ఏడాది కావస్తోంది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తోంది. అయితే, ఆయన నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పాలన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నది. ఒక్క సంవత్సరంలో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారంటూ ప్రతిపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లు, రేవంత్ సర్కారుపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ విజయోత్సవాలకు పోటీగా నిరసనలకు సిద్ధమయ్యాయి ఈ రెండు పార్టీలు. ఇలా తాము ఎంతో చేసామని కాంగ్రెస్ సర్కార్ అంటుంటే... ఏమీ చేయలేరని బిఆర్ఎస్, బిజెపి అంటున్నాయి. ఈ క్రమంలో అసలు ఈ ఏడాది పాలనలో కాంగ్రెస్ పాలన ఎలా సాగింది? సాధించిన విజయాలు ఏమిటీ? ఎదురైన అడ్డంకులు ఏమిటీ? ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారనే అంశాలపై సుదీర్ఘంగా చర్చిద్దాం. ఇకదేశంలో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన చరిత్ర, సాంస్కృతిక వైభవం, రాజకీయ ప్రాధాన్యతతో దేశానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. 2024లో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత, రాష్ట్రం అభివృద్ధిలో అనేక కొత్తదారులు తొక్కుతూ ముందుకు సాగుతున్నది. వలసలజిల్లాగా పేరొంది మహబూబ్ నగర్ నుంచి తన రాజకీయ పోరాటం ప్రారంభించిన రేవంత్ రెడ్డి అనతి కాలంలో రాష్ట్రంలో ముఖ్యనేత అయ్యారు. ఇటీవల ఎన్నికల్లో పార్టీని గెలిపించి సీఎం అయ్యారు. అయితే, ఆయన ఏడాది పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు చూస్తే భాషపైన కూడా అవహేళన చేశారు. ఇది సహేతుకంకాదు. ఒక పరిపాలకుడిని పాలన కోణంలోనే చూడాలి. అడ్మినిస్ట్రేషన్ విధానంగానే విశ్లేషణ చేయాలి. ఏడాది కాలంలో స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రమూ ఇవ్వలేనన్ని అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి, నిరుద్యోగాల ఆక్రందనలు, ఆర్తనాదాలను ఆకలింపు చేసుకొని ముందుకు నడిచింది. వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్న మేరకు ఆరుగాలం కష్టపడిన రైతన్న సన్నబియ్యంకి బోనస్ ఇవ్వడం మనమంతా కండ్లారా చూశాం. 1947 నుంచి ఏ రాష్ట్రానికి సాధ్యం కాని అత్యధిక వరి ఉత్పత్తి కారణం. అది కూడా మన కాళేశ్వరరావు నిర్మించిన ప్రాజెక్టు నుంచి చుక్క నీరు వాడకుండా అంటే గొప్ప విషయం అవుతుంది కదా. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చెరువుల పూడికతీత పేరు మీద చెరువుల పునరుద్ధరణ చేస్తాం అనుకున్నం. కానీ, కేసీఆర్ అనుచరులు, కార్యకర్తలంతా తెలంగాణలో ఉన్న చెరువులన్నీ కబ్జాలు చేసి కాంక్రీట్ జంగల్ మార్చేసిన ఉదంతాలన్నీ ప్రత్యక్షంగా చూశాం. 40 సంవత్సరాల తరువాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేత ప్రభుత్వం అడుగులు వేసింది. అందుకోసం ప్రత్యేకంగా హైడ్రా వంటి సంస్థలు ఏర్పాటు చేసింది. ఇక 50 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇచ్చి ఆ మేరకు స్పష్టమైన అడుగులు వేసింది. ఇక దాంతోపాటు, హైదరాబాదు వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేలా 50 సంవత్సరాల భవిష్యత్తుకు తగ్గట్టుగా మౌలిక వసతుల రూపకల్పన చేపట్టిన భారతదేశపు తొలి నగరం హైదరాబాద్ అనే విషయం అందరికీ తెలిసిందే. భారతదేశంలో మొదటి పరిశ్రమ ఆధారిత స్కిల్ యూనివర్సిటీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఇక దక్షిణ భారతదేశంలో అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలని సంకల్పించుకోవడం అంటే ఇక్కడి యువతను ప్రభుత్వం ఎంతమేర పట్టించుకుంటున్నదో తెలుస్తున్నది. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, రూ.500గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్ ద్వారా నెలకు దాదాపు రూ.10,000 ఆదా అవుతున్నది. రైతులకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ బస్సులను పూర్తిగాతొలగించి 3,000 విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడం కొత్తప్రభుత్వం చిత్తశుద్ధితో సాధ్యమైంది. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్దగాంధీ విగ్రహం, 200 ఎకరాల గాంధీస్మారక నిర్మాణం నిర్ణయం ఆమేరకు అడుగులు వేస్తున్నది. హైదరాబాద్ ప్రజల అవసరాల కోసం గోదావరి నుంచి త్రాగునీరు సర ఫరా చర్యలు తీసుకుంటున్నది. భవిష్యత్ నగరప్రణాళికలు సిద్ధం భారత్ లోనే అత్యాధునిక నగరంగా హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌తోపాటు నాలుగో నగరంగా అభివృద్ధి ఏర్పాటు చేస్తున్నది. రెసిడెన్షియల్ పాఠశాలల పిల్లల కోసం ఆహార, కాస్మెటిక్ బడ్జెట్‌లు 10సంవత్సరాల తర్వాత పెంపు చేపట్టింది. మహిళా స్వయంసహాయక సంఘాలకు, పారిశ్రామికవేత్తలకు రుణాలు, లక్షమంది మహిళా కోటీశ్వరులను సృష్టించే లక్ష్యంగా పెట్టుకున్నది. సమగ్ర కుల జనగణన విధానాలు, కేటాయింపుల సమీక్ష చేస్తున్నది. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రపంచస్థాయి రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టాలని వేగంగా అడుగులు వేస్తున్నది. అవినీతితో కూడిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా జాతీయసంస్థ ఎన్ఐసీకి అప్పగించి ముందుకువెళుతున్నది. భవిష్యత్ తరాలకు హానికరం కాకుండా మాదక ద్రవ్యాలపైపోరాటం మొదలుపెట్టారు. తొలిసంవత్సరంలోనే గరిష్ఠ పెట్టుబడుల ఆకర్షణ విదేశీ, దేశీయ, ప్రజాపెట్టుబడులు చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్లకోసం 400,000ఇళ్లకు ఆమోదం తెలపడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తికి రూ. 10 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్‌కేర్ అవకాశం కల్పించారు. ప్రజావాణిలో రూ.5లక్షల ప్రజా సమస్యల పరిష్కారం చేపట్టారు. ప్రతినెల మొదటి తేదీన ప్రభుత్వఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల చెల్లింపు చేపిస్తున్న పరిస్థితి అందరికీ కనిపిస్తున్నది. చివరగా చెబుతున్న విషయం ఏమిటంటే, ప్రతి రోజూ 18 గంటలు పని చేసే ముఖ్య మంత్రి ఈ దేశంలో ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. ప్రజల సమస్యలను వినే శ్రద్ధ, పరిపాలనలో మెరుగుల కోసం ఫీడ్ బ్యాక్ తీసుకునే వినమ్రతవల్ల తెలంగాణ ఇప్పుడు నిజమైన భవిష్యత్ రాష్ట్రంగా ఎదుగుతోందన్నది అందరూగుర్తెరగాలి. ●

# ఢిల్లీలో ప్రతి మహిళకు రూ.1000

## ఎన్నికల తర్వాత నెలకు రూ. 2100 నేరుగా జమ

## అసెంబ్లీ ఎన్నికలకోసం ఆప్ ప్రభుత్వం నజరానాలు



**న్యూఢిల్లీ,డిసెంబరు 12:** కేంద్రపాలితప్రాంతం ఢిల్లీలో మహిళలకు ప్రతినెల వెయ్యిరూపాయలు నేరుగా లబ్ధిచేకూర్చనున్నట్లు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. వచ్చే ఏడాది తొలినాళ్లలో జరగనున్న ఎన్నికలకోసం ఇప్పటినుంచే కసరత్తులు మొదలుపెట్టిన కేజ్రీవాల్ ఎన్నికల్లో ఆప్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమ్ ఆద్మీప్రభుత్వంలో నెలనెలా మహిళలకు 2100 రూపాయలు ప్రయోజనం కల్పిస్తామని వెల్లడించారు. అయితే ఇందుకు సంబంధించి ఎన్నికలు పూర్తయినవెంటనే నెలకు వెయ్యిరూపాయలు ముందుగా వారి ఖాతాల్లో జమచేస్తామని పోలింగ్ తేదీలు మరో పదిపదిహేను రోజుల్లో ప్రకటిస్తారని అందుల్ల నగదు బదిలీ వీలుపడదని చెప్పారు. ఆప్ అధినేత ముఖ్యమంత్రి అతిశి మొర్లేనాతో కలిసి మీడియాతో మాట్లాడారు. విపక్షంలోని భారతీయ జనతాపార్టీపై ఆరోపణలు గుప్పించారు. ఈ పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించిన వెంటనే తనపై కుట్రచేసి జైలుకు పంపించారని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఢిల్లీ మహిళలకు గౌరవ భృతి లభించకుండాపోయిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీప్రజల కోసం రెండు పెద్ద హామీలు ఇవ్వబోతున్నామని, రెండూ కూడా మహిళలకోసమేనని చెప్పిన కేజ్రీవాల్ తాను గతంలో ప్రతి మహిళకు వెయ్యిరూపాయలు ఇస్తామని చెప్పానని, ఈప్రతిపాదన కేబినెట్ ఆమోదించిందని, ముఖ్యమంత్రి అతిశీజీ ఆధ్వర్యంలో సమావేశం ఆమోదించినట్లు తెలిపారు. ఈపథకాన్ని ఢిల్లీలో అమలుచేస్తామన్నారు. ఎన్నికలు మరో పదిపదిహేనురోజుల్లోనే ప్రకటిస్తారని, అందువల్ల ఖాతాలకు నేరుగా బదిలీ చేయడం వీలుకాదని అన్నారు.

కొందరు మహిళలు వెయ్యిరూపాయలు చాలదని ద్రవ్యోల్బణం పెరుగుదల, నిత్యావసరాల పెరుగుదల వల్ల వెయ్యిచాలదని చెప్పారని,అందువల్లనే రిజిస్ట్రేషన్లు నెలసరి 2100 రూపాయలకు ప్రారంభిస్తామన్నారు. ఈపథకం మహిళల సాధికారత, వారి ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. బిజెపి ఈ పథకంపై ఎన్నికల్లో ఉచితాలుగా ఆరోపించింది. దీనిపై ఆప్ స్పందిస్తూ ఈసొమ్ము ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నిస్తున్నారని, అయితే తాను ఉచిత విద్యుత్ హామీని 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఇచ్చానని అదేవిధంగా ఇపుడు ఈ హామీని కూడా చేస్తామని అన్నారు. బిజెపినేతలు తనను తక్కువ చేస్తున్నారని, తాను ఒక మాంత్రికుడినని, లెక్కల మాంత్రికుడినని ఏదైనాచేయగలనని చిరునవ్వుతో చెప్పారు. సీనియర్ ఆప్ నాయకుడు మనీష్ సిసోడియా మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలు ఇలాంటి వాటిపై అసలు ఆలోచించరని, అందువల్లనే ప్రజలను క్షమించాలని కోరుతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఈపథకం ఎన్నికల తర్వాత నుంచి 2100గా అమలుచేసి చూపిస్తారన్నారు. దీనిపై ఢిల్లీ బిజెపినేత ప్రత్యారోపణలుచేస్తూ 2022 ఎన్నికల్లో ప్రతి ఒక్క మహిళ ఖాతాలో నెలకు 1000 జమచేస్తామని చెప్పిందని, ఇప్పటికీ అమలుకాలేదన్నారు.

ఈ సొమ్మును తర్వాత 1110గా పెంచారని పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఇప్పటికీ ఈ పథకం అమలుచేయలేదని ఇపుడు కొత్తగా మరో పథకం వల్లెవేస్తున్నారని ఆరోపించారు. మహిళా సమ్మాన్‌యోజన పేరిట రెండువేల కోట్లు కేటాయింపులతో పథకం అమలుచేస్తామని, 2024/25 బడ్జెట్‌లోనే ఈపథకాన్ని చేర్చినట్లు మంత్రి వివరించారు.



# నేడు, రేపు సభకు తప్పక రండి..

## తమ ఎంపీలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** పార్లమెంటు సమావేశాల సందర్భంగా భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలు మూడు లైన్ల విప్ నోటీసును తమతమ సభ్యులందరికీ జారీచేసారు. శుక్ర, శని వారాల్లో విధిగా పార్లమెంటుకు హాజరుకావాలని, ఈరెండురోజుల్లోను రాజ్యాంగంపై చర్చలు జరుగు తున్నందున సభ్యులు విధిగా హాజరు కావాలని విప్‌జారీచేసింది. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లోక్‌సభలో 13వ తేదీ చర్చను కొనసాగిస్తామని, 13వ తేదీ శనివారం లోక్‌సభలోను, 14వ తేదీ డిసెంబరు రాజ్యసభలోను చర్చ ఉంటుందన్నారు. బిజెపి లోక్‌సభ సభ్యులు అందరూ సమిష్టిగా హాజరుకావాలని రెండురోజులు ఎలాంటి కారణాలు చెప్పకుండా హాజరుకావాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని బిజెపి ఎన్డీయే సభ్యులంతా సమర్థించాలని బిజెపి జారీచేసిన నోట్‌లో పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ చర్చపై 14వ తేదీ స్పందిస్తారన్నారు.

హోంమంత్రి అమిత్‌షా ఈ ఈఅంశంపై చర్చను ప్రారంభిస్తారని రాజ్య సభలో డిసెంబరు 16వ తేదీ జరుగుతుంద న్నారు. పార్లమెంటు శీతాకాలసమావేశాలు గతనెల 25వ తేదీ ప్రారంభం అయ్యాయి. అప్పటినుంచి ఇప్పటి వరకూ తరచూ జరుగు తున్న అంతరాయాలతో నిరంతరం వాయిదాలు పడుతూనే వచ్చాయి. శీతాకాలసమావేశాలు ఈనెల 20వరకూ కొనసాగుతాయి.



## కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** కేంద్రమంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేసారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్‌మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మందికిపైగా ఎంపిలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు ప్రకటించారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్ రిజిజు ముందురోజు సభలో ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌పై ప్రతిపక్షాల విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ క్రమంలోనే మీరు కుర్చీని గౌరవించలేకపోతే ఈ సభలో సభ్యులుగా ఉండే హక్కు మీకులేదు అని ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి అన్నారు. కాగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాగరికా ఘోష్ దీనిపై స్పందించారు. ప్రతిపక్ష ఎంపిలు రాజ్యసభలో ఉండేందుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ టిజిజుపై గురువారం సభాహక్కుల ఉల్లంఘన కింద నోటీసు ఇచ్చారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపిలు సంతకాలుచేసినట్లు ఆమె తెలిపారు. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడపడానికి కృషిచేయడం లేదని ఎంపి సాగరికాఘోష్ విమర్శించారు. ఇందుకు బదులుగా ప్రతిపక్షాలను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచుకున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నతపదవికి ఈ వ్యాఖ్యలు తగవని తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమేనని ఆమె అన్నారు.

# అసద్ సర్కారు జైళ్లను మూసేస్తాం

## సిరియా తిరుగుబాటు నేత జులానీ



**డమాస్కస్, డిసెంబరు 12:** సిరియాలో తమ వ్యతిరేకులను బంధించి హింసించేందుకు గతంలో బషర్ అల్ అసద్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్ని జైళ్లను మూసేస్తామని ఆ దేశ తిరుగుబాటు నాయకుడు అబు మహమ్మద్ అల్ జులానీ తెలిపారు. అంతేకాదు.. గతంలో ఉన్న సిరియా సైనిక దళాలను కూడా రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. అసద్ ప్రభుత్వం నిర్వహించిన జైళ్లలో కనీసం 60 వేల మందిని చిత్రవధ చేసి ఉంటారని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది.ఓ వైపు ఇజ్రాయెల్ మెరుపుదాడులు చేస్తుండటంతో.. ఎంత వేగంగా అసద్ దళాలను రద్దుచేస్తారనే విషయంపై స్పష్టతరాలేదు. ఇక దేశంలో రసాయన ఆయుధాలున్న ప్రదేశాలుగా అనుమానిస్తున్న ప్రదేశాలను అంతర్జాతీయ సంస్థలతో కలిసి సురక్షితంగా ఉంచుతామని జులానీ పేర్కొన్నారు.రాజధాని డమాస్కస్ శివార్లలోని 'సైద్నాయ' జైలును 'సిరియా వధశాల'గా అభివర్ణించేవారు. అక్కడే ఖైదీలను చిత్రహింసలకు గురిచేసేవారు. కరెంట్ షాక్‌లు, అత్యాచారాలు, హత్యలు వంటివి ఆ జైలులో జరిగినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకొంటుంటారు. ఇటీవల తిరుగుబాటుదారులు దేశాన్ని ఆక్రమించడంతో అసద్‌ల పాలన అంతమైంది. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే పలు కారాగారాల్లోని బందీలను విడుదల చేశారు.

ఈ పరిణామాలపై పెంటగాన్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ సబ్రీనాసింగ్ మాట్లాడుతూ జులానీ నిర్ణయాన్ని అమెరికా స్వాగతిస్తుందన్నారు. కాకపోతే వారు చెప్పినదానిని ఆచరణలో చూపించాలని సూచించారు. ఆరసాయన ఆయుధాలను తప్పుడు బృందాల చేతిలో పడకుండా చేయడమే తమ లక్ష్యమని అమెరికా పేర్కొంది. జులానీ నేతృత్వంలోని హయత్ త్‌హ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) సంస్థ మిగిలిన రెబల్ గ్రూపులతో కలిసి సిరియాను ఆక్రమించుకొన్న తర్వాత ఇజ్రాయెల్ మెరుపుదాడులు మొదలుపెట్టింది. ఈ క్రమంలో కెమికల్ వెపన్స్ పరిశోధనశాలగా భావిస్తున్న భవనాన్ని ధ్వంసం చేసింది.

ఇతర ఉగ్రవాదవర్గాల చేతిలోకి ఆయుధాలు వెళ్లకుండా చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ చెబుతోంది. మరోవైపు బషర్ అల్ అసద్ తండ్రి హాఫీజ్ అల్ అసద్ సమాధిని రెబల్స్ ధ్వంసం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన మ్యూజియంను దహనం చేశారు. దీనికి సంబంధించిన విడియోలు వైరల్‌గా మారాయి.



## ఇక 20 టన్నులతో జిఎస్ఎల్‌వి మార్క్ 3 క్రయోదశ

### ఇస్రో పరీక్ష విజయవంతం

### భవిష్యత్ ప్రయోగాలకు ఇది ఒక ముఖ్యమైన మైలురాయి

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మన బాహుబలి రాకెట్‌లో మార్పులు తీసుకురానుంది. ఇప్పటిదాకా క్రయో ఇంజన్ దశ 25 టన్నులతో రూపొందిస్తుండగా దాన్ని 20 టన్నులకు కుదించి నిర్మించడానికి మార్గం చూస్తున్నారు. ఇందుకు సంబంధించి సి-20 క్రయో ఇంజన్‌ను మహేంద్రగిరిలోని ఐపిఆర్‌సిలో విజయవంతంగా పరీక్ష చేశారు. బాహుబలిగా పిలిచే జిఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్‌తో నాలుగు టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి చేరుస్తున్నారు. చంద్రయాన్3 ప్రయోగం ఈ రాకెట్ ద్వారానే నిర్వహించారు.

ఇటువంటి కీలకమైన రాకెట్ నిర్మాణానికి కొన్ని మార్పులు చేసి మరింత సౌకర్యంగా ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తూ ఈ తొలి అడుగు వేశారు. ఈ పరీక్ష విజయవంతం కావడంతో భవిష్యత్‌లో ఇస్రో ఆధ్వర్యాన జరిగే మరిన్ని ప్రయోగాలకు మరింత బలాన్ని ఇస్తుందని నమ్ముతున్నారు. ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# బ్రిటన్‌కు నూతన రాజు-రాణిగా విలియం-కేట్!

## బాధ్యతలకు సిద్ధమవుతున్న రాజ దంపతులు



**లండన్, డిసెంబరు 12:** బ్రిటన్ సామ్రాజ్యానికి కొత్త రాజు-రాణి రాబోతున్నారా? ప్రస్తుత రాజు కింగ్ ఛార్లెస్-3 తనయుడు, వేల్స్ యువరాజు విలియంకు త్వరలోనే పట్టాభిషేకం జరగనుందా? తాజా మీడియా కథనాలతో ఇలాంటి ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రిన్స్ విలియం, ఆయనసతీమణి కేట్ మిడిల్టన్ రాజు-రాణిగా బాధ్యతలు నిర్వర్తించేందుకు ముందుగానే సిద్ధమవుతున్నట్లు యుకె మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేన్సర్ కారణంగా కింగ్ ఛార్లెస్-3 ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ ప్రచారం ఊపందుకుంది. రాజ కిరీటాన్ని ధరించేందుకు విలియం సిద్ధమవుతున్నారని రాయల్ బయోగ్రాఫర్ బెడెల్ స్మిత్ చెప్పినట్లుగా పీపుల్స్ మ్యాగజీన్‌లో ఓ కథనం వెలువడింది. 'ప్రస్తుతం రాజు తన విధులను పూర్తి సంకల్పంతోనే నిర్వహిస్తున్నప్పటికీ.. కేన్సర్ చికిత్స కారణంగా కొన్ని పరిమితులను అంగీకరించాల్సి వస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే ఊహించిన దానికంటే ముందుగానే విలియం-కేట్ బ్రిటన్ రాజు-రాణిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి వారు కూడా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు' అని స్మిత్ తెలిపారు.

రాణి ఎలిజబెత్ మరణం తర్వాత ఆమె కుమారుడు ఛార్లెస్-3 రాజుగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది మే నెలలో ఆయన పట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. అయితే, 76 యేళ్ల ఛార్లెస్-3 ఈ మధ్య తరచూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరోవైపు కేన్సర్‌కు చికిత్స తీసుకుంటుండడంతో ఆయన ఆరోగ్యంపై రాజకుటుంబంలో ఆందోళనలు నెలకొన్నాయి. ఇటీవల పలు అధికారిక కార్యక్రమాలకు రాజుకు బదులుగా యువరాజు విలియం హాజరవ్వాల్సి వచ్చింది.

వాస్తవానికి 2023 మేనెలలో ఛార్లెస్-3 పట్టాభిషేకం జరిగిన తర్వాత నుంచే వారసత్వ ప్రణాళికలను కూడా అధికారికంగా మొదలుపెట్టారు. అయితే, ఈయేడాది ఆరంభం నుంచి రాజు అనారోగ్య కారణాల వల్ల వారసత్వ ప్రణాళికలను మరింత వేగవంతం చేసినట్లు రాజ కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.కాగా.. ప్రిన్స్ విలియం దంపతులు ఇటీవల కొంత కఠిన సమయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. సతీమణి కేట్ మిడిల్టన్ కేన్సర్ బారినపడ్డారు. దీంతోయువరాజు ఎక్కువ సమయం కుటుంబానికే కేటాయించాల్సి వచ్చింది. ప్రస్తుతం కేట్ కేన్సర్ నుంచి కోలుకొని ఇప్పుడిప్పుడే మళ్లీప్రజాజీవితంలోకి వస్తున్నారు.

# ఆరు డివిజన్లు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కైవసం

## రైల్వే ఎన్నికల ఫలితాల్లో షరా మామూలే

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 12,ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో మొదటి నుంచి అందరూ అనుకున్నట్లుగానే జరిగింది. రైల్వేలో ప్రతిష్టాత్మకంగా జరిగిన రహస్య బ్యాలెట్ ఎన్నికలు లక్షలు కుమ్మరించిన, మద్యం,బిరియానీ పొట్లాలు విచ్చలవిడిగా పంచినప్పటికీ ఓటరు మహాశయులు మాత్రం తాము ఎవరికి ఓటు వేయాలో ముందుగా తీసుకున్న నిర్ణయం మేరకే తమ ఓటు వేసి పట్టం కట్టారు. దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంతో పాటు 6డివిజన్లు,మరో మూడు రైల్వే వర్క్‌షాపులు, వెరసి మొత్తం 10డివిజన్‌లలో ఆరింటిని 42.91శాతంతో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కైవసం చేసుకోగా, మరో నాలుగింటిని 4.55 శాతం ఆధిక్యంతో రైల్వే మజ్దూర్ యూనియన్ దక్కించుకుంది. తిరుపతి వర్క్‌షాప్‌లో మూడు ఓట్ల మెజార్టీతో ఎంప్లాయిస్ సంఘ్ గట్టెక్కగా, గుంటూరు డివిజన్‌లో 376ఓట్ల ఆధిక్యంతోను, లాలాగూడ వర్క్‌షాప్‌లో 234ఓట్ల మెజార్టీతోను, నాందేడ్ డివిజన్‌లో 331ఓట్ల మెజార్టీతో, గుంతకల్లు డివిజన్‌లో 187ఓట్ల మెజార్టీతో ఎంప్లాయిస్ సంఘ్ జయకేతనం ఎగురవేసింది. అలాగే జోనల్ ప్రధాన కేంద్రంలో 64ఓట్ల మెజార్టీతోను, గుంటుపల్లి వర్క్‌షాప్‌లో 52ఓట్ల మెజార్టీతో,విజయవాడ డివిజన్‌లో 1,682ఓట్ల మెజార్టీతో,సికింద్రాబాద్ డివిజన్‌లో 2,663ఓట్ల ఆధిక్యంతో మజ్దూర్‌యూనియన్ విజయం సాధించింది.

ఈ ఎన్నికలలో మజ్దూర్ యూనియన్‌కు అత్యధికంగా 47.46శాతం ఓట్లు పోల్ కాగా, ఎంప్లాయిస్ సంఘ్‌కు 42.91శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఎన్నికల నియమావళి మేరకు 30 శాతం పైచిలుకు ఓట్లుపోలైన కార్మిక సంఘాలకు రైల్వే యాజమాన్యం గుర్తిస్తోంది.

# భారత్ ఆర్థికవృద్ధి 6.5% మాత్రమే

## ఆసియా అభివృద్ధి బ్యాంకు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** భారత్ స్థూలదేశీయోత్పత్తి (జిడిపి) 2024-25 సంవత్సరంలో 6.5శాతానికి పరిమితం కావచ్చని ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనావేసింది. గతంలో ఆర్థిక వృద్ధి ఏడుశాతంగా ఉంటుందని ఎడిబి ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజా అంచనాల్లో 0.5శాతం కోతవిధించింది. ప్రైవేటు పెట్టుబడులు, ఇళ్లగిరాకీ అంచనాకంటే తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను కూడా 7.2శాతం నుంచి ఏడుశాతానికి సంస్థ సవరించింది. అమెరికా వాణిజ్యం, ఇమ్మిగ్రేషన్ విధానాల్లో మార్పులవల్ల ఆసియా, పసిఫిక్ దేశాల వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడవచ్చని ద్రవ్యోల్బణం కూడా పెరగవచ్చని ఆసియా అభివృద్ధి బ్యాంకు వెల్లడించింది. తన తాజా నివేదిక ఆసియా డెవలప్‌మెంట్ ఔట్‌లుక్‌లో ఈవివరాలను ప్రకటించింది.

2024లో ఆసియా, పసి ఫిక్ దేశాలవృద్ధి 4.9శాతంగా ఉండవచ్చని ఎడిబి అంచనా వేసింది. సెప్టెంబరు అంచనాలో ఇది ఐదు శాతంగా ఉంది. ఈఏడాది ఖరీఫ్‌ననుంచి వ్యవసాయ దిగుబడులు అధికంగా రావచ్చని దీనివల్ల భారత ఆర్థిక వ్యవస్థ దూకుడుగా వెళ్లవచ్చని ఎడిబి పేర్కొంది. ఆహార దిగుబడులుకూడా తగ్గు తాయని వెల్లడిచేసింది. 2024, 2025 సంవత్సరాల్లో ముడిచమురు ధరలు అంచనాల కంటే తక్కువగా ఉంటాయని పేర్కొంది.

# శిక్ష తగ్గింపులో అమెరికా అధ్యక్షుడి దూకుడు

## ఒకేరోజు 1500 మంది ఖైదీలకు వర్తింపు, 39 మందికి క్షమాభిక్ష!

**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్షుడిగా పదవీ కాలం ముగుస్తోన్న వేళ జో బైడెన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్షమాభిక్షలు, శిక్ష తగ్గింపుల్లో దూకుడు కనబరుస్తున్న ఆయన గురువారం ఒక్క రోజే దాదాపు 1500 మంది ఖైదీలకు శిక్ష తగ్గించడంతో పాటు 39 మందికి క్షమాభిక్ష ప్రసాదించారు. అమెరికా ఆధునిక చరిత్రలో ఒకేరోజు ఈ స్థాయిలో క్షమాభిక్షలు కల్పించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కరోనా వైరస్ విజృంభణ సమయంలో అనేక మంది ఖైదీలను అమెరికా ప్రభుత్వం విడుదల చేసింది. జైళ్లలో వైరస్ వ్యాప్తి చెందకుండా ఈ చర్యలు చేపట్టింది. అప్పటికే ప్రతి అయిదుగురు ఖైదీల్లో ఒకరికి కొవిడ్ ఉన్నట్లు అంచనా వేసింది. ఇలా జైలు నుంచి విడుదలైన తర్వాత కనీసం ఏడాదిపాటు గృహ నిర్బంధంలో ఉన్న వారికి జో బైడెన్ శిక్ష తగ్గించాలని నిర్ణయించారు. ఇందులోభాగంగా గురువారం అనేక మందికి శిక్ష తగ్గించారు. రాబోయే రోజుల్లో మరింత మందికి శిక్షలు తగ్గించడంతో పాటు క్షమాభిక్ష పిటిషన్లను పరిశీలిస్తానని జో బైడెన్ పేర్కొన్నారు. అమెరికాలో ఒకేరోజుఈ స్థాయిలో శిక్షలు తగ్గించడం ఇదే తొలిసారి. గతంలో బరాక్ ఒబామా పదవీకాలం ముగిసే సమయంలో ఒకే రోజు 330మంది ఖైదీలకు శిక్ష తగ్గించగా ఇప్పటి వరకు అదే అత్యధికం. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ఇప్పటివరకు 122 మందికి శిక్ష తగ్గించగా, మరో 21 మందికి క్షమాభిక్ష పెట్టారు. వీరిలో డ్రగ్స్ కేసులో శిక్ష అనుభవిస్తున్న వారితో పాటు స్వలింగ సంపర్కం నిబంధనలు ఉల్లంఘించిన వారే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

అక్రమ ఆయుధ కొనుగోళ్ల కేసులో దోషిగా తేలిన తన కుమారుడు హంటర్ బైడెన్‌కు జో బైడెన్ క్షమాభిక్ష ప్రసాదిస్తూ సంచలన నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశం. అనంతరం మరణశిక్ష ఎదుర్కొంటున్న వారితోపాటు అనేక మంది ఖైదీలకు శిక్ష తగ్గింపు లేదా క్షమాభిక్షలపై బైడెన్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో 2020 అధ్యక్ష ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో పాల్గొన్న వారికి శిక్ష తగ్గించాలి వద్దా? అన్న విషయంపై బైడెన్ ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.

# శ్వేతసౌధంలోకి రాగానే 25 కార్యనిర్వాహక ఉత్తర్వులు

## అధికారులకు సూచనలిచ్చిన కొత్త అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్‌ట్రంప్ తాను ప్రమాణ స్వీకారంచేసే జనవరి 20వ తేదీనే ఏకాఎకీ 25 కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేయాలని నిర్ణయించారు. గతం కంటే మరింత దూకుడుగా ఉండాలని ట్రంప్ భావిస్తున్నారు. తన కేబినెట్ ఎంపికపై ఇప్పటికే దృష్టిసారించి అనేక మంది పేర్లనుప్రకటించారు. జనవరి 20వ తేదీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిరోజే 25 ఉత్తర్వులు జారీచేస్తారు. ఇమ్మిగ్రేషన్‌నుంచి ఇంధనంవరకూ కీలక అంశాలపై ఆదేశాలు జారీ చేస్తారని అంచనా. మొదటిసారి అధ్యక్ష బాధ్యతలుచేపట్టిన ట్రంప్‌కు అడుగడుగునా సవాళ్లే ఎదురయ్యాయి. ఈసారి తన టీమ్‌ను పక్కాగా ఏర్పాటుచేసుకుని బాధ్య తలు స్వీకరిస్తున్నారు. సరిహద్దు విధానాలకు సంబంధించి బైడెన్ తీసుకున్న నిర్ణయాలను ట్రంప్ వెనక్కితీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా మెక్సికో సరిహద్దుకు అదనపు బలగాలను తరలించడం సరిహద్దు గోడను పునర్నిర్మించడం వంటి వాటిపై రిపబ్లికన్ నేత దృష్టిసారించనున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన వాగ్దానాలమేర ట్రంప్ ఈ కార్యనిర్వాహక ఉత్తర్వులను జారీచేయనున్నట్లు ఆయన సన్నిహితులు వెల్లడించారు.

విదేశీ దిగు మతులపై సుంకాలు విధిస్తానని ట్రంప్ పేర్కొనడాన్ని బైడెన్ తప్పుపట్టారు. మరోవైపు ఆర్థిక వ్యవస్థ, విద్యావిధానం, పౌరహక్కులు, వలసలకు సంబంధించిన అంశాలపై ట్రంప్ మద్దతుదారులు ముందుకు తెస్తున్న ప్రాజెక్టు 2025ను ప్రస్తుత అధ్యక్షుడు విమర్శించారు. ఫెడరల్‌ప్రభుత్వాన్ని పూర్తిగా మార్చాలనే ఉద్దే శ్యంతో ట్రంప్ సన్నిహితులు దీనిని ప్రవేశపెట్టారు.

# ప్రమాణస్వీకారానికి జిన్‌పింగ్‌కు ట్రంప్ ఆహ్వానం

**వాషింగ్టన్, డిసెంబరు 12:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోమరికొన్ని రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారని తేలింది. జనవరి 20వ తేదీ ట్రంప్ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈకార్యక్రమానికి రావాలని జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపించారట. ఈ ఆహ్వానంపై వాషింగ్టన్‌లోనిచైనా రాయబార కార్యాలయం స్పందించలేదు. చైనా అధ్యక్షుడితో తనకు మంచి సంబంధాలున్నాయని, ఈమధ్యనే మేం మాట్లాడుకున్నామని ట్రంప్ వ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తాను అధికార బాధ్యతలు చేపట్టాక చైనా దిగుమతులపై 10శాతం సుంకం విధిస్తానని ట్రంప్ అన్నారు.

దీనిపై చైనాఅధ్యక్షుడు జిన్‌పింగ్ ధీటుగా స్పందించి చైనా అమెరికా మధ్య టారిఫ్, టెక్ యుద్ధాల్లో విజేతలుండరని అన్నారు. తమ దేశప్రయోజనాలను పరిరక్షించుకుంటామన్నారు. అమెరికాకుకాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌నేటా టైమ్స్ మ్యాగజైన్ ఇచ్చే పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2016లో ఒక పర్యాయం ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. 2019అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినజోబైడెన్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌లు నిలిచారు. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్‌స్విఫ్ట్ అందుకున్నారు.



# ప్రధాని మోడీని కలిసిన వేమిరెడ్డి దంపతులు

**కోవూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త.** దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ దంపతులు. ప్రధానమంత్రిని శాలువతో సత్కరించారు అనంతరం పుష్ప గుచ్ఛం అందజేసి మెమొంటోను బహుకరించారు.. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా పలకరించారు.. భారత దేశాన్ని ఊహించని విధంగా.అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ కి వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగు తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భారతదేశాన్ని అగ్ర. ప్రధాన నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడంపై వేమిరెడ్డి.దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు ప్రధానమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు.

# వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం




**విజయవాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రమే ఫస్ట్ ప్రజలే ఫైనల్ అనే నినాదంతో ముందుకెళ్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రభుత్వ పాలనలో ఆరునెలలు గడిచిందన్నారు. నిర్బంధం, సంక్షోభం, అభద్రతలో గడిచిన ఐదేళ్ల కాలాన్ని ప్రజలు ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి , పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజలు ఆశలు, ఆకాంక్షలను తీర్చేందుకు నాతో పాటు మంత్రివర్గ సహచరులంతా కృషి చేస్తున్నారు. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం.

## సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి ప్రణాళికతో ముందుకువెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ 1 గా నిలబెడతాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రం అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. సంక్షోభాలను అవకాశాలుగా సంక్షేమంగా మలిచే చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచీ రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు మా బొమ్మలు కనిపించవు పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. రాష్ట్రమే ఫస్ట్ ప్రజలే ఫైనల్ అనేనినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తున్నాం. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని లోకేశ్ పేర్కొన్నారు.

# మీ శక్తి ఏంటో నిరూపించుకోండి

## కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా



**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టడానికి రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని, రెవెన్యూ, సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. రెవెన్యూ శాఖపై ఆయన కలెక్టర్ల సదససులో మాట్లాడారు. రెవెన్యూ శాఖకు వచ్చిన ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లకు విశేష అధికారాలున్నాయని, ఆ అధికారాలకు ఉన్న పవర్ ఏంటో చూపించాల్సిన తరుణం వచ్చిందన్నారు. హనుమంతుడి శక్తి ఏంటో హనుమంతుడికి తెలీదన్నట్లు చాలా మంది కలెక్టర్లకు తాము ఎంత శక్తిమంతులో తెలీదనే రీతిలో ఉన్నారని చమత్కరించారు. తల్లిదండ్రుల నుంచి భూములు రాయించుకుని వీధుల్లో వదిలేసిన బిడ్డలను విచారించి వారిని నెల రోజుల జైల్లో పెట్టగల అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. ఇలాంటి చట్టాలను అధికారులు సమర్థంగా వినియోగిస్తే వీధుల్లో అనాధలుగా తిరిగే తల్లిడండ్రులు కనిపించరని అన్నారు. డిజిట్ లాక్ వేరొకరికి ఇవ్వొద్దు జిల్లాల్లో ఎమ్మార్వోలు ఎవ్వరూ కూడా తమ డిజిటల్ లాకర్ ఇంకెవరికీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్వోలు తమ డిజిటల్ కీ ని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చి వారిపైన ఆధారపడి పనిచేయించిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు పరిశీలన జరపాలన్నారు. అన్ని ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల వద్ద సర్వేలియన్స్ కెమెరాలు పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఫేస్ ఆఫ్ ది గవర్నమెంటు లాంటి వారని కలెక్టర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మీ అధికారాలన్నీ ఉపయోగించి మళ్లీ రెవెన్యూ శాఖ ప్రతిష్ఠకు ప్రాణం పోయాలని కలెక్టర్లను కోరారు .కలెక్టర్లు రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు ఇతరంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేసారు.

# డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్రం ప్రశంసలు

## - మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలొచ్చాయని, ఇలాంటి పాలసీలు ఆర్థికాభివృద్ధికి, వృద్ధి గమనానికి ఎంతగానో తోడ్పడతాయని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పెట్టుబడులు, మోలికసదుపాయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం చాలా ముఖ్యమని వీటికి అవసరమైన భూ సేకరణకు జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. పోర్టులు అనేవి గ్రోత్ ఇంజిన్‌కు ఎంతో కీలకమన్నారు. రామాయపట్నం, కృష్ణపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే పోర్టు, మూలపేట పోర్టులు చాలా కీలకమైనవన్నారు. వీటికి సంబంధించిన భూ సేకరణ సమస్యలపై ఆయా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనువైన స్థలాలను కూడా గుర్తించాలన్నారు. ఇప్పటికే చేపడుతున్న విమానాశ్రయాల నిర్మాణాలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. వాటర్ డ్రోన్, సీప్లేన్‌లు ఏర్పాటు చేయడానికి పది ప్రాంతాలను గుర్తించామని, ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం, అరకు, లంబసింగి, రుషికొండ, కోనసీమ, కాకినాడ, తిరుపతి, గండికోట, నరసాపురం లలో వీటిని ఏర్పాటు చేయడానికి కలెక్టర్లు సహకారం అందించాలన్నారు. డ్రోన్ కార్పొరేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నామని, ఆయా జిల్లాల్లో డ్రోన్ శిక్షణ కొరకు ఔత్సాహికులైన విద్యార్థులు, యువతను గుర్తించి పంపాలన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కూడా ఇప్పటికే గుర్తించామన్నారు. భారత్‌నెట్ 2 ద్వారా పంచాయతీలకు సైతం బ్రాడ్ బ్యాండ్ సేవలు కల్పించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు.

# అధికారిక లాంఛనాలతో సుబ్బయ్య అంత్యక్రియలు



సుబ్బయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న డీఎస్పీ వెంకటేశ్

**అనంతపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి** వీరమరణం పొందిన జవాన్ వరికుంట్ల సుబ్బయ్య అంత్యక్రియలు గురువారం అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్, అనంతపురం రూరల్ డ ఈఎస్పీ వెంకటేశ్‌లు పాల్గొని సుబ్బయ్య మృతదేహానికి నివాళులర్పించారు. ఈ నెల 9వ తేదీన జమ్మూలోని పూంచ్ సెక్టార్ మన దేశ సరిహద్దు ప్రాంతంలో సైనిక విధుల్లో పహారా కాస్తూ తన తోటి 30 మంది సైనికుల ప్రాణాలను కాపాడి, ముష్కరుల మైనింగ్ బ్లాస్ట్ ఘటనలో వరికుంట్ల సుబ్బయ్య ప్రాణత్యాగం చేసిన విషయం తెలిసిందే. భార్యాపిల్లలు ఉన్న నార్పలలో గురువారం ఉదయం అధికారిక సైనిక లాంఛనాలతో వరికుంట్ల సుబ్బయ్య మృతదేహానికి కన్నీటి వీడ్కోలు పలికి అంత్య క్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇండియన్ ఆర్మీ వారు, మాజీ సైనికులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగికి గద్దర్ జాతీయ సేవా పురస్కారం



**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 12 ప్రభాతవార్త** ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి గద్దర్ జాతీయ సేవ పరిష్కారం గురువారం అందుకున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో మమత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ సంస్కృతి సారధి ఛైర్మన్ చేతుల మీదుగా గద్దర్ జాతీయ సేవా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్య నారాయణ, మాజీ శాసనసభ్యులు పాములు రాజేశ్వరి, సంస్థ ఛైర్మన్ కోరుకొండ జాన్, బహుజన కళామండలి పాటల తోట ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక దేశం ఒకే ఎన్నికలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

## - పెద్ద సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని ధైర్యానికి జమిలి చిహ్నం

## - యేడాది పొడవునా ఎన్నికలతో భారీ వ్యయం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం



**విజయవాడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం నిరంతర అభివృద్ధిని ఆకాంక్షించే భారత్ తరపున వచ్చిన ప్రధాన ప్రకటనగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ఇదొక చారిత్రక బిల్లు అని, చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల కోసం మరో ముందడుగు వేస్తూ, ఖిఒక దేశంఒకే ఎన్నికలుఖి బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మన దేశం విదేశీ పరిపాలన నుంచి స్వాతంత్రం పొందిన వందేళ్ల సందర్భాన్ని ఘనంగా జరుపుకునేందుకు నిర్ణయించిన తరుణంలో వచ్చిన ఇలాంటి ప్రకటన భారత అభివృద్ధి ఆకాంక్షను ఘనంగా చాటుతుందన్నారు. బిల్లు రూపకల్పనకు స్ఫూర్తిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీని సత్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ చారిత్రాత్మక బిల్లు అభివృద్ధికి నిలువెత్తు రూపంగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు గుర్తు అని వివరించారు. భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే భారీ సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని మోదీ ధైర్యం ఈ బిల్లులో స్పష్టంగా కనబడుతోందని సత్యకుమార్ మెచ్చుకున్నారు.

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా ఎన్నికలు జరుగుతుండడం వల్ల భారీ వ్యయం కావడంతో పాటు, అభివృద్ధి ప్రయత్నాలపైనా ప్రతికూల ప్రభావం పడు తోందని వివరించారు. ఖిఒక దేశంఒకే ఎన్నికలఖి సంకల్పం మన దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడానికి 145 కోట్ల మంది భారతీ యులను ఐక్యంగా ఉంచుతుందని మంత్రి చెప్పారు.

### సరస్వతి పవర్‌లో అసైన్డ్ భూములను వెనక్కి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాలో సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ లోని అసైన్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. 17.69 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. మాచవరం మండలం వేమవరంలో 13.80 ఎకరాలు, పిన్నెల్లిలో 3.89 ఎకరాలు వెనక్కి తీసుకుంది.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా చక్రతీర్థముక్కోటి



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలం కొండ ల్లోని చక్రతీర్థంలో కార్తీకమాసం లో చక్రతీర్థముక్కోటి వేడుకలు గురువారం ఉదయం శాస్త్రోక్తంగా జరిపించారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు మంగళవాయి ద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థం చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామికి, ఆంజనేయస్వామికి అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతులిచ్చారు. ప్రసాద నివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. తిరుమలలోని శేషగిరుల్లో ఉన్న 66కోట్ల తీర్థాలలో చక్రతీర్థం అత్యంత ముఖ్యమైనది. ఈ పూజల్లో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## దేవుని నైవేద్య సమర్పణకు వరుణుడి భయం

### - జటోపానం నడుమ అర్చకులు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్త ప్రతినిధి:** శేషాచలంలో వరాహక్షేత్రం తిరుమలలో తొలిపూజ, తొలినైవేద్యం సమర్పణ ఆదివరాహ స్వామికే. ఇదే ఆనవాయితీని, సాంప్రదాయాన్ని పాటిస్తూ తిరుమల ఆలయ అర్చకులు ప్రతిరోజూ ఉదయం నైవేద్యం వరాహస్వామికి సమర్పించేందుకు వెళతారు. గురువారం ఉదయం కొండపై కుండపోత వాన కురుస్తుండటంతో ఆలయం నుండి అర్చకులు ప్రసాదాలను గంగాళాలతో తీసుకుని వర్షంలో తడవకుండా జటోపానం మధ్య ఊరేగింపుగా వెళ్ళాల్సి వచ్చింది. వాహనమోతదారులు వర్షంతో గొడుగుక్రింద మరోవైపు జటోపానం భూజాన మోస్తూ ప్రసాదాలను తీసుకెళ్ళడం భక్తిభావాన్ని చాటింది. భారీ వర్షాలతో మలయప్పస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపు కూడా ఇలా జటోపానం నడుమ సాగడం విశేషం.

## అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందడుగు

### - ప్రజలకు సుపరిపాలన దిశగా సిఎం పాలన



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోఅభివృద్ధిలో ముందంజలో ఉందని, ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని ఎంఎల్ఎ ఘంటా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు వేడుకున్నట్లు ఆయన చెప్పారు. దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. గురువారం ఉదయం అనుచరులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## దంచికొడుతున్న వానలతో తిరుమల ఘాట్‌లో కూలిన బండరాళ్లు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాత వార్తప్రతినిధి:** మళ్ళీ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న జోరు వర్షాలకు తిరుపతి జిల్లాలో ప్రజా జీవనం అతలాకుతలమైంది. ముఖ్యంగా తిరుమలకొండకు చేరుకునే రెండోఘాట్‌రోడ్డుపై హరిణి కుటీరం సమీపంలో కొండచరియలు జారిపడి, చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పెద్దబండ రాళ్ళు జారిపడుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఈదురుగాలులు కూడా విపరీతంగా ఉండటంతో చలి ఎక్కువగా ఉంది. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రెండోఘాట్‌లో తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే భక్తులు జాగ్రత్తగా ప్రయాణించాలని, ఎక్కువ వేగంతో వెళ్ళరాదని విజిలెన్స్ అధికారులు అలిపిరి తనిఖీ కేంద్రంలో హెచ్చరిస్తున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఘాట్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఆర్టీసి బస్సు, కొన్ని యాత్రికుల వాహనాలు ఘాట్‌లో ప్రయాణించే సమయంలో బండరాయి పడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. వెంటనే జారిపడిన బండరాయిని తప్పించి వాహనాలను క్రమబద్ధీకరించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి, ఆర్డీఓ స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శుభం బన్సల్ రెవెన్యూ ,పోలీసు అధికారులను సమన్వయం చేసుకుని పర్యవేక్షణ చేస్తున్నారు.

# విజయవాడలో 17న పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు : మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ,డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడలోడిశెంబర్ 17న పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండవ రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హోటల్ వివంతలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను కూలంకషంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. తమ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే కాన్ క్లేవ్ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. కాన్ క్లేవ్ కు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ (పీ4 విధానం) అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్,నివేదిక తయారు చేసుకోవాలన్నారు.

# తిరుమలలో మళ్లీ జోరువానలు

## - జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు - తిరుమలఘాట్‌లో జారిన కొండరాళ్లు

## - గోగర్భం, పాపవినాశనం డ్యామ్‌గేట్లు ఎత్తివేత

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లాలో మళ్ళీ జోరువానలు కురుస్తున్నాయి. బుధవారం రాత్రి నుండి ఎడతెరపిలేకుండా భారీగా కురుస్తున్న వర్షాలకు తిరుమల,తిరుపతిజిల్లావ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. తిరుమల రెండోఘాట్‌లో 41వ మలుపు హరిణి కుటీరం సమీపంలో గురువారం మధ్యాహ్నం కొండల్లోంచి పెద్దబండరాయి జారిరోడ్డుపై పడింది. దీనికి తోడు భారీ వృక్షాలు ,మట్టి కొట్టుకురావడంతో ఘాట్‌లో తిరుమలకు వచ్చే రోడ్డుపై వాహనాలు స్తంభించిపోయాయి. తిరుమలలో గోగర్భమ్ డ్యామ్, పాపవినాశనం జలాశయాలకు భారీ వరదనీరు చేరడంతో పూర్తిగా నిండిపోయి నీరు వెలుపలకు రావడంతో గేట్లను తెరచి నీటిని విడుదల చేశారు. తిరుమలలో కుండపోత వాన కురుస్తుండటంతో ముందుజాగ్రత్తగా పాపవినాశనం,శ్రీవారి పాదాల మార్గాలను తాత్కాలికంగా మూసి వేశారు. తిరుపతి జిల్లాలో తిరుపతి నగరంలోని అనేక కాలనీలు జలమయమయ్యాయి. నగరంలోని ప్రధానమార్గమైన ఏఐఆర్‌బైపాస్ మార్గం, లక్ష్మీపురంకూడలి, తిరుచానూరు మార్గం,రేణిగుంట, కరకం బాడి, మంగళం, శ్రీనివాసపురం, వడమాలపేట, ఏర్పేడు, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో అనేక మార్గాల్లో వరదనీరు చేరడంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. తిరుపతిలో కపిలతీర్థం జలపాతం, మాల్వాడిగుండం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తిరుపతి జిల్లాలో గురూవారం ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 78.3మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తిరుపతిలో 63మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా రూరల్‌లో 69,రేణిగుంట 88.6,బిఎన్‌కండ్రిగలో 162.6,శ్రీకాళహస్తిలో 91,సత్యవేడులో 88.4మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.



తిరుపతిలోని ఏఐఆర్ బైపాస్‌లో రోడ్డుపై వరదనీటితో మునిగిన ఆటోలు

# ఎంఎస్ఎంఇ రంగంలో 80 శాతం ఉద్యోగాల కల్పన

## - మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ మంత్రి లోకేష్



**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తుందని మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖామంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో ఆయన మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టాలి పోటీ పడుతూ పనిచేయాలి అప్పుడే పెట్టుబడులు పెరుగుతాయి..పెట్టుబడులు ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో మనం ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుండాలి. పెద్ద పెద్ద పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటాం.కానీ జిల్లాల్లో ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్న వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు.20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎంఎస్ఎంఈ రంగంలో 80 శాతం ఉద్యోగాలు కల్పించవచ్చు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలకు వచ్చే పెట్టుబడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వేగంగా అనుమతులు వచ్చేలా చూడాలి. నెలలు, సంవత్సరాలు అంటూ కాలయాపన జరగకూడదు. రోజుల్లోనే పనులు జరిగిపోవాలి. మనం ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించిన ఇతర రాష్ట్రాలకు పెట్టుబడులు తరలిపోతాయి. స్పీడ్ ఆఫ్ బిసినెస్ కు కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని వెల్లడించారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బీపీసీఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని చంద్రబాబు తెలిపారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలను ఎన్యూమరేషన్ చేయించే పని త్వరితగతిన పూర్తి కావాలని ఆదేశించారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని చంద్రబాబు వెల్లడించారు. ఈ క్రమంలోనే 20 లక్షల ఉద్యోగాల కల్పనపై కేబినెట్ సబ్ కమిటీ కూడా వేశారని మంత్రి లోకేశ్ తెలిపారు.

# ఇంద్రకీలాద్రిలో కలశజ్యోతుల ఉత్సవ ఏర్పాట్లు - ఇఒ పరిశీలన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 12, ప్రభాత'వార్త' :** ఈనెల 14 వ తేదీన విజయవాడ సత్యనారాయణపురం లోని శ్రీ శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) వద్ద ప్రారంభమయ్యే కలశజ్యోతుల ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను ఇఒ కెఎస్ రామారావు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తి చేయాలని ఇఒ కెఎస్ రామారావు అధికారులకు ఆదేశాలిచ్చారు. దుర్గమ్మవారి ప్రచార రథానికి భక్తులు నీరాజనాలు పలికారు. గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా ఆయా పల్లెలకు చెందిన భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు. బిటివాడ గ్రామం, సహా పలు గ్రామాల్లో అమ్మవారి ప్రచారరథం భక్తులకు సమాచారం అందిస్తూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవాల్లో ఆయా గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కోలాటాలు, డప్పులతో గ్రామ ఉత్సవంలో పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు నృత్య ప్రదర్శనలు, కోలాటం తో నీరాజనాలర్పించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వున్న శ్రీ దక్షిణామూర్తి వారికి గురువారం అభిషేకం నిర్వహించి పూజాదికాలు జరిపారు. దూప , దీప నైవేద్యాలు సమర్పించారు. దుర్గమ్మవారిని గురువారం కీర్తిచక్ర అవార్డు గ్రహీత మేజర్ రాంగోపాల్ నాయుడు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి



కీర్తిచక్ర మేజర్ రాంగోపాల్‌నాయుడుకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లను చేసిన అనంతరం వారికి శ్రీ దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలనుఅందించారు.

# వేతనాలు పెంచాలని గిరిజన సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల ఆందోళన

**విజయవాడ, డిసెంబర్ 12, ప్రభాత'వార్త' :** తమకు వేతనాలు పెంచాలని, కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలంటూ ఏపి గిరిజన సంక్షేమ గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యాచరణ లేఖను విడుదల చేశారు. 191 పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ టీచర్లు గత నెలరోజులుగా సమస్య పరిష్కారినికి సమ్మె చేస్తున్న వారు గురువారం ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని, వేతనాలు పెంచాలని, ఇతర విభాగాల్లో మాదిరి 12నెలల వేతనాలు ఇవ్వాలని గతనెల 16 నుండి సమ్మె చేస్తున్న వీరికి స్టేట్‌గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జెఎసి ఛైర్మన్ ఏవి నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేస్తున్న వీరిని గత ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ పద్ధతిలోకి మార్చిందని, ప్రస్తుత ప్రభుత్వం జోక్యం చేసుకుని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలని, వేతనలు పెంచాలని, మెగా డిఎస్‌సి నుండి మినహాయింపునిచ్చి అందరికిఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గిరిజన ప్రజాసమాఖ్య అధ్యక్షుఉ కె రాజునాయక్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు లు కూడా వీరికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ గురుకులాల ఔట్‌సోర్సింగ్ టీచర్స్ అండ్‌లెక్చరర్స్ యూనియయన్



ఆందోళన చేస్తున్న గిరిజన గురుకుల అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు

అధ్యక్షులు లక్ష్మినాయక్, ప్రదాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్, కార్యనిర్వహక అధ్యక్షులు ఎన్ సునీతలు మాట్లాడుతూ ఈనెల 14 నుండి తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరం : సిఎం చంద్రబాబు నాయుడు

## - 15వ ఆర్థిక సంఘం, సీనరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలి - డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

**విజయవాడ.డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతిధి:** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉపాధి నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించాలి.100 రోజుల పనులు పూర్తి చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు వస్తాయి. వాటితో వేగవంతంగా పనులు పూర్తి చేయొచ్చు. 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల చేశాం. మరో రూ.1100 కోట్లు త్వరలో విడుదల కానున్నాయి.జిల్లా కలెక్టరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 80వేల కి.మీ లు గ్రామీణ రహదార్లు ఉన్నాయి,వాటిని మేజర్ పంచాయితీ రోడ్లు అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో అంతర్గత రహదారులు అభివృద్ధి సంతృప్తికరంగా ఉందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటింటా చెత్త సేకరణ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం పంచాయితీల బాధ్యత. 15వ ఆర్థిక సంఘం, సీనరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలని సియం చంద్రబాబు కలెక్టర్లుకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఈ ప్రభుత్వంలో ఆ పనులన్నీ పూర్తిగా మొదలు పెట్టాం. డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి సుమారు 30 ఏళ్ళుగా ఉద్యాన పంటల ఉత్పత్తిని 15 పెంచాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం3 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం, లక్ష ఎకరాలలో ఉద్యాన పంటల సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం.35,000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు 29 ఫలితాలు హార్టికల్చర్‌లో ఆధునిక సాంకేతికత వాడకంతో మెరుగైన ఫలితాలు నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, సరఫరా సూక్ష్మ సేద్యం కోసం బడ్జెట్ పెంపు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణలో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఆక్వా కల్చర్, లైవ్ స్టాక్ దృష్టి పెట్టాలి పంటలకు తెగుళ్లు రాకుండా నివారణ చర్యలు జీరో వేస్ట్ లక్ష్యం కేంద్ర ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. హార్టికల్చర్ ఉన్న జిల్లాల్లో కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు మరింత పెంచాలి

ఉద్యానవన శాఖపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యం పంటలకు తెగుళ్ళు రాకుండా చూడడం ప్రధాన లక్ష్యం కేంద్ర ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయాలి వ్యవసాయ సహకార

సంఘాలను బలోపేతం చేయాలి సూక్ష్మసేద్యంలో మొదటి స్థానాల్లో చిత్తూరు, అనంతపురం జిల్లాలు హార్టికల్చర్‌లో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం రాష్ట్రంలో మొత్తం 15.62 లక్షల హెక్టార్లలో వరి పంటను సాగు చేస్తున్నారు.



# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యం

## - చంద్రబాబునాయుడు

**విజయవాడ,డిసెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు.జిల్లా కలెక్టర్లు సమావేశంలో మధ్యాహ్నం ఆయన మాట్లాడుతూ పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూ

### - పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అధికారులు, కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదు

డదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు. గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అనుకూల వాతావరణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.

జిల్లాల్లో పరిశ్రమలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఇళ్లపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కృషిచేయాలి

## - రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** ఎస్సీ,ఎస్టీ ప్రాంతాల్లో ఇళ్ళపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి_కి జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని రాష్ట్ర విభజన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. నేషనల్ పోర్టల్ ద్వారా ఏపిఈపిడీసీఎల్, ఏపిసిపిడిసిఎల్,ఏపిఎస్పీ డిసిఎల్ కింద 6.39లక్షల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వీరిలో 77.09వేల మంది దరఖాస్తు చేసుకున్నారు.వీటిలో 6.5వేల ఇన్‌స్టలేషన్లు పూర్తయ్యాయి.మొత్తం లోడ్ 24,339 కిలోవాట్స్ ఈ పథకం ద్వారా కేంద్రం ఒక్కో కిలో వాట్‌కు రూ.30వేలు,రెండు కిలోవాట్లకు రూ.60వేలు,3కిలోవాట్లకు రూ.78వేలు రాయితీ ఇస్తుంది.జిల్లా కలెక్టర్లు ఈ పథకం పై ప్రజల్లో అవగాహన కలి ్పంచి రిజిస్ట్రేషన్లు, ఇన్‌స్టలేషన్లు పెరిగేలా చూడాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే జిల్లా విద్యుత్ కమిటీలను నోటిఫై చేసింది.జిల్లాల్లో విద్యుత్‌సరఫరా,మౌలిక సదుపాయాల సమగ్రాభివృద్ధిని సమీక్షించడానికి సమన్వయం చేయడానికి కమీటీలు కనీసం మూడు నెలలకు ఒకసారి జిల్లా కేంద్ర కార్యాలయంలో కాలానుగుణంగా సమావేశమవ్వాలి.జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షాసమావేశాలు నిర్వహించి సకాలంలో మినిట్స్ జారీ చేయాలి. రిలయన్స్ సంస్థ పెట్టుబడులకు వ ు ం ద ు ం క ు వచి ్చంది.మూలధన సబ్సిడీ సిబిజి ప్లాంట్ ఫిక్ ్డ్ క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్ పై 20శాతం కేపిటల్ సబ్సిడీ గరిష్టానికి లోబడి ఉంటుంది. విదు ్యత్ డ్యూటీ సిఓడి నుంచి 5సంవత్సరాల కాలానికి సిబిజి ఉత్పత్తి కోసం వినియోగించే విద్యుద్‌కు 100శాతం విద్యుత్ డ్యూటీ రియింబర్స్‌మెంట్.ఏపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ప్రకారం సిబిజి ప్లాంట్‌లను ఏర్పాటు చేయ డానికి ఎకరాకు ఏడాదికి రూ.15వేలు లీజు చొప్పున వ్యర్థ భూములను కేటాయించాలి. కలెక్టర్లు మాదగ్గర ఈ భూములన్నాయని ముందుకువస్తే చాలా సంతోషం. 1000మెగావాట్ల సామర్థ్యంతో ప్రకాశం జిల్లా దొనకొండలో 1000మెగావాట్ల సామర్థ్యంతో ప్రకాశం జిల్లా సిఎస్ పురంలో, 500మెగావాట్ల సామర్థ్యంతో శ్రీసత్యసాయి జిల్లా ఎన్.పి.కుంటలో, 1000మెగావాట్ల సామర్థ్యంతో శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో సోలార్ పార్కుల ఏర్పాటు .ఏపి ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీ



కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్

2024ప్రకారం ఇప్పటికే ఉన్న హైవే కనెక్టివిటీతో పాటు రామాయపట్నం పోర్ట్ కి సులభంగా యాక్సెస్ జరిగేలా తగినభూమిని గుర్తించాలి. వర్షపునీరు నిలిచింది. భక్తులు ఆలయంలోపలకు ,దర్శనానంతరం వెలుపలకు రావడానికి ఇబ్బందులు తప్పడంలేదు. బుధవారం మధ్యాహ్నం నుండి గురువారం సాయంత్రం వరకు తిరుమలలోనే 30సెంటీమీటర్లు వర్షం కురిసింది. ఆకాశగంగ, కుమారధార,పసుపుధార జలాశయాలు పూర్తి సామర్థ్యంతో నిండిపోయాయి.

# స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,డిసెంబరు 12,ప్రభాతవార్త** విజయవాడ,ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు ఉదయం 10.30 గంటలకు జరిగే స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమం సందర్భంగా విజయవాడ వెలుపల,నగరంలో ట్రాఫిక్ మళ్ళింపులు,కార్యక్రమానికి వివిధ జిల్లాల నునండి వచ్చే వాహనాలకు మార్గాలు,పార్కింగ్ ప్రదేశాలను కల్పించినట్లు సిపి రాజశేఖరబాబు స్పష్టం చేశారు. విజయవాడ వెలుపల భారీ,మధ్య తరహా రవాణా వాహనాలు నేటి ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు మళ్ళించబడతాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి విశాఖ,విశఖ నుండి హైదరాబాద్ వైపుకు బారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,మైలవరం,నూజివీడు,హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

విశాఖ నుండి చెన్నై,చెన్నై నుండి విశాఖ వైపుకు భారీ,మధ్య తరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు: +హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ,పామ ర్రు, అవనిగడ్డ,రేపల్లె,బాపట్ల,చీరాల,త్రోవగుంట,ఒంగో లు జిల్లా మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయి

గుంటూరు నుండి విశాఖ,విశాఖ నుండి గుంటూరు వైపుకు భారీ,మధ్య తరమా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+గుంటూరు నుండి విశాఖపట్నం వెళ్ళే వాహనాలను బుడంపాడు వద్ద తెనాలి, వేమూరు,కొల్లూరు,వెల్లటూరు జంక్షన్,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయి.

చెన్నై నుండి హైదరాబాద్,హైదరాబాద్ నుండి చెన్నై వైపుకు భారీ,మధ్యతరహా రవాణా వాహనాల రాకపోకల మళ్ళింపులు:

+చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు వెళ్ళే వాహనాలు మేదరమెట్ల,అద్దంకి, పిడుగురాళ్ళ,నడికుడి,మిర్యాలగూడ,నల్గొండ,నారె ్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు ఇరువైపులా వెళ్ళాలని పేర్కొన్నారు విజయవాడలో వాహనాలు,ఆర్టీసి బస్సుల రాకపోకల మళ్ళింపులు:

+విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగు,గుణదల,పడవల రేడు,బిఆర్టీఎస్ రోడ్డు,జియస్‌రాజు రోడ్డు,ఏలూరు లాకులు,పాత గవర్నమెంటు ఆస్పత్రి రోడ్డు,పిసిఆర్ జంక్షన్,పియన్‌బియస్‌కు వెళ్ళాలని తెలిపారు.

+మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు ఆటోనగర్ గేడు,బెంజిసర్కిలు, మహానాడు, రామవరప్పాడు,ఏలూరు రోడ్డు,గుణదల,చ ుట్టుగుంట,దీప్తి జంక్షన్,అప్సర జంక్షన్,పిసిఆర్,ప ియన్‌బియస్‌కు వెళా ్లలని తెలిపారు.

+పియన్‌బియస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు,పిసిఆర్ జంక్షన్,ఆర్‌టిసి జంక్షన్,చల్లపల్లి బ ం గ్లా , వ ి న ు వ ా న్ ే ప ట , ఏ ల ూ ర ు లాకులు,జియస్‌రాజు రోడ్డు,బిఆర్టీఎస్ రోడ్డు,పడవలరేవు జంక్షన్, గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలని తెలిపారు.

+పియన్‌బియస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ఆర్‌టిసి వై జంక్షన్,చల్లపల్లి బంగ్లా,విజయాటాకీస్,దీప్తి జంక్షన్,చుట్టుగుంట,మాచవరం,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,పడవల రేవు,ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలి.

+బెంజి సర్కిల నుండి బందరు రోడ్డు మీదుగా పిసిఆర్ వైపుకు వెళ్ళే సిటీ బస్సులుఎ బెంజి సర్కిల్ నుండి మహానాడు, రామవరప్పాడు,ఏలూరు రోడ్డు,గుణదల, చుట్టుగుంట,దీప్తి జంక్షన్,అప్సర జంక్షన్,పిసిఆర్, పియన్‌బియన్‌కు వెళ్ళాలని, బందరు రోడ్డు పై ఆర్టీసి బస్సులు,ఆటోలు ఉదయం 7 గంటల నుండిసాయంత్రం 8 గంటల వరకు అనుమతించబడవని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడలు నిర్వహిస్తాం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ త్వరలోనే ఎమ్మెల్యేలకు స్టడీ టూర్లు: మండలి ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి ముగిసిన 2 రోజుల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల శిక్షణా కార్యక్రమాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 12:** శాసనసభ్యులకు క్రీడలు నిర్వహించడం, స్టడీ టూర్ లకు పంపడం వంటి కార్యక్రమాలు జరుపుతామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శాసనసభ కార్య విధానం, కార్యక్రమ నిర్వహణ నియమావళిపై ఎమ్మె ల్సీలు, ఎమ్మెల్యేలకు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల అవగాహన సదస్సు ముగింపు కార్య క్రమం గురువారం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి అధికారికంగా శాసన పరిషత్తు, శాసనసభ సభ్యులకు ఇలాంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శాసన వ్యవహారాలు తెలుసుకోవాలనే ఆసక్తితో సభ్యులు హాజరయ్యారు. చాలా సంతోషం.ఈ రెండు రోజుల ఓరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా శాసన పరిషత్తు, శాసనసభలలో హక్కులు, బాధ్యతలు తెలుసుకు న్నారని తెలిపారు.మనం ఎంత థియరీ నేర్చుకున్నా దానిని ప్రాక్టికల్ గా ఇంప్లిమెంట్ చేస్తేనే దానికి విలువ, నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. తెలుసుకున్న విషయాలను వచ్చే సమావేశాలలో అమలు చేయడం ద్వారా సభ్యులకు మంచి పేరు వస్తుంది, గౌరవం పెరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన పిఆర్ఎస్ రీసెర్చ్ ఇనిస్యిటూట్ ఎక్స్‌పర్ట్‌కు ధన్యవాదాలు తెలిపారు.సదస్సు నిర్వాహనకు సహకరించిన ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు ఈ సదస్సును విజయవంతం చేసిన లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన సదస్సులు తరచుగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంప్రదాయనికి నాంది పలికిందని, గతంలో ఎప్పుడు నిర్వహించని విధంగా ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు లేజిస్లేచర్ విధి విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకున్నామన్నారు. ప్రభుత్వం సహకారం అందిస్తే త్వరలోనే అసెంబ్లీ, శాసన మండలి అన్ని కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే స్టడీ టూర్‌లను కూడా ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్, లేజిస్లేచర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు 17 మంది, శాసనసభ సభ్యులు 61 మంది పాల్గొన్నారు.

# కీర్తి సురేష్ వివాహం

తన లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోని తట్టిల్‌ను వివాహం చేసుకుంది కీర్తి. గురువారం గోవా వేదికగా హిందూ సంప్రదాయంలో ఈ వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. ప్రస్తుతం పెళ్లి ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మనోళ్ళదే అసలు డామినేషన్ కీర్తి సురేష్ పసుపు, గ్రీన్ కలర్ కాంబినేషన్ చీర..రవిక ధరించింది. నుదిటిన బాసికం..పాపిడి బొట్టు..మెడలో పూల



మాలలు..తలలో మల్లెపువ్వులు ధరించి ఎంతో అందంగా ముస్తాబైంది. కొత్త పెళ్లి కూతురు కళ్లద్దాలతో ఫోజులివ్వడం ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. ఆ రకమైన బ్లాక్ గ్లాసెస్‌ని కీర్తి కళ్లకు ధరించింది. ఇక పెళ్లి కొడుకు కీర్తి మెడలో మూడు ముళ్ళు వేస్తోన్న దృశ్యం చూడొచ్చు. ఆ సమయంలో కీర్తి భర్త వైపు చూస్తూ ఎంతో సంతోషపడుతుంది. మూడు ముళ్ళ వేసిన అనంతరం భర్త ఆంటోనీ తట్టల్ కీర్తి నుదిటిన ప్రేమతో ముద్దాడారు. పెళ్లికూతురు.. పెళ్లి కొడుకులను పక్క పక్కనే కూర్చోబెట్టి పంతులు పెళ్లి క్రతవుకు సంబంధించిన పూజలు చేయించడంచూడొచ్చు. ఇక వివాహం అనంతరం కొత్త జంట మధ్యలోకి కీర్తి అమితంగా ఇష్టపడే మూగజీవి కుక్క పిల్లను చూడొచ్చు. దంపతులిద్దరు ఆ కుక్క పిల్లను ముద్దాడుతు ఫోటోలు దిగారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# 'అఖండ 2: తాండవం' రెగ్యులర్ షూట్ ప్రారంభం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఇది వారి మునుపటి స్మాష్ హిట్ ఖిఅఖండఖి కు ఇది సీక్వెల్, మరింత హై ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాను ప్రామిస్ చేస్తోంది. ఎం తేజస్విని నందమూరి సమర్పణలో ప్రతిష్టాత్మక 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే ఘనంగా లాంచ్ అయిన మూవీ, బాలకృష్ణ డే వన్ జాయిన్ కావడంతో అఖండ 2 రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. బోయపాటి తనదైన స్టయిల్‌లో బ్రెత్ టేకింగ్ ఫైట్ సీక్వెన్స్‌తో షూటింగ్‌ను ప్రారంభించారు. ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్ లక్ష్మణ్ ఈ ఫైట్ సీక్వెన్స్‌ని సూపర్ వైజ్ చేస్తున్నారు. హైదరా బాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ లాంచింగ్ ఈవెంట్ నుంచి గ్రిప్పింగ్ మూమెంట్‌ను ప్రజెంట్ చేస్తూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఈ నేల అసురుడిది కాదు రా.. ఈశ్వరుడిది.. పరమేశ్వరుడిది..కాదని తాకితే జరిగేది తాండవం.. అఖండ తాండవం.. అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌ని చెప్పారు బాలకృష్ణ. థమన్ కంపోజ్ చేసిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ద్వారా సీన్ ఇంటన్సిటీ మరింత పెంచింది, మ్యూజిక్ ఎడిషినల్ ఎనర్జీ, ఎక్స్‌యిట్మెంట్‌ని యాడ్ చేసింది. దసరాకి సెప్టెంబర్ 25, 2025న సినిమా విడుదలవుతుందని వీడియో ద్వారా రివిల్ చేశారు. ఈ చిత్రంలో స్టార్ తారాగణం ఉంది, మిగతా నటీనటులను త్వరలో రివిల్ చేయనున్నారు. ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు వున్నాయి. అంచనాలకు తగ్గట్టుగానే డైరెక్టర్ బోయపాటి శ్రీను అఖండ 2ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్‌తో సహా అత్యున్నత సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. బాలకృష్ణ, బోయపాటి శ్రీను ఇద్దరికీ మేడిన్ పాన్ ఇండియా మూవీ



అఖండ 2 ఇండియా అంతటా విడుదల కానుంది. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్, డీవోపీ: సి.రాంప్రసాద్, సంతోష్ డి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్ పీఆర్వో: వంశీ శేఖర్. మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'వారధి' మూవీకి సెన్సార్ పూర్తి

తెలుగు తెరపైకి మరో యూత్ ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్‌పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, అనిల్ ఆర్కా విహారికా చౌదరి హీరో హీరోయిన్లుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ వారధి. తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీ కృష్ణ మాట్లాడుతూ, ఈ కథ యూత్‌ను ఎట్రాక్ట్ లవ్, రొమాన్స్, థ్రిల్లర్ ఉండటంతో అందరిని ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులందరికీ నచ్చే కథను అందించామనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సినిమా సాంకేతిక నిపుణుల కృషి, కథా కథనాల ప్రత్యేకత, నటీనటుల అభినయం చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని చిత్ర యూనిట్ పేర్కొంది. ఖివారధిఖిలో ప్రేమ, భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను కలిపి ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేశారు. వారధి సినిమా ఈ తరానికి స్పెషల్ ట్రీట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. సమర్పణ: వెబ్బీయార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, బ్యానర్: రాధాకృష్ణ ఆర్ట్స్ జానర్:ప్రేమ, రొమాన్స్, థ్రిల్లర్, డ్రామా.

# 'స్వయంభూ' న్యూ పోస్టర్ రిలీజ్

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ స్వయంభూ. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజండరీ వారియర్‌గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్‌క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. తాజాగా నభా నటేష్‌కు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె క్యారెక్టర్‌ని సుందర వల్లిగా పరిచయం చేస్తూ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. నభా నటేష్ న్యూ పోస్టర్‌లో రాయల్ ట్రెడిషనల్ లుక్‌లో బ్యూటీఫుల్‌గా కనిపించారు. సుందర వల్లి పాత్రలో సాఫ్ట్ అండ్ ఛార్మింగ్ స్టైల్‌తో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ



చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్‌డిజైనర్. తారాగణం: నిఖిల్, సంయుక్త, నభా నటేష్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి, నిర్మాతలు: భువన్, శ్రీకర్, బ్యానర్: పిక్సెల్ స్టూడియోస్, సమర్పణ: ఠాగూర్ మధూ సంగీతం: రవి బస్రూర్, డీవోపీ: కెకెసెంథిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాకరన్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జిటి ఆనంద్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



రష్మిక నయా లుక్

# కొత్త సినిమా కోసం మేకోవర్‌లోకి 'కిరణ్ అబ్బవరం'

ఈ దీపావళికి క సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం. పీరియాడిక్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతోపాటు మలయాళంలోనూ మంచి వసూళ్లు సాధించింది. క సినిమా ఘనవిజయం ఇచ్చిన ఉత్సాహంలో ఆయన తన కొత్త సినిమాకు సిద్ధమవుతున్నారు. కేఏ 10 వర్కింగ్ టైటిల్ పెట్టుకున్న ఈ సినిమా వివరాలు త్వరలో



మేకర్స్ వెల్లడించనున్నారు. కిరణ్ అబ్బవరం తన కొత్తసినిమా కోసం స్టైలిష్ మేకో వర్‌లోకి మారిపోయారు. ఆయన కొత్త లుక్స్‌తో ఉన్న ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ట్రిమ్ కట్ హెయిర్‌తో కళ్లద్దాలు పెట్టుకున్న కిరణ్ అబ్బవరం కొత్తగా కనిపిస్తున్నారు.

# 'ఫియర్' ప్రీ రిలీజ్ ఈవెంట్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయమీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డ్స్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఫియర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ ఐ ఆండ్రూ మాట్లాడుతూ హరిత ఫియర్ కథ చెప్పినప్పుడే ఈ సినిమాకు చాలా అవార్డ్స్ వస్తాయని ఆమెతో అన్నాను. ఈ చిత్రాన్ని ఎక్కడా కొత్త డైరెక్టర్ చేసినట్లు రూపొందించలేదు. ఫియర్ సినిమాకు పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. కోరుకుంటున్నా అన్నారు. నటుడు అమీన్ మాట్లాడుతూ హరిత నాకు ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ ఇచ్చి ఎంకరేజ్ చేశారు. ఆమె ఒక ట్రూ లీడర్. మా టీమ్‌ను కంఫర్ట్‌గా లీడ్ చేశారు. ఈ నెల 14న థియేటర్స్‌లో ఫియర్ మూవీ చూసేందుకు కలుద్దాం అన్నారు. నటుడు అనురాగ్ చింటు మాట్లాడుతూ నేను గతంలో అభి, హరిత చేసిన లక్కీ లక్ష్మణ్ మూవీలో నటించాను. ఇప్పుడు మళ్లీ ఫియర్ సినిమాలో అవకాశం ఇచ్చారు అన్నారు. నటుడు అప్పాజీ అంబరీష్ మాట్లాడుతూ, ఫియర్ సినిమాలో నటించేప్పుడు హరిత మమ్మల్ని



ఫ్యామిలీ మెంబర్స్ లా చూసుకున్నారు. మనలో ప్రతి ఒక్క రికీ ఏదో ఒక భయం ఉంటుంది. ఆ భయాన్ని ఎలా అధిగమించాం అనేది గొప్ప విషయం. అలాంటి ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ ఈ చిత్రం లో చూస్తారు అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడు తూ, హరిత, అభి గతంలో లక్కీలక్ష్మణ్ అనే సినిమా చేశారు. అప్పటినుంచి వాళ్లనుచూస్తున్నా అన్నారు. నటుడు షానీ మాట్లాడుతూ లక్కీలక్ష్మణ్ సినిమా కంప్లీట్ అవగానే హరిత, అభి ఫియర్ సినిమా స్టార్ట్ చేశారు. లక్కీ లక్ష్మణ్ తర్వాత వెంటనే ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఏంటి అనేది స్క్రీన్ మీదే చూడాలి. ఒక మంచి చిత్రంగా ఫియర్ పేరు తెచ్చుకుంటుంది అన్నారు. హీరో సొహైల్ మాట్లాడుతూ హరిత, అభితో లక్కీ లక్ష్మణ్ మూవీచేశాను. వీళ్లిద్దరూ చాలా జెన్యూన్ పర్సన్స్, సినిమా కోసం ధైర్యంగా అడుగు వేస్తారు. మనం లవ్ స్టోరీస్, థ్రిల్లర్స్, హారర్ మూవీస్ చూసి ఉంటాం. కానీ ఫియర్ సినిమాలో లవ్ స్టోరీతోపాటు థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్ కలిసిన ఒక కొత్త తరహా స్క్రీన్‌ప్లే ఉంటుంది. ఇలాంటి స్క్రిప్ట్ స్కీన్‌ప్లేతో తెలుగులో మూవీ రాలేదని చెప్ప గలను. ఫియర్ కంటెంట్ చాలా బాగుం ది. వేదిక పర్ ఫార్మెన్స్, అనూప్ మ్యూజిక్, ఆండ్రూ విజువల్స్ ఇవన్నీ హైలైట్ అవుతాయి. ఈ సినిమా తప్పకుండా థియే టర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు.

# ఈ నెల 20న 'యుఐ ది మూవీ'

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్ 'యుఐ ది' మూవీ చిత్రంతో రాబోతున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహా నిర్మాత. రీసెంట్‌గా రిలీజ్ చేసిన వార్నర్ వీడియో ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. తాజాగా యుఐ ది మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. ఉపేంద్ర మిషన్ గన్‌తో డైనమిక్‌గా నిలుచున్న సెన్సార్ సర్టిఫికేట్ పోస్టర్ అదిరిపోయింది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గారిలీజ్ చేయనున్నారు. చాలా గ్యాప్ తర్వాత ఉపేంద్ర దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు వున్నాయి. లహరి ఫిల్మ్స్, వీనస్ ఎంటర్ టైనర్స్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మించారు. విజువల్‌గా, టెక్నికల్‌గా సినిమా అత్యున్నతంగా వుండబోతోంది. ఇప్పటివరకూ రిలీజ్ చేసిన ప్రతి ప్రమోషనల్ మెటిరియల్ సినిమాపై అంచనాలని పెంచింది. ట్రోల్, చీప్ సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ అయ్యాయి. రీసెంట్‌గా రిలీజైన వార్నర్ వీడియో నేషనల్ వైడ్ వైరల్ అయ్యింది. ఈ చిత్రంలో రీష్మా నానయ్య, మురళీ శర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య, సాధు కోకిల, మురళీ కృష్ణ, ఇంద్రజిత్ లంకేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. హెచ్‌సి వేణుగోపాల్ డీవోపీ కాగా, ఆర్ట్ డైరెక్షన్ శివ కుమార్ జె (కెజిఎఫ్1 అండ్ 2 ఫేమ్), విఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ (విక్రాంత్ రోనా ఫేమ్) పర్యవేక్షి స్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 20, 2024న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.



# 'విడుదల 2' విడుదలకు రెడీ

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన విడుదల 1 చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం విడుదల2. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు ఈ చిత్రం తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి ఇటీవల చెన్నయ్‌లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం విశేషాలను తెలియజేయడానికి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు నిర్మాత. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రయిలర్‌తో పాటు పాటల్లో కూడా మంచి టెంపో ఉంది. ఈ చిత్ర కథాంశాన్ని చెప్పాలంటే.. పరిపాలకుల అహంకారానికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే విడుదల2. ఈ చిత్రం తమిళ చిత్రం కాదు. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఈ చిత్రంలో పెరుమాళ్ పాత్రకు సేతుపతి నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భుతం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం ఆయన పేరు మరింత పెరుగుతుంది. ఏడుసార్లు నేషనల్ అవార్డు అందుకున్న వెట్రీమారన్ దర్శకత్వ ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అగ్ర హీరోలందరూ ఆయన దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. ఇక ఈ చిత్రానికి మ్యాస్ట్రో ఇళయరాజా ప్రళయం లాంటి సంగీతాన్ని అందించారు. ఇక విజయ్, వెట్రిమారన్, ఇళయరాజా ఇలాంటి కాంబినేషన్‌లో సినిమా అంటే ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ చిత్రంలో పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమాకూర్చాడు, మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవుతుంది. విజయ్, మంజు వారియర్ మధ్య ఎమోషన్స్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ సన్నివేశాలు అందర్ని కంటతడిపెట్టిస్తాయి. డిసెంబర్ 20న తెలుగు, తమిళ భాషల్లో ఏక కాలంలో విడుదల కానున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దర్శకుడు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకులను మరో ప్రపంచానికి తీసుకవెళుతుంది. తప్పకుండా ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా మంచి విజయాన్ని సాధిస్తుంది అన్నారు. విడుదల2



లాంటి గొప్ప సినిమాని చింతపల్లి రామారావు తెలుగు ప్రేక్షకులను అందించడం ఆనందంగా ఉందని, ఈ చిత్రం ఆయనకు ఘనవిజయం అందిస్తుందని నిర్మాతలు సుబ్బారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, డీఎస్‌రావులు ఆకాంక్షించారు. విజయ్ సేతుపతి, మంజు వారియర్, సూరి, భవాని శ్రీ, గౌతమ్ వాసు దేవ్ మీనన్, సూర్య సేతుపతి, అనురాగ్ కశ్యప్,రాజీవ్ మీనన్, ఇలవరసు, బాలాజీ శక్తివేల్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: ఇళయరాజా, డి ఓ పి: వేల్ రాజ్, ఎడిటింగ్: ఆర్ రామర్, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మధూరి మధు.

# ఫ్రిజ్‌లో ఎన్ని రోజులు పెట్టవచ్చు ?



ఫ్రిజ్‌లో పెడితే పదార్థాలు పాడైపోవు అనుకుంటారు చాలామంది. కానీ వాటికీ ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. అంతేకాదు. అవి చూడ్డానికి, రుచికి బాగానే ఉంటాయి. కానీ మన ఆరోగ్యాన్ని పాడు చేసే బ్యాక్టీరియా వాటిలో అభివృద్ధి చెందుతుంది అంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ పదార్థం ఎప్పుడు ఫ్రిజ్‌లో పెట్టాలి? ఎన్ని రోజులు ఉంచాలి? తెలుసుకుందాం..

✦ ఏ కాలంలోనైనా ఫ్రిజ్‌లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల ఫారన్‌హీట్ (4.4 డిగ్రీల సెల్సియస్)కు మించకుండా చూసుకోవాలి.

✦. పాలు, పాల పదార్థాలు, మాంసం, కోడిగుడ్లు, చేపలు.. వంటి త్వరగా పాడైపోయే పదార్థాలు బయటి నుంచితెచ్చిన రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఒకవేళ బయట ఉష్ణోగ్రత 90 డిగ్రీల ఫారన్‌హీట్ (32.2 డిగ్రీల సెల్సియస్) కంటే ఎక్కువగా ఉన్నట్లయితే తెచ్చిన గంటలోపే ఈ పదార్థాల్ని ఫ్రిజ్‌లో పెట్టాలి.

✦ గడ్డకటిని పదార్థాలను కిచెన్ ప్లాట్ ఫామ్, టేబుల్‌పై పెట్టి వాటంతటవే కరిగిపోతాయి అని వదిలేయడం మంచిది కాదు. ఎందుకంటే గది ఉష్ణోగ్రత వద్దకు చేరేసరికి ఆయా పదార్థాల్లోని బ్యాక్టీరియా రెండింతలవుతుంది. కాబట్టి కౌంటర్ టాప్స్‌పై పెట్టి ఘనీభవించిన పదార్థాల్ని అస్సలు కరిగించకూడదు. నీటిలో/ మైక్రోవేవ్ ఒవెన్‌లో పెట్టి కరిగించడం సురక్షితం.

✦ సూప్స్, ఇతర కూరల్ని 'కాయగూరలు లేదా ఇతర మాంసాహారం కలిపి తయారుచేసినా) మూడు నాలుగు రోజుల వరకు ఫ్రిజ్‌లో నిల్వ చేయచ్చు.

✦. మిగిలిపోయిన ఆహార పదార్థాలు (మాంసం, పౌల్ట్రీ, చికెన్ నగెట్స్/ ప్యాటీస్, పిజ్జా.. వంటివి ఫ్రిజ్‌లో మూడునాలుగు రోజులు ఉంచచ్చు. అలాగని అన్ని పదార్థాలను రోజుల తరబడి ఫ్రీజర్లో పెట్టి ఎప్పుడో వినియోగించడం కరక్ట్ కాదు. అయితే సాధ్యమైనంతవరకు మనం తీసుకునే ఆహార పదార్థాల్ని తాజాగా, పరిశుభ్రంగా, అప్పటికప్పుడు వండుకొని, వేడివేడిగా తీసుకోవడమే మంచిదని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి వీలైనంత వరకు మిగిలిపోయిన అన్ని పదార్థాలనీ ఫ్రిజ్‌లో తోసేయకుండా జాగ్రత్త పడడం మంచిది.

# యూట్యూబ్‌లో నీట్ పాఠాలు చెబుతూ..



చిన్నతనంలోనే డాక్టర్ కావాలని కలలు కంది ఆ అమ్మాయి. అయితే ఆమె కుటుంబంలో, వాళ్ల ఊర్లో అంతకుముందు మెడిసిన్ చేసిన వారెవరూ లేరు. దానికి తోడు ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతమాత్రమే! 'అంత పంతం ఎందుకు? నువ్వు డాక్టర్వి కాలేవు... అన్నారు. ఇరుగుపొరుగు వాళ్లు! అయినా డాక్టర్ కావాలన్నఆమె కలలకు ఇవేవీ అడ్డుపడలేదు. ప్రభుత్వ అయినా కాలేజీ కష్టపడి చదివింది. తల్లిదండ్రుల సహకారం కూడా తోడవడంతో నీటిలో ఉత్తీర్ణురాలై ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. మరి, డాక్టర్ కావడమంటే మాటలు కాదు.. లక్షల కొద్దీ ఫీజు కట్టాల్సి ఉంటుంది. అయినా వెనకడుగు వేయలేదామె.

యూట్యూబర్ రాణిస్తూనే.. అలా సంపాదించిన డబ్బుతో ఎంబీబీఎస్ పూర్తిచేసింది. ప్రస్తుతం తన యూట్యూబ్ ఛానల్ వేదికగా వచ్చే ఏడాది నీట్ పరీక్షకు సిద్ధమవుతోన్న విద్యార్థులకు ఉచితంగా పాఠాలు చెబుతోన్న రక్షి త స్ఫూర్తిదాయక జర్నీ ఇది! 'నీ వల్ల కాదు' అన్నారు! హరియాణాకు చెందిన రక్షి త సింగ్ మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. డాక్టర్ కావాలన్నది ఆమె చిన్ననాటి కల. అయితే వారి కుటుంబంలో కానీ, ఆమె గ్రామంలో కానీ గతంలో ఎంబీబీఎస్ చదివిన వారెవరూ లేరు. దాంతో చుట్టుపక్కల వారు నువ్వు అమ్మాయిని అంత పట్టుదల ఉండకూడదు.. డాక్టర్ కావడం అంత సులభం కాదు.. ఈ చదువు నీ వల్ల కాదు.. అన్నారు. అయినా రక్షి త వాటిని లెక్క చేయలేదు. ప్రభుత్వ కాలేజీలో చదువుకుం టూనే నీట్లో ఉత్తీర్ణత సాధించింది. అయితే వైద్య విద్య పూర్తి చేయాలంటే లక్షల కొద్దీ డబ్బు కావాలి. తన తండ్రి సహాయం చేసినా.. ఆ మొత్తం సరిపోలేదు. అందుకే తాను ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరినప్పట్నుంచే సొంతంగా సంపాదించాలనుకుంది రక్షి త. ఈ కోరికనే ఓ ఇన్‌స్టిట్యూట్‌లో పాఠాలు భోదించేందుకు దరఖాస్తు చేసుకుంది. కానీ, వారి నుంచి తిరస్కరణ ఎదురవడంతో 2030లో తనే సొంతంగా ఓ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించింది. ఈ ఉంటే నీట్ సిలబస్ను ఉచితంగా బోదిస్తోందామె.



**ఉచితంగా పాఠాలు:** యూట్యూబ్ ఛానల్ ప్రారంభించిన మొదట్లో కేవలం నీట్ సన్నద్ధతకు సంబంధించిన ప్రణాళిక మెలకువలను మాత్రమే వీడియో రూపంలో పోస్ట్ చేస్తుంది. అయితే ఆ వీడియోలకు మంచి స్పందన రావడంతో పూర్తి సిలబస్‌కు సంబంధించిన వీడియోలు పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా క్రమంగా ఆదరణ పెంచుకుంటూ పోయిన రక్షి త యూట్యూబ్ ఛానల్‌కు ప్రస్తుతం దాదాపు 13 లక్షల మంది సబ్స్క్రైబర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ వేదికగా వచ్చే ఏడాది నీట్ పరీక్షకు సన్నద్ధమవుతోన్న విద్యార్థులకు ఉచితంగా పాఠాలు బోధిస్తోందామె. లక్షల కొద్దీ డబ్బు సంపాదిస్తోంది. అలాగే ప్రముఖ పుస్తక ప్రచురణ సంస్థ 'ఎడ్యుకార్డ్' బృందంతో కలిసి 2025లో ప్రీవియస్ ఇయర్ క్వశ్చన్స్' పేరుతో పుస్తకం రాసింది. ఈ పుస్తకం విడుదలైన వారం రోజుల్లోనే అమెజాన్‌లో 'బెస్ట్ సెల్లర్ పుస్తకం' గా నిలిచింది. నాలుగేళ్ల పాటు కష్టపడి చదివి.. ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో డాక్టర్‌గా సేవలందిస్తున్న రక్షి త.. ఇటు యూట్యూబర్‌గా రాణిస్తూ, అటు తన పాఠాలు, ఎగ్జామ్ టిప్స్‌తో నీట్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతోంది. నా అమ్మ నాన్నే నా బలం, బలం ఆయనిచ్చిన ప్రోత్సాహమే ప్రస్తుతం నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను సాధిస్తానో లేదోనని సందేహిస్తే నాపై పూర్తి నమ్మకముంచారాయన. ఈ రోజు ఓ డాక్టర్గా అందరితో ప్రశంసలందుకుంటున్నానంటే ఇదంతా నా 'పేరెంట్స్ చలవే' అంటోంది డాక్టరమ్మ. ఓవైపు యూట్యూబర్ గా రాణిస్తూనే.. మరోవైపు ఇన్‌స్టాగ్రామ్లో కూడా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలనూ పంచుకుంటోంది. ఈ ఓసారి 'నా జీవితంలో ఒక రోజు' అంటూ తన లైఫ్ స్టైల్ గురించి చెబుతూ తీసిన వీడియోను పోస్ట్ చేయగా.. దానికి దాదాపు 35 లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. ఉదయాన్నే 5:30కు నా రోజు చేసాడు. ఫ్రెషప్ అయ్యాక ఎడ్యుకేటర్గా కంటెంట్‌కు సంబంధించిన కొన్ని నోట్స్ ని ప్రిపేర్ చేసుకుంటాను. నాకు సొంతంగా ఒక యాప్ ఉంది. అందులో నీట్‌యూజీకి సంబంధించి బయాలజీ తరగతులు బోధిస్తాను. మరో గంట నుంచి గంటన్నర వరకు సమయం తీసుకుంటాను. ఇప్పటికే సమయం 8.00 గంటలు అవుతుంది. ఆ తర్వాత అల్పాహారం తిని ఆసుపత్రికి వెళ్తాను. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ ఉంటుంది. లంచ్ తర్వాత యూట్యూబ్, ఇన్‌స్టా వీడియోలకు సంబంధించి షూటింగ్ చేస్తాను. ఆపై కాసేపు విశ్రాంతి తీసుకొని సాయంత్రం 6:30 నుంచి 7:00 గంటల వరకు మళ్లీ రౌండ్స్‌కు వెళతాను. ఈ బిజీ షెడ్యూల్‌లో ఓ అరగంట పాటు జిమ్కు సమయం కేటాయిస్తా.. వ్యాయామాలే నాలో ఎదురయ్యే ఒత్తిడి ఆందోళనను దూరం చేస్తాయి..“ అని చెబుతోంది యువ దాక్టరమ్మ.

# పెరుగుతో ఇవి వద్దు !



మన నిత్య జీవితంలో పెరుగును చాలా వంటకాల్లో భాగం చేసుకుంటాం. అయితే కొన్ని పదార్థాలతో పెరుగును కలపకపోవడమే మేలంటున్నారు నిపుణులు.

పెరుగుతో తయారుచేసే రైతాలో ఉల్లిపాయలు చాలామందికి అలవాటే అయితే ఈ కాంబినేషన్ అందరికీ పరిషత్తుని నిపుణులు చెబుతున్నారు. పెరుగులో ఉండే చలువ, ఉల్లిపాయల్లో ఉండే వేడి. ఈ రెండూ కలవడం వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు, చర్మ అలర్జీలు వచ్చే అవకాశాలు ఉన్నాయి చేపలు, పెరుగు.. ఈ రెండూ కలిపి తీసుకోకూడదన్న విషయం చాలామందికి తెలుసు! ఎందుకంటే ఈ ఉత్పత్తులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. తద్వారా అజీర్తి సమస్య తలెత్తుతుంది. అంతేకాదు.. ప్రొటీన్లు ఎక్కువగా ఉంటే మాంసాహారంతోనూ దీన్ని కలపకపోవడమే మేలంటున్నారు నిపుణులు. ఇక మినప్పప్పుతో చేసిన పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకుంటే గ్యాస్‌లో విరేచనాలు, కనుపుబ్బరం వంటి సమస్యలొస్తాయట. నూనె పదార్థాలు, పెరుగు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుందని చెబుతున్నారు. నిపుణులు, అలాగే ఈ కాంబినేషన్‌లో నీరసం, మగత వంటి వాటికి కారణమవుతుందట.

## మొటిమలు ఉన్నప్పడెలా?

**మామూలుగా అయితే ముఖం కడిగి, మాయిశ్చరైజర్ రాసేస్తాం. పగలైతే సన్‌స్క్రీన్ ఇది తప్పనిసరి. మరి మొటిమలుంటే అప్పుడెలా కేర్ తీసుకోవాలి అంటే...**



పగలు...: సబ్బు కాకుండా క్లెన్సర్ ఉపయోగించాలి. యాక్నే ఉంది కాబట్టి, దాన్ని పోగొట్టేదే వాడాలన్న నియమం లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇవి చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్ మరింత పెరుగుతుంది. కాబట్టి, సంతోషం... సల్ఫేట్లు లేని క్లెన్సర్ ఎంచుకుంటే సరి. క్రీముల్లోని నూనెలు యాక్నేని పెంచడానికి మాయిశ్చరైజర్ రాయకుండా ఉండొద్దు. చర్మానికి నష్టం. బదులుగా ఆయిల్ ఫ్రీ రకాలను ఏంచుకుంటే సరి. విటమిన్ బి, సి, ఇ, హైలురోనిక్ యాసిడ్, గ్లిజరిన్, సెరమైడ్స్ ఉన్న క్రీములు సాయపడతాయి. మామూలుగానే మొటిమలు ఇబ్బంది పెడతాయి. ఎండ వేడి సమస్యను మరింత జఠిలం చేస్తుంది. కాబట్టి, కనీసం ఎస్పీఎఫ్ 30 ఉన్న సన్‌స్క్రీన్ రాయడం తప్పనిసరి.

**రాత్రుళ్లు..** సాయంత్రం డబుల్ క్లెన్సింగ్ తప్పనిసరి. అప్పుడే లోతైన శుభ్రత సాధ్యమవుతుంది. ఆపై యాక్నే ట్రీట్మెంట్... అంటే సాల్సిలిక్ యాసిడ్, బెంజాల్ పెరాక్సైడ్ వంటి సీరం లేదా జెల్ రాయాలి. ఆపై మాయిశ్చరైజర్ రాయాలి. ఇంకా... బయటికి వెళ్లొచ్చి, మేకప్తో అలాగే పడుకోవద్దు. ఈ చర్య మొటిమలను పెంచుతుంది. మొటిమలను తాకడం, గిల్లడం లాంటివి చేయొద్దు. అతిగా రుద్దడం, స్క్రాబ్ చేయడమూ సమస్యను పెంచుతుంది. ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరి..

# సన్‌ఫ్లవర్ గింజలతో మెరుపు !



చర్మంపై పేరుకొన్న జిడ్డు, మురికి కారణంగా మొటిమలు రావడం, చర్మం నిర్జీవంగా తయారవడం లాంటివి జరుగుతాయి. వేసవిలో ఇలాంటి సమస్యలు మరింత అధికం. అయితే. ఇలాంటి సమస్యలన్నిటికీ పొద్దు తిరుగుడు గింజలతో చెక్ పెట్టచ్చు.

**చర్మం శుభ్రపడటానికి..** సన్‌ఫ్లవర్ గింజలతో తయారుచేసిన స్క్రబ్ ఉపయోగించడం ద్వారా చర్మం, చర్మరంధ్రాలు శుభ్రపడి కొత్త కళ సంతరించుకొంటుంది. ఈ ఫలితాన్ని పొందడానికి.. అరకప్పు పొద్దుతిరుగుడు గింజలను తీసుకొని మిక్సీలో వేసి పొడిలా తయారుచేసుకోవాలి.దీనికి కొద్దిగా నీరు కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకొని గాజు సీసాలో వేసి ఫ్రిజ్‌లో భద్రపరచుకోవాలి. ఈ మిశ్రమంతో రోజూ ముఖాన్ని మెడను రుద్దుకొంటూ ఉంటే. చర్మం శుభ్రపడటంతోపాటు తగిన పోషణ అంది ఆరోగ్యంగా తయారవుతుంది.

**పొడిబారిన చర్మానికి...** పొద్దుతిరుగుడు గింజలను రెండు నుంచి మూడు గంటల పాటు ఎండలో ఉంచాలి. ఆ తర్వాత వాటిని మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు మరీ మెత్తగా కాకుండా.. కాస్త గరుకుగా ఉండేలా చూసుకోవాలి. దీన్ని గాజు సీసాలో భద్రపరుచుకోవాలి. ఇలా తయారుచేసిన పొడిని టీస్పూన్ పరిమాణంలో తీసుకొని.. దీనికి మరో టీస్పూన్ వెన్న తొలగించని పాలు, చిటికెడు పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావుగంట నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేస్తే సరిపోతుంది. ఈ ప్యాక్ ముఖంపై పేరుకొన్ని మురికిని తొలగిస్తుంది.



చర్మానికి తేమనందించి పొడి చర్మం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. అలాగే చర్మఛాయ సైతం మెరుగుపడుతుంది. ఈ ప్యాక్‌ని వారానికోసారి వేసుకోవడం ద్వారా చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**మిశ్రమ చర్మతత్వం ఉంటే..** మిశ్రమ చర్మతత్వం కలిగిన వారికి చర్మంపై ప్యాచెస్ మాదిరిగా అక్కడక్కడా పొడిగా కనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి వారికి పొద్దుతిరుగుడు గింజలతో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ చక్కగా నప్పుతుంది. దీనికోసం పై పద్ధతిలో తయారుచేసి పెట్టుకొన్న సన్‌ఫ్లవర్ గింజల పొడిని టీస్పూన్ తీసుకోవాలి. దీనికి కొద్దిగా గంధం పొడి, రోజ్‌వాటర్ కలిపి మిశ్రంగా తయారుచేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత తడివస్త్రంతో ముఖం తుడుచుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై డ్రై ప్యాచెస్ పోవడంతో పాటు చర్మం సైతం అందంగా కనిస్తుంది.

# ముగ్గులకు ఆహ్వానం

ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.



**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లియర్‌గా, రంగులతో కనిపించాలి.
★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

**ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.**

**Gmail: cheli@vaartha.com**

# ఆలూ మంచూరియా




ఆలు గడ్డలు: రెండు, కార్న్‌ఫ్లోర్: ఒక టేబుల్ స్పూన్, మైదా పిండి: రెండు టేబుల్ స్పూన్లు, మిరియాల పొడి: ఒక టీస్పూన్, డార్క్ సోయా సాస్: ఒక టీస్పూన్, టమాట కెచప్: ఒక టేబుల్ స్పూన్, అజినమోటో: అర టీస్పూన్, చైనీస్ చిల్లీ పేస్ట్: ఒక టేబుల్ స్పూన్, ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది), పచ్చిమిర్చి: రెండు, తరిగిన ఉల్లికాడలు: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా, అల్లం: అంగుళం ముక్క, వెల్లుల్లి: నాలుగు రెబ్బలు, చక్కెర: అర టీస్పూన్, తెల్లమిరియాల పొడి: అర టీస్పూన్, వెనిగర్/ నిమ్మ రసం: ఒక టీ స్పూన్.

**తయారీ విధానం :** ఆలు గడ్డల తొక్కతీసి, ముక్కల్లా కోసి మరిగే నీళ్లలో కొద్దిగా ఉప్పు వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. ఒక గిన్నెలో చల్లారిన ఆలుగడ్డ ముక్కలు, చిటికెడు ఉప్పు, మైదా, కార్న్‌ఫ్లోర్ వేసి కొద్దిగా నీళ్లు చల్లి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడానూనెపోసి.. ఆలుగడ్డ ముక్కలను విడివిడిగా దోరగా కాల్చుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి, బాగా వేడయ్యాక సన్నగా తరిగిన అల్లం, వెల్లుల్లి, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి వేసి బాగా వేగాక.. మిరియాల పొడి, ఉప్పు, చక్కెర, సోయాసాస్, టమాట కెచప్, చిల్లీ పేస్ట్, అజినమోటో, తెల్లమిరియాల పొడి, వెనిగర్ వేసి అరకప్పు నీళ్లపోసి బాగా ఉడికించాలి. ఆ మిశ్రమంలో ముందుగా వేయించిన ఆలుగడ్డ ముక్కలను కలిపి పైనుంచి ఉల్లి కాడల తురుము వేసుకుంటే వేడివేడి ఆలూ మంచూరియా సిద్ధం.

# శపించిన ధర్మరాజు

ఆధ్యాత్మికం



కురుక్షేత్ర సంగ్రామం ముగిసింది. యుద్ధంలో మరణించిన వీరులకు దహన సంస్కారాలు చేయిస్తున్నాడు ధర్మరాజు. అంతులో కుంతీదేవి వచ్చి అలవికాని పరాక్రమవంతుడైన కర్ణుడు, రాధేయుడు కాదు. నా కుమారుడే. సూర్య వరప్రసాదం వలన జన్మించిన ఆ మహానుభావుడికి కూడా తిలోదకాలివ్వు అంది. ఆ మాటలకు తల్లడిల్లిపోయాడు ధర్మరాజు. కర్ణుడు మా సోదరుడేనన్న విషయం ముందే తెలిసుంటే, కౌరవ సైన్యం వ్యాకులం చెందకుండా నడుచుకునేవాళ్లం. ఇంత జననష్టం వాటిల్లేది కాదు అని దుఃఖిస్తూ వణుకుతున్న స్వరంతో గోత్ర నామాదులు చెబుతూ కర్ణుడికి తిలోదకాలు అర్పించాడు. తన అన్నని చేజేతులా చంపుకున్నామని కుమిలిపోయాడు ధర్మరాజు. కర్ణుడు మా సోదరుడేనన్న విషయం ముందే తెలిసుంటే, కౌరవ సైన్యం వ్యాకులం చెందకుండా నడుచుకునేవాళ్లం. ఇంత జననష్టం వాటిల్లేది కాదు అని దుఃఖిస్తూ వణుకు తున్న స్వరంతో గోత్ర నామాదులు చెబుతూ కర్ణుడికి తిలోదకాలు అర్పించాడు. తన అన్నని చేజేతులా చంపుకున్నామని కుమిలిపోయాడు ధర్మరాజు. అది చూసిన కుంతి నాయనా! ఈ జన్మ రహస్యాన్ని కర్ణుడికి చెప్పి నీ వైపు చేరమన్నాను. ఆ సమయంలో సూర్యభగవానుడు కూడా పుత్రుడి క్షేమాన్ని ఆలోచించి నేనే చెప్పింది నిజమేనన్నాడు. అయినా కూడా తాను దుర్యోధనుణ్ణి ఆశ్రయించానని, అతణ్ణి వదిలి రానని నిక్కచ్చిగా చెప్పిన కర్ణుడి గురించి నువ్వు బాధపడకు అని ఓదార్చింది. తల్లి మాటలను ధర్మరాజు ఏవగించుకున్నాడు. ఇకపై స్త్రీలందరూ రహస్యాన్ని దాచుకునే శక్తిని కోల్పోవుదురుగాక ! అని శపించాడు. ఆ శాపం వల్లే స్త్రీలు రహస్యాలను దాచుకోలేదు. వారి నోళ్లలో నువ్వు గింజైనా నానదు అన్న నానుడి వచ్చింది.

# స్మార్ట్‌ఫోన్‌పై స్మార్ట్‌గా..



**అమ్మాయిలు కొత్తగా స్మార్ట్ఫోన్ తీసుకోవడంతో యాప్స్ వినియోగం పెరిగింది. దీంతో కళ్లపై ఒత్తిడి పడి నిద్రలేమి, కంటి సమస్యలు మొదలయ్యాయి.**

ఇలా స్మార్ట్ఫోన్ వాడకంతో ఎదురయ్యే సమస్యలకు దూరంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈరోజుల్లో స్మార్ట్ఫోన్లోనే మెయిల్స్ సోషల్మీడియా చెక్ చేయడం, బిల్స్ చెల్లించడం వంటివన్నీ వేస్తాం. ఇలా రోజులో అత్యధిక సమయం ఫోన్ స్క్రీన్పైనే గడిపేస్తున్నాం. ఇలా ఎక్కువ సేపు ఫోన్నే చూస్తే దీన్నుంచి వచ్చే అత్యంత శక్తిమంతమైన నీలికాంతి కంటి లోతుల్లోకి చొచ్చుకువెళుతుంది. ఇది కంటిపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుంది. దీనివల్ల రెటీనాకు దీర్ఘకాలిక నష్టంవాటిల్లే ప్రమాదం ఉంది. కాలక్రమేణా ఈ కాంతి కుటి శుక్లం సహా పలురకాల నేత్ర సంబంధిత సమస్యలను తెచ్చి పెడుతుంది. ఇలాకాకుండా స్క్రీన్ నుంచి విడుదలయ్యే నీలి కాంతి తక్కువగా ఉండేలా జాగ్రత్తపడితే కొంతవరకు సమస్యలు రాకుండా ముందుగానే నివారించొచ్చు. అదెలాగంటే, ఫోన్ వినియోగించేటప్పుడు బ్లూఐ ఎక్స్పోజరూ, ఫోన్ బ్రైటెనెస్పూ తగ్గించాలి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కళ్లకు కనిపించేంత మేరకే స్క్రీన్పై తక్కువ కాంతి ఉండేలా జాగ్రత్తపడాలి లేదా పూర్తిగా ఫోన్ ఆఫ్ చేయడం మంచిది. లేదంటే ఫోన్లోని నీలికాంతి నిద్రకు కారణమయ్యే మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రభావితం చేసి నిద్రలేమికి దారితీస్తుంది.

**నైట్ మోడ్....** ప్రస్తుతం మార్కెట్లో స్మార్ట్ఫోన్లు హ్యాండీ నైట్ మోడ్ లేదా బ్లూ లైట్ ఫిల్టర్ సౌకర్యంతో వస్తున్నాయి. ఈ పీచర్ను ఎవేబుల్ వేయడం ద్వారా ఫోన్ నుంచి వచ్చే నీలికాంతిని కొంతమేర తగ్గించొచ్చు. కొన్ని సమయాల్లో ఫోన్లో నిమగ్నమై రెప్పలు వేయడం కూడా మరిచి పోతుంటాం. దీంతో కళ్లు పొడిబారతాయి. ఆ తర్వాత నీళ్లు రావడం, దురద వంటి పలు అలర్జీలు మొదలవుతాయి. అలాకాకుండా ఉండాలంటే కనీసం నిమిషానికొకసారి రెప్ప వేయడంవల్ల కళ్లు డీహైడ్రేట్ కాకుండా ఉంటాయి. అలాగే వీడియో కాల్ మాట్లాడుతున్నప్పుడు కంటికి కనీసం 16-18 దూరంలో ఫోన్ ఉంటే మంచిది. లేదంటే ఫోన్ నుంచి వచ్చే నీలికాంతి కంటిపై చెడు ప్రభావం కలిగిస్తుంది.

**విరామం...** ఫోన్ స్క్రోల్ చేయడంలో సమయం తెలీదు. కంటికి విరామం ఉండదు. అలాకాకుండా. మధ్యమధ్యలో కంటికి విశ్రాంతినివ్వాలి. ప్రతి గంటకు ఓసారి ఫోన్ ఆఫ్ చేయడం లేదా ఫోన్ పక్కన పెట్టడంవల్ల కళ్లు రిఫ్రెష్ అవుతాయి. ఇదిపాటు '20-20-20' నియమం ఉంది. దీన్ని పాటించడం మంచిది. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్లపాటు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడాలి. కళ్లకు ఇదొక వ్యాయామంగా పనిచేసి కావాల్సిన విరామాన్ని అందిస్తుంది. తిరిగి దృష్టి కేంద్రీకరించడానికి. ఈ నియమాలను పాటిస్తూ, మనసుపడి కొనుక్కున్న స్మార్ట్‌ఫోను స్మార్ట్ వాడేద్దాం!



## బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్‌లో గాయత్రి, ట్రెసా ఓటమి

**ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో తొలిసారి, పోటీ పడుతున్న భారత జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ తొలి మ్యాచ్‌లోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ నంబర్ వన్, చైనాకు చెందిన జంట లియు షెంగ్ షు-టాన్ నింగ్‌తో జరిగిన గ్రూప్ ఎ తొలి లీగ్ మ్యాచ్‌లో గాయత్రి-ట్రెసా ద్వయం 22-20, 20-22, 14-21తో పోరాడినా ఫలితం దక్కక ఓటమిపాలైంది. 82 నిమిషాల సుదీర్ఘ పోరులో గాయత్రి-ట్రెసా వరల్డ్ నంబర్ వన్ జోడీకి గట్టి పోటీనే ఇచ్చారు. తొలి గేమ్‌ను సొంతం చేసుకున్న భారత జంట, రెండో గేమ్‌లో 14-18తో వెనుకబడింది. ఈ దశలో వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి స్కోరును 18-18తో సమం చేసింది. ఆ తర్వాత చైనా జోడీ రెండు పాయింట్లు గెలవగా, ఆ వెంటనే భారత్ జంట కూడా రెండు పాయింట్లు సాధించింది. దాంతో స్కోరు మళ్లీ 20-20తో సమమైంది. ఈ దశలో చైనా జోడీ రెండు పాయింట్లు గెలిచి గేమును దక్కించుకుని మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో గేమ్‌లో చైనా జోడీ తమ అనుభవాన్నంతా రంగరించి పోరాడి గట్టెక్కింది.



## స్మృతి ఖాతాలో మరో రికార్డు

**ఢిల్లీ:** భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధన ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో సూపర్ సెంచరీతో మెరిసిన మంధన, ఓ క్యాలెండర్ ఇయర్లో నాలుగు వన్డే సెంచరీలు చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డుల్లో కెక్కింది. ఈ ఘనత సాధించే క్రమంలో మంధన మరో రికార్డు కూడా తన ఖాతాలో వేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్లో 8000 పరు గులు పూర్తి చేసుకున్న అతి పిన్న వయస్కురాలుగా (28 ఏళ్ల 146 రోజులు) రికార్డు నెలకొల్పింది. మంధన వన్డేల్లో 3812 పరుగులు, టీ20ల్లో 3568 పరుగులు, టీ20ల్లో 629 పరుగులు చేసింది. ఆస్ట్రేలియాతో మూడో వన్డే విషయానికొస్తే ఈ మ్యాచ్‌లో మంధన సెంచరీతో (109 బంతుల్లో 14 ఫోర్లు, సిక్సర్ సాయంతో 105 పరుగులు) కదం తొక్కినప్పటికీ టీమిండియా 83 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

# భారత్ పాయింట్ల టెన్షన్

## రెండు స్థానాలకై టీమ్‌ల హోరాహోరీ పోరు

## ఆశలన్నీ వరల్డ్ టెస్టు ఛాంపియన్ ఫైనల్‌పైనే



**ఢిల్లీ:** మ్యాచ్‌లు జరుగుతున్న కొద్దీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిక ఉత్కంఠ భరితంగా మారుతోంది. మొదటి రెండు స్థానాల కోసం వివిధ జట్ల మధ్య హోరాహోరీ పోరు గట్టిగా కొనసాగుతోంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీని ఘనంగా ప్రారంభించిన టీమిండియా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టాప్ 1లోకి వెళ్లింది. అయితే ఆస్ట్రేలియాతో జరుగుతున్న పింక్ బాల్ టెస్టులో మాత్రం ఘోర పరాజయాన్ని అందుకోవడంతో మూడో స్థానానికి టీమిండియా పడిపోవాల్సి వచ్చింది. ఇంకా మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో టీమ్ ఇండియా అగ్రస్థానంలోకి చేరడానికి ఇంకా అవకాశాలు సజీవంగానే ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరగబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ టీమ్ ఇండియా గెలుపొందాలి. అప్పుడు 64.04 శాతంతో టీమ్ ఇండియా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ముందుకెళ్తుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియా 55.26 శాతం కన్నా ఎక్కువ సాధించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో అగ్రస్థానం కోసం భారత జట్టుకు పోటీ దక్షిణాఫ్రికా మాత్రమే బరిలో ఉండే వీలుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు 63.33 శాతంతో నెం.1 స్థానంలో కొనసాగుతోంది. ఇక దక్షిణాఫ్రికా తన తదుపరి రెండు మ్యాచ్‌లను పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌ను 11తో ముగిస్తే, ఆ జట్టు ఖాతాలో 61.11 శాతం పాయింట్లు ఉంటాయి. ఒక వేళ దక్షిణాఫ్రికా 20 తేడాతో పాకిస్థాన్‌ను ఓడిస్తే, భారత జట్టుకు మాత్రం అగ్రస్థానం దక్కే అవకాశాలు సన్నగిల్లుతాయి. దీంతో 69.44 శాతంతో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలోకి వెళ్తుంది. దక్షిణాఫ్రికా 10 తేడాతో సిరీస్‌ను ముగించినా కూడా, వారి ఖాతాలో 63.89 పర్సంటేజీ మాత్రమే వస్తుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాపై మూడు టెస్టుల్లో గెలిస్తే టీమ్ ఇండియాకు 64.04 శాతం దక్కుతుంది. దీంతో భారత జట్టే అగ్రస్థానంలోకి వస్తుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే మాత్రం 52.78 శాతానికి పడిపోయి, ఆస్ట్రేలియా జట్టు టాప్ 2లోకి వెళ్తుంది. అప్పుడు మళ్లీ టీమ్ ఇండియా, ఆస్ట్రేలియా మధ్యే తుది పోరు చూసే అవకాశం ఉంటుంది. మొత్తంగా ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే టీమ్ ఇండియాకు అవకాశాలు ఉంటాయి. లేకపోతే తుది పోరు చేరడానికి ఇతర జట్ల రిజల్ట్స్‌పై టీమిండియా ఆధారపడాల్సి ఉంటుంది.

ఆట



## ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా

# గుకేశ్ రికార్డు

**ఢిల్లీ:** 18 ఏళ్ళ యువతేజం, చెస్ ఛాంపియన్ గుకేశ్ రికార్డ్ సృష్టించారు. అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్ విజేతగా నిలిచారు. చివరి 14వ గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా డింగ్ లిరెన్‌పై గెలిచి టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌తో గురువారం జరిగిన పోరులో విజేతగా నిలిచాడు. ఈ చివరి ఆట ఆద్యాంతం నువ్వా, నేనా అన్నట్లుగా సాగింది. చివరికి విజయం గుకేశ్‌నే వరించింది. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రపంచ చెస్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్న రెండో భారత ఆటగాడిగా గుకేశ్ చరిత్ర సృష్టించాడు. కాగా చివరి 14వ గేమ్‌లో ఎవరు విజేత అనేది ఇరువురి మధ్య పోరు తీవ్ర ఉత్కంఠంగా సాగింది. సుమారు 5 గంటలపాటు సాగిన 13వ రౌండ్‌లో ప్రత్యర్థులిద్దరూ పాయింట్‌ను పంచుకున్నారు. విజయం కోసం గుకేశ్ గట్టిగానే ప్రయత్నించినా, ప్రశాంతంగా ఆడిన 32 ఏళ్ల లిరెన్ ఆ అవకాశం ఇవ్వలేదు. దీంతో 68 ఎత్తుల తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఫలితం తేలకుండానే గేమ్ ముగించేందుకు అంగీకరించారు. ఇవాళ జరిగిన 14వ రౌండ్‌లో విజయంతో ఒక పాయింట్ సాధించిన గుకేశ్ విజేతగా నిలిచాడు. ఈటోర్నీలో గుకేశ్ మొదటి నుంచి పెద్ద పెద్ద ఆటగాళ్ళను తోసిరాజనుకుంటూ వచ్చాడు. నెపోమ్నియాషి, కరువానా, నకమురా వంటి మేటి గ్రాండ్‌మాస్టర్స్‌పై విజయం సాధించాడు. చెస్ ఒలింపియాడ్‌లో భారత్ గ్రాండ్ విక్టరీ కొట్టడంలో కూడా గుకేశ్ కీలక పాత్ర పోషించాడు.

## ప్రొ కబడ్డీలో.. ప్లే ఆఫ్స్‌కు

# హర్యానా



### 37-26 పాయింట్ల తేడాతో బెంగళూరు చిత్తు

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, సీజను 11లో ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా హరియాణా స్టీలర్స్ నిలిచింది. పుణేలో జరిగిన పోరులో హరియాణా స్టీలర్స్ 37-26 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌ను చిత్తు చేసి ప్లే ఆఫ్స్ బెర్తును అధికారికంగా ఖరారు చేసుకుంది. తాజా సీజన్లో ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడిన హరియాణా 15 విజయాలు, 4 పరాజయాలతో 77 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఈ టోర్నమెంట్ ప్లే ఆఫ్స్‌లో చోటు ఖాయం చేసుకుంది. ఏకపక్షంగా సాగిన పోరులో హరియాణా స్టీలర్స్ ఆధిపత్యం కనపరచింది. హరియాణా తరపున వినయ్ 9 పాయింట్లు, శివమ్ 8 పాయింట్లతో సత్తా చాటగా, మొహమ్మద్ రెజా 6 పాయింట్లు సాధించాడు. బెంగుళూరు బుల్స్ తరపున జతిన్ 5 పాయింట్లుతో కొద్దిసేపు పోరాడాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, బెంగళూరు 14 రెయిడ్ పాయింట్లకే పరిమితమైంది. మరోవైపు ఈ సీజన్లో 18 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 విజయాలు, 15 పరాజయాలు, ఒక టైతో 19 పాయింట్లతో ఉన్న బెంగళూరు బుల్స్ పట్టిక అట్టడుగున 12వ స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో యు ముంబా 47-31 పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్‌పై గెలుపొందింది.

## టి20లో అఫ్ఘాన్‌పై జింబాబ్వే విజయం





**ఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో జింబాబ్వే గెలుపొందింది. ఈ మ్యాచ్ చివరి బంతి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగింది. చివరి బంతికి ఒక్క పరుగు చేయల్సి ఉండగా తషింగ సింగిల్ తీసి జింబాబ్వేను గెలిపించాడు. ఆఖరి ఓవర్లో జింబాబ్వే 11 పరుగులు రాబట్టి గెలుపు తీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 144 పరుగులు మాత్రమే చేయగలిగింది. 58 పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన ఆఫ్ఘనిస్తాన్ కరీమ్ జనత్ 54 పరుగులతో నాటౌట్‌గాను, మహ్మద్ నబీ 44 పరుగులు చేసి ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 79 పరుగులు జోడించి తమ జట్టుకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించారు. జింబాబ్వే బౌలర్లలో నగరవ 3 వికెట్లు పడగొట్టగా, ముజరబానీ, ట్రెవర్ గ్వాండు, మసకద్జ తలో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష ్య ఛేదనకు దిగిన జింబాబ్వే ఆదిలో సునాయాసంగా గెలిచేలా కనిపించింది. అయితే మధ్యలో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు తీసి జింబాబ్వేపై ఒత్తిడి పెంచారు. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ 49 పరుగులతె జింబాబ్వేను గెలుపు వాకిటి వరకు తీసుకొచ్చి ఔటయ్యాడు. ఇక్కడే ఆఫ్ఘన్లు జింబాబ్వేపై ఒత్తిడి పెంచారు. 11 పరుగుల వ్యవధిలో జింబాబ్వే రెండు వికెట్లు కోల్పోయి గెలుపు కోసం చివరి బంతి వరకు ఎదురు చూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు తషింగ 16 పరుగులతో నాటౌట్‌గాను, మసకద్జ 6 పరుగులతో నాటౌట్‌గా సాయం అందించి జింబాబ్వేను విజయతీరాలకు చేర్చాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో నవీన్ ఉల్ హక్ 4-1-33-3, రషీద్ ఖాన్ 4-0-26-2తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. మహ్మద్ నబీకి ఓ వికెట్ దక్కింది. కాగా ఈ ఇరు జట్ల మధ్య రెండో టీ20 ఈ నెల 13న జరుగనుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.